


ESTD: 1999 www.voodayam.com

# వుదయం

కరీంనగర్ 28-04-2026 మంగళవారం | సంపుటి : 14 | సంచిక :139 SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 4.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily

Simultaneously Published from Karimnagar, Hyderabad, Adilabad, Khammam, Guntur & Warangal Follow us on




# శవానికి నగ, నట్రా!

## బిఆర్ఎస్ కి భవిష్యత్తు లేదు, ప్రజలెప్పుడో తిరస్కరించారు, పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఓడించారు

**ప్రతి కార్యాచరణకు ఒక ప్రయోజనం ఉంటుంది,**
**అది తీరిపోయిన తరువాత దానికి విలువ ఉండదు**
**పధ్నాలుగేళ్ల ఉద్యమం వారిని కాపాడింది**
**అధికారాన్ని అడ్డం పెట్టుకొని వారు చేసిన**
**ఆకృత్యాలను గమనించి ప్రజలు వారిని ఇంటికి పంపించారు**
**కెసిఆర్ కు దెబ్బ తగలగానే ఆసుప్రతికి వెళ్లి పరామర్శించాను**
**అసెంబ్లీకి వస్తే ఆయన వద్దకు వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకున్నాను**
**కెసిఆర్ చనిపోవాలని నేను ఎందుకు కోరుకుంటాను**
**నేపాల్ రాజును చంపింది రాజు కుటుంబ సభ్యులే**
**బిఆర్ఎస్ నుంచి విడిపోయిన శక్తులు కొత్త ముసుగులే**
**ఒకే తానులో ముక్కలే : బిఆర్ఎస్ పై సిఎం రేవంత్ రెడ్డి ఫైర్**



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) :** బిఆర్ఎస్ కు గతమే గాని భవిష్యత్తు లేదని, శవానికి ఎంత అలంకరణ చేసినా ప్రయోజనం ఉండదని, రాజకీయాల్లో అవసరం తీరిపోయిన తరువాత దేనికి విలువ ఉండదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ నేతలు తెలంగాణ సాధనలో ఎంత అసహ్యంగా ప్రవర్తించినా ప్రజలు రాష్ట్రం కోసం వారిని సహించారని, రాష్ట్రం వచ్చిన తరువాత కూడా వారి అహంకారాన్ని, ఆహం భావాన్ని భరించారని, పధ్నాలుగేళ్ల ఉద్యమం వారిని కాపాడిందని అధికారాన్ని అడ్డం పెట్టుకొని వారు అందించిన ప్రజా వ్యతిరేక పాలనను చూసి 2023 లో వారిని ఓడించారని పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చారని రేవంత్ రెడ్డి అన్నారు. "కేసీఆర్‌కు దెబ్బ తగలగానే మానవత్వంతో ఆసుపత్రికి వెళ్లాను. అసెంబ్లీకి రాగానే ఆయన వద్దకు వెళ్లి యోగక్షేమాలు అడిగాను. కేసీఆర్ చనిపోవాలని నేను ఎందుకు కోరుకుంటా? గతంలో నేపాల్ రాజును చంపింది వారి కుటుంబ సభ్యులే. అలాగే కేసీఆర్ కుటుంబానికే ఆయన అవసరం ఉండొచ్చు కానీ, నాకు కాదు" అని రేవంత్ వ్యాఖ్యానించారు. బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం చేసుకుంటోందని ఆరోపించారు. "బీజేపీతో పొత్తు పెట్టుకోనని కేసీఆర్ దేవుడి మీద ఒట్టేసి చెప్పగలడా?" అని సవాల్ విసిరారు. రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీలు బీజేపీకి అనుకూలంగా ఏం చేశారో అందరికీ తెలుసని, ఏడు మండలాలను ఏపీలో విలీనం చేస్తున్నప్పుడు కేసీఆర్ ఎందుకు మౌనం గా ఉన్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే తన ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. మిగతా 2లో

### అణు చర్చల వాయిదాతో

# హోర్ముజ్‌కి ముడి

**యుద్ధం ముగింపుకి ఇరాన్ తాజా ప్రతిపాదన**
**కాల్పుల విరమణను సుదీర్ఘ కాలం**
**పొడిగించడం లేదా యుద్ధానికి స్వస్తి చెప్పడం**
**సముద్ర మార్గాన్ని పూర్తిగా తెరచిన తరువాత**
**మాత్రమే అణు చర్చలను ప్రారంభిద్దామంటున్న ఇరాన్**
**రష్యా అధినేత పుతిన్‌తో చర్చలు**
**జరుపుతున్న ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్**

**వుదయం డెస్క్, ఏప్రిల్ 27:** ప్రాంతీయ ఉద్రిక్తతలను తగ్గించడానికి, పాకిస్తానీ మధ్యవర్తుల ద్వారా అమెరికాకు ఇరాన్ ఒక కొత్త ప్రతిపాదన చేసినట్లు సమాచారం. యాక్సియోస్ వార్తా సంస్థ నివేదిక ప్రకారం, హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరిచి, యుద్ధాన్ని ముగించడానికి, అణు చర్చలను తదుపరి దశకు వాయిదా వేయడానికి ఈ ప్రతిపాదన ఒక కార్యాచరణ ప్రణాళికను వివరించింది. ఒక అమెరికా అధికారి, ఈ విషయం తెలిసిన ఇద్దరు వ్యక్తులను ఉటంకిస్తూ, ఈ ప్రతిపాదన మొదట జలసంధిపై సంక్షోభాన్ని, అమెరికా దిగ్బంధనాన్ని పరిష్కరించడంపై దృష్టి పెడుతోందని ఆ నివేదిక పేర్కొంది. ఈ ప్రతిపాదనలో భాగంగా, కాల్పుల విరమణను సుదీర్ఘ కాలం పాటు పొడిగించడం లేదా యుద్ధానికి శాశ్వత ముగింపు పలకడానికి ఇరు పక్షాలు అంగీకరించడం జరుగుతుంది.



మిగతా 2లో



ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న మంత్రి అజారుద్దీన్, కోదండరాం, కౌన్సిల్ చైర్మన్ గుత్తా, సిఎం రేవంత్ రెడ్డిని కూడా చిత్రంలో చూడవచ్చు

# ఉత్తరాది నుంచి అప్పుగా విద్యుత్

**● వడ్డీతో పాటు తిరిగి చెల్లించే ఏర్పాటు**
**● ఉత్తర ప్రదేశ్ పవర్ కార్పొరేషన్ తో మన డిస్కంలు కీలక ఒప్పందం ● అప్పుగా తీసుకున్న విద్యుత్ కు వడ్డీ ఐదు శాతాన్ని కలిపి తిరిగి ఇచ్చేందుకు అంగీకారం**
**● మధ్యప్రదేశ్ విద్యుత్ సంస్థతో కూడా చర్చలు ● రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్**

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (ఎఎంఎస్) :** సాధారణంగా అవసరానికి డబ్బును అప్పుగా తీసుకుని వడ్డీతో కలిపి చెల్లించడం మనకు తెలుసు. కానీ, తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) ఇప్పుడు కరెంటును అప్పుగా తీసుకుని, తిరిగి కరెంటునే వడ్డీతో సహా ఇచ్చేలా ఇతర రాష్ట్రాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. భారీ కొనుగోలు వ్యయాన్ని తగ్గించుకోవడానికి డిస్కంలు ఎంచుకున్న ఈ మార్గం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఉత్తరాది రాష్ట్రాల్లో ఈ సమయంలో విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉంటుంది. ఇదే సమయంలో తెలంగాణలో సాగు పనులు ముమ్మరంగా సాగుతుండటంతో డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుతోంది. దీన్ని ఆసరాగా చేసుకుని, ఉత్తరప్రదేశ్ పవర్ కార్పొరేషన్ తో మన డిస్కంలు కీలక ఒప్పందం చేసుకున్నాయి.

**అప్పు:** ఈ నెలాఖరు వరకు రోజుకు గరిష్టంగా 3,000 మెగావాట్ల విద్యుత్‌ను తెలంగాణ తీసుకోవచ్చు. **వడ్డీ:** తీసుకున్న విద్యుత్తుకు అదనంగా 5 శాతం కరెంటును కలిపి తిరిగి చెల్లించాలి. తిరిగి ఇచ్చే సమయం: తెలంగాణలో డిమాండ్ తగ్గే ఏప్రిల్ 20 నుంచి జూలై 10 మధ్య ఈ 'బకాయి'ని చెల్లించాల్సి ఉంటుంది. ఇదే తరహాలో మధ్యప్రదేశ్ విద్యుత్ సంస్థతో కూడా రోజుకు 500 మెగావాట్ల కోసం చర్చలు జరుగుతున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వ్యవసాయ రంగంలో అధికంగా విద్యుత్ వినియోగం వెరసి రాష్ట్రంలో విద్యుత్ వినియోగం చాలా ఎక్కువ పెరిగింది. అయితే తెలంగాణ విద్యుత్ సంస్థలు, ప్రజల డిమాండ్ కు తగ్గట్టుగా విద్యుత్ సరఫరా చేయగలుగుతున్నాయి. మిగతా 2లో

# ఆ న్యాయమూర్తి ఎదుట హాజరుకాను

## ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్



**వుదయం డెస్క్, ఏప్రిల్ 27 :** తనకు న్యాయం జరుగుతుందనే నమ్మకం పోయిందని పేర్కొంటూ, తాను స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి స్వర్ణ కాంత శర్మ ఎదుట హాజరుకాబోనని ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సోమవారం తెలిపారు. జస్టిస్ శర్మకు రాసిన లేఖలో, ఆ న్యాయమూర్తి నుంచి తనకు న్యాయం జరుగుతుందన్న ఆశ ఛిన్నాభిన్నమైందని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇకపై న్యాయమూర్తి ఎదుట జరిగే విచారణలో తాను పాల్గొనబోనని కేజ్రీవాల్ తెలిపారు. తనకు వ్యతిరేకంగా వచ్చే ఏ ఉత్తర్వునైనా సుప్రీంకోర్టులో సవాలు చేసే హక్కును తాను కలిగి ఉంటానని కూడా ఆయన సూచించారు. జస్టిస్ స్వర్ణకాంత నుంచి న్యాయం జరుగుతుందన్న నా ఆశలు ఆవిరయ్యాయి. అందువల్ల, నేను గాంధీజీ సత్యాగ్రహాన్ని అనుసరించాలని నిర్ణయించుకున్నాను. నా మనస్సాక్షి చెప్పిన మాట ఆధారంగా నేను ఈ నిర్ణయం తీసుకున్నాను. జస్టిస్ స్వర్ణకాంత తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునే హక్కును నేను కలిగి ఉంటాను, అని అన్నారు.

**శర్మను విచారణ నుంచి తప్పించాలన్న పిటిషన్‌ను తిరస్కరణ**

ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించిన విచారణ నుంచి జస్టిస్ శర్మను తప్పించాలన్న కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, ఇతరులు దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకుంది. ఏప్రిల్ 20న, కోర్టు ఈ అభ్యర్థనను కొట్టివేస్తూ, న్యాయమూర్తి విచారణకు అధ్యక్షత వహించడం కొనసాగించడానికి అనుమతించింది. ఒక వివరణాత్మక ఉత్తర్వులో, న్యాయమూర్తి శర్మ తాను ఈ కేసు నుంచి వైదొలగకుండా, దానిలోని యోగ్యతల ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించుకున్నానని, అలా చేయడం సంస్థాగత సమగ్రతను నిలబెడుతుందని పేర్కొన్నారు. విశ్వసనీయమైన సాక్ష్యాధారాలతో రుజువు కానంత వరకు న్యాయపరమైన నిష్పక్షపాతాన్ని మిగతా 2లో

## బిజెపిలో విలీనానికి రాజ్యసభ ఆమోదం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (వుదయం) :** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి చెందిన ఏడుగురు అసమ్మతి ఎంపీలను భారతీయ జనతా పార్టీ (బిజెపి) సభ్యులుగా రాజ్యసభ సచివాలయం అధికారికంగా గుర్తించడం ఒక కీలక రాజకీయ పరిణామం. ఇటీవలే ఆప్‌ని వీడిన ఈ ఎంపీలను ఇకపై రాజ్యసభలో బిజెపి సభ్యులుగా పరిగణిస్తారని, తద్వారా ఆ పార్టీ బలం 113కు చేరుతుందని సచివాలయం జారీ చేసిన ఒక ప్రకటన ధృవీకరించింది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్‌లో చేసిన ఒక పోస్ట్‌లో రాజ్యసభ ఛైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ తిరుగుబాటు ఎంపీలను బిజెపిలో విలీనం చేయడానికి అంగీకరించారు అని పేర్కొన్నారు. రాజ్యసభ ఛైర్మన్ సిపి రాధాకృష్ణన్ జీ బీజేపీలోకి ఏడుగురు ఆప్ ఎంపీల విలీనాన్ని ఆమోదించారు. ఇప్పుడు, రాఘవ్ చద్దా జీ, సందీప్ పాఠక్ జీ, అశోక్ మిట్టల్ జీ, హర్భజన్ సింగ్ జీ, స్వాతి మలివాల్ జీ, రాజిందర్ గుప్తా జీ , విక్రమ్‌జీత్ సింగ్ సాహ్నీ బిజెపి పార్లమెంటరీ మిగతా 2లో

# న్యూజిలాండ్‌తో ఎఫ్‌టిఏ

## వాణిజ్యం, పెట్టుబడులు, అవకాశాల ఒప్పందం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (వుదయం) :** ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఏ)పై భారతదేశం, న్యూజిలాండ్ సోమవారం నాడు సంతకాలు చేశాయి. ఈ వాణిజ్య ఒప్పందాన్ని న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ఒక తరంలో ఒక్కసారి మాత్రమే లభించే ఒప్పందంగా అభివర్ణించారు. ఈ ఎఫ్‌టిఏ, వస్తువులు, సేవల పరంగా ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడంతో పాటు పెట్టుబడులను కూడా ప్రోత్సహిస్తుంది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, న్యూజిలాండ్ వాణిజ్య, పెట్టుబడుల శాఖ మంత్రి టాడ్ మెక్‌క్లే ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. తమ మధ్య జరిగే వాణిజ్యంలో అత్యధిక సంఖ్యలో వస్తువులపై కస్టమ్స్ సుంకాలను పూర్తిగా తొలగించడానికి లేదా గణనీయంగా తగ్గించడానికి భారతదేశం, న్యూజిలాండ్ అంగీకరించాయి. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఏ), ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులకు ఆటంకం కలిగించే అడ్డంకులను తొలగించేలా చూస్తుంది. భారతదేశం, న్యూజిలాండ్ 2010లో ఎఫ్‌టిఏ చర్చలను ప్రారంభించాయి. అయితే, తొమ్మిది విడతల చర్చల అనంతరం 2015లో ఇవి నిలిచిపోయాయి, ఆపై మార్చి 2025లో తిరిగి ప్రారంభమయ్యాయి. ఇరు దేశాలు డిసెంబర్ 22, 2025న చర్చలకు కూర్చున్నాయి. ఈ చర్చలు ఏప్రిల్ 27, 2026న ముగిశాయి. భారతదేశం–న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం లో వస్తు వాణిజ్యం, మూల నిబంధనలు (రూల్స్ ఆఫ్ ఆరిజన్), సేవలు, కస్టమ్స్, వాణిజ్య సులభతరం, ఎస్‌పిఎస్, టిబిటి, వాణిజ్య పరిష్కారాలు, వివాద పరిష్కారం, చట్టపరమైన నిబంధనలతో సహా మొత్తం 20 అధ్యాయాలు ఉన్నాయి.



**భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం: భారత్‌కు ప్రయోజనాలు**

న్యూజిలాండ్ 15 ఏళ్లలో 20 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) పెట్టడానికి అంగీకరించింది. వస్త్రాలు, దుస్తులు, తోలు, పాదరక్షలు, సముద్ర ఉత్పత్తులు, రత్నాలు, ఆభరణాలు, చేతివృత్తుల వస్తువులు, ఇంజనీరింగ్ వస్తువులు, ఆటోమొబైల్స్‌తో సహా భారతీయ వస్తువులపై వెల్లింగ్టన్ దిగుమతి సుంకం విధించదు. ఐటీ, ఐటీ ఆధారిత సేవలు, వృత్తిపరమైన సేవలు, విద్య, ఆర్థిక సేవలు, పర్యాటకం, నిర్మాణం, ఇతర వ్యాపార సేవలతో సహా అనేక రకాల అధిక విలువ గల రంగాలలో భారత్ హామీలను పొందింది. ఇది భారతీయ సేవా సరఫరాదారులకు, అధిక నైపుణ్యం గల ఉపాధికి గణనీయమైన కొత్త అవకాశాలను తెరుస్తుంది, అని ఒక అధికారిక ప్రకటన పేర్కొంది. మిగతా 2లో

### డ్రగ్స్ కు దూరంగా

# ఉండండి

**ప్రభుత్వం అండగా ఉంటుంది**

**మంత్రి దినసరి అనసూయ (సీతక్క)**

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (ఎఎంఎస్) :** బాల, బాలికలు డ్రగ్స్ కు దూరంగా ఉంటూ ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దినసరి అనసూయ (సీతక్క) అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా తేదీ 27 నుండి మే 2 వరకు బాలల భద్రత మరియు రక్షణ, మత్తు పదార్థాలకు నో చెప్పండి వారోత్సవాలను ప్రారంభించి బాల, బాలికలకు స్పోర్ట్స్ కిట్స్, ముఖ్యమైన ధ్రువపత్రాలను అందజేశారు. సోమవారం ప్రజా భవన్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ, ఈగల్ ఫోర్స్, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, వయోవృద్ధుల శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ మిగతా 2లో



# అర్హత ఉంటే చాలు ఇల్లు

**● దరఖాస్తు ఎప్పుడు చేసుకున్నా ఫర్వాలేదు**
**● ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చకచకగా జరగాలి**
**● సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మరింత వేగవంతంగా , పారదర్శకంగా అమలు చేయడానికి అధికార వికేంద్రీకరణ చేసి జిల్లా కలెక్టర్లకు మరిన్ని బాధ్యతలు అప్పగిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మిగతా 2లో

# భట్టి స్వీయ జనగణన నమోదు

**ప్రతి కుటుంబం ఖచ్చితంగా వివరాలు నమోదు చేసుకోవాలి**

**జనగణనతో పథకాల ప్రయోజనాలు సరిగ్గా అందుతాయి**

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) :** జనగణన లో భాగంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో ఉప ముఖ్య ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. సోమవారం ఉదయం ఖమ్మంలో ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో స్వీయ జనగణన కార్యక్రమంలో వెబ్ సైట్ ద్వారా ఆయన తన వివరాలను నమోదు చేసుకున్నాను. రాష్ట్రంలోని ప్రజలందరు జనగణనలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్రజలంతా తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని ప్రోత్సహిస్తూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా ఈ ప్రక్రియను



పూర్తి చేశారు. ఈ విధానం ద్వారా జనగణనలో సమాచార సేకరణ సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, చీఫ్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్, టెక్నీకల్ అసిస్టెంట్ హిమవర్ష తదితరులు పాల్గొన్నారు.



# హైస్పీడ్ రైల్ కారిడార్ హబ్

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) :** హై స్పీడ్ రైల్వే కారిడార్లపై సోమవారం డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని పలు వ్యూహాత్మక కారిడార్ల పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. ఈ సమావేశంలో నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పోరేషన్ లిమిటెడ్ అధికారి ఇందుధర శాస్త్రి, సిపిఎం ముంబై యు.పి సింహా,రజనీష్ సరోజ్,ఆర్ అండ్ బి స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ప్రత్యేక కార్యదర్శి ప్రావి ణ్య, ఈఎన్సీలు మోహన్ నాయక్, జయభారతి, సీఈ వనజతో పాటు పలువురు సీఈలు, రైల్వే అధికారులు, ఎన్ హెచ్ ఎస్ ఆర్ సీఎల్, హెచ్ ఎండీఏ రవీందర్ రెడ్డి, ఎంఏయూడీ, హెచ్‌ఎంఆర్‌ఎల్ సిపిఎం ఆనంద్ మోహన్ పలువురు అధికారులు పాల్గొన్నారు. మిగతా 2లో

# ఆ న్యాయ మూర్తి ఎదుట హాజరుకాను

మొదటి పేజీ తరువాయి

కలిగుండాల్సి ఉంటుందని, ఒక వ్యాజ్యదారుడి కేవలం అనుమానాలు లేదా అభిప్రాయాల ఆధారంగా దానిని ప్రశ్నించలేరని ఆమె నొక్కి చెప్పారు. న్యాయమూర్తి వృత్తిపరమైన కార్యక్రమాలలో పాల్గొనడం, ఆమె బంధువులను ప్రభుత్వ న్యాయవాదులుగా నియమించడం వంటి ఆరోపణలతో సహా, ఆమెపై ఉన్న పక్షపాత ఆరోపణలను కోర్టు కొట్టివేసింది. ఎలాంటి ప్రయోజన వైరుధ్యం లేదా రాజకీయ మొగ్గును నిరూపించడానికి ఎటువంటి సాక్ష్యాధారాలు సమర్పించలేదని అది స్పష్టం చేసింది. గత తీర్పుల గురించిన ప్రస్తావనలను ఉద్దేశించి, ఉన్నత న్యాయస్థానాలు తీర్పులను సవరించడం లేదా ఉపశమనం కల్పించడం అనేది పక్షపాతాన్ని లేదా దుష్ప్రవర్తనను సూచించదని



న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఒక న్యాయమూర్తి ప్రవర్తనపై అభ్యంతరాలు పక్షపాతంతో కూడి ఉండకూడదని జస్టిస్ శర్మ వ్యాఖ్యానించారు. మనీష్ సిసోడియా తదితర ఆప్ నాయకులకు అనుకూలంగా గతంలో ఉత్తర్వులు జారీ చేసినప్పుడు ఎటువంటి ఆందోళనలు వ్యక్తమవ్వలేదని ఆమె గుర్తుచేశారు. కనుక, వైదొలగాలనే అటువంటి అభ్యర్థనలను అంగీకరించడం వల్ల విస్తృత రాజ్యాంగపరమైన పరిణామాలు ఉండవచ్చని, న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. ఎక్సైజ్ పాలసీ కేసు పలువురు సీనియర్ ఆప్ నాయకులతో కూడిన ఒక ప్రధాన న్యాయ, రాజకీయ వివాదాంశంగా మారింది. ఈ విషయం ఇంకా న్యాయపరమైన పరిశీలనలో ఉన్నప్పటికీ, కేజ్రీవాల్ తాజా చర్య ఆయన న్యాయపరమైన వైఖరిలో తీవ్రతను సూచిస్తోంది.

# ఉత్తరాది నుంచి అప్పుగా విద్యుత్

మొదటి పేజీ తరువాయి

భవిష్యత్తులో కూడా విద్యుత్ వినియోగం పెరుగుతుంది అన్న అంచనాల నేపథ్యంలో, విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర విద్యుత్ వ్యవస్థలు పూర్తిగా సిద్ధమవుతున్నాయి. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండటం.. దీంతో వ్యవసాయానికి విద్యుత్ మరింత ఎక్కువగా అవసరం అవుతోంది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో రోజురోజుకీ విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. రాష్ట్రంలో పంట సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు పారిశ్రామిక అవసరాలకు విద్యుత్ వినియోగం పెరుగుతుండటం కూడా విద్యుత్ డిమాండ్ అధికం అవుతోందని విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు. మరో వైపు విద్యుత్ డిమాండ్‌ను వ్యవసాయ రంగం శాసిస్తోంది. రబీ సీజన్ ముగియడంతో విద్యుత్ డిమాండ్, వినియోగం సాధారణ స్థాయికి చేరడమే అందుకు నిదర్శనం. మార్చి 27న 18,548 మెగావాట్లుగా ఉన్న డిమాండ్ క్రమంగా తగ్గుతూ ప్రస్తుతం (ఈనెల 24న) 13,187 మెగావాట్లుగా నమోదయింది. వినియోగం 266.92 మిలియన్ యూనిట్లుగా ఉంది. రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లు అధికారికంగా 29 లక్షలుగా ఉండగా అనధికారికంగా 35 లక్షల దాకా ఉంటాయని అంచనా. ప్రతిఏటా ఖరీఫ్ (జూలై 1- అక్టోబరు 31), రబీ (డిసెంబరు 1- మార్చి 31) సీజన్లలో విద్యుత్ డిమాండ్ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. 2025 మే నెలలో 11,509 మెగావాట్లుగా ఉన్న విద్యుత్ డిమాండ్.. ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యాక 2025 జూలైలో 15,443, ఆగస్టులో 16,613, సెప్టెంబరులో 15,906 మెగావాట్లుగా నమోదయింది. మళ్లీ క్రమంగా తగ్గుతూ అక్టోబరులో 12,998, నవంబరులో 11,188 మెగావాట్లకు చేరింది. ఇక రబీ ప్రారంభ నెల డిసెంబరులో విద్యుత్ డిమాండ్ 14,653 మెగావాట్లు ఉండగా.. మార్చి 27న ఏకంగా 18,548 మెగావాట్లకు పెరిగింది. దేశంలో అతిపెద్ద రాష్ట్రాలైన మధ్యప్రదేశ్ 19,900 మెగావాట్లు, రాజస్థాన్ 20,600 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉండగా చిన్న రాష్ట్రమైన తెలంగాణ 18,139 మెగావాట్ల డిమాండ్‌తో ఆ దరిదాపుల్లో నిలిచింది. . పరిశ్రమలు అత్యధికంగా ఉన్న రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్‌ల కంటే తెలంగాణ ఎక్కువ విద్యుత్ డిమాండ్‌ను నమోదు చేయడం గమనార్హం. 2023-24లో తెలంగాణ విద్యుత్ వినియోగం 15,623 మెగావాట్లు ఉండగా అది ఇప్పుడు 18,139 మెగావాట్లకు చేరుకుంది.

# అణు చర్చల వాయిదాతో హొర్ముజ్‌కి ముడి

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రతిపాదన ప్రకారం, సముద్ర మార్గం సుగమమై, అమెరికా దిగ్బంధనం తొలగించిన తర్వాతే, అంటే తర్వాతి దశలో మాత్రమే అణు చర్చలు ప్రారంభమవుతాయి. వైట్ హౌస్‌కు ఈ ప్రతిపాదన అందినట్లు సమాచారం, కానీ దానిని పరిశీలించడానికి అమెరికా సుముఖంగా ఉందో లేదో స్పష్టంగా తెలియదని ఆక్సియోస్ నివేదించింది. శాంతి ప్రయత్నాలు చాలా వరకు నిలిచిపోయిన తరుణంలో ఈ దౌత్యపరమైన చొరవ తెరపైకి వచ్చింది. ఇరాన్ ఎన్నటికీ అణ్వాయుధాలు సమకూర్చుకోకూడదనే తన దృఢమైన వైఖరిని కొనసాగిస్తూనే, చర్చలు జరపాలనుకుంటే తెహ్రాన్ వాషింగ్టన్‌కు ఫోన్ చేయవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఇటీవలి రోజుల్లో, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి పాకిస్థాన్, ఒమన్‌ల మధ్య షటిల్ దౌత్యంలో నిమగ్నమై ఉన్నారు. సోమవారం రష్యాలో వ్లాదిమిర్ పుతిన్‌తో మరిన్ని ఉన్నత స్థాయి చర్చలకు ఆయన హాజరుకానున్నారు. సుదూర దౌత్యం పట్ల అమెరికా నాయకత్వం సందేహాస్పదంగా ఉన్న తరుణంలో ఈ ప్రాంతీయ సంప్రదింపులు జరుగుతున్నాయి. ఒక సంప్రదింపుల బృందాన్ని పంపడానికి ఆదివారం నాడు తన అయిష్టతను వ్యక్తం చేస్తూ, ప్రస్తుత పరిస్థితుల్లో వారిని (అమెరికా సంధానకర్తలను) 18 గంటల విమాన ప్రయాణంలో పంపడంలో నాకు అర్థం కనిపించడం లేదు. అది చాలా ఎక్కువ సమయం, అని ట్రంప్ పేర్కొన్నారు. మనం దీన్ని టెలిఫోన్ ద్వారా కూడా అంతే సమర్థవంతంగా చేయవచ్చు. ఇరానీయులు కావాలనుకుంటే మనకు ఫోన్ చేయవచ్చు. కేవలం అక్కడ కూర్చోవడానికి మనం ప్రయాణించం అని ఆయన అన్నారు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ సైనిక దాడుల అనంతరం పూర్తిస్థాయి పోరాటం ముగిసినప్పటికీ, అధికారిక శాంతి ఒప్పందం ఇంకా కార్యరూపం దాల్చలేదు. కొనసాగుతున్న ఈ ఘర్షణల ఫలితంగా వేలాది మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన అస్థిరత ఏర్పడింది.ప్రపంచ చమురులో సుమారు 20 శాతం రవాణాకు మార్గమైన హొర్ముజ్ జలసంధిపై తనకున్న వ్యూహాత్మక స్థానాన్నితెహ్రాన్ ఒక ఆయుధంగా ఉపయోగించుకుంటూనే ఉంది. మరోవైపు, ఇరాన్ ఓడరేవు



లపై అమెరికా విధించిన సముద్ర దిగ్బంధనం ధరల పెరుగుదలకు, మార్కెట్ అస్థిరతకు దారితీస్తూనే ఉంది. హేతుబద్ధమైన చర్చలు జరగాలంటే, వాషింగ్టన్ ముందుగా అడ్డంకులను, ముఖ్యంగా నావికా దిగ్బంధనాన్ని తొలగించాలని తెహ్రాన్ వాదిస్తోంది. ఇరాన్ వైఖరిలో పరిహారం, జలసంధిని నియంత్రించే సవరించిన చట్టపరమైన చట్రం, భవిష్యత్తులో సైనిక జోక్యం ఉండదనే హామీల కోసం అభ్యర్థనలు కూడా ఉన్నాయి. మరోవైపు, ఇరాన్‌ను దాని అణు ఆశయాలు, క్షిపణి అభివృద్ధి, ప్రాంతీయ సమూహాలతో సంబంధాలను తగ్గించుకునేలా ఒత్తిడి చేయడంపై అమెరికా దృష్టి సారించింది. ఈ సున్నితమైన దౌత్య అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్న క్రమంలో, ఈ రెండు దేశాల మధ్య కొనసాగుతున్న లోతైన అంతరాలను ఈ పరస్పర విరుద్ధమైన ప్రాధాన్యతలు స్పష్టం చేస్తున్నాయి.

## శవానికి నగ, నట్రా!

మొదటి పేజీ తరువాయి

**అన్ని ఒకే తానులో ముక్కలు**.. బీఆర్ఎస్ నుంచి విడిపోయిన విభాగాలు లేదా కొత్తగా వస్తున్న ముసుగులన్నీ ఒకే తాను ముక్కలని రేవంత్ అభివర్ణించారు. “వీరంతా ఒకే చెరువు నీళ్లు. వీరి రంగు, రుచి, వాసన మారదు. పంపకాల పంచాయతీతో వచ్చిన విభాగమే ఇదంతా” అని ఎద్దేవా చేశారు. తమ ఎంపీ కావ్య మాట్లాడిన నిజాలు బీఆర్ఎస్ ‘వెదవలకు’ వినిపించడం లేదని, వెదవలకు అందరూ వెదవల్లాగే కనిపిస్తారని రేవంత్ రెడ్డి తీవ్ర పదజాలంతో విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి ఇక తెలంగాణలో స్థానం లేదని ఆయన తేల్చిచెప్పారు.

## హైస్పీడ్ రైల్ కారిడార్ హబ్

మొదటి పేజీ తరువాయి



రాష్ట్ర భవిష్యత్ రవాణాకు కీలకమైన హై స్పీడ్ కారిడార్లు

హైదరాబాద్ – పూణే – ముంబై కారిడార్

భారత్ ఫ్యూచర్ సిటీ – చెన్నై వయా అమరావతి కారిడార్

భారత్ ఫ్యూచర్ సిటీ – బెంగళూరు కారిడార్

ఇందులో ఇప్పటికే డీపీఆర్ పూర్తయిన హైదరాబాద్–పూణే–ముంబై హై స్పీడ్ రైల్వే కారిడార్‌పై అధికారుల పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను మంత్రి సమగ్రంగా పరిశీలించారు. ప్రాజెక్ట్ అమలు దశలను వేగవంతం చేయాలని సూచించారు. మొత్తం 761 కి.మీ గల హైదరాబాద్ – ముంబై కారిడార్ లో మొత్తం స్టేషన్లు 12 అందులో 10 ఎలివేటెడ్,2 అండర్గ్రౌండ్ ఉండనున్నాయి. వికారాబాద్ దగ్గర 4.6 కి.మీ టన్నెల్ నిర్మించే అంశంపై ముఖ్యమంత్రి తో చర్చిస్తానని మంత్రి అధికారులతో అన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే నాన్ స్టాప్ గా 2 గంటల 55 నిమిషాల్లో చేరొచ్చని అధికారులు వివరించారు. 12 స్టేషన్లో ఆగితే గంటకు 330కి. మీ స్పీడ్ తో 3గంటల 21నిమిషాల్లో గమ్యస్థానం చేరుకునేలా ప్లాన్ చేసినట్టు తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీ – అమరావతి – చెన్నై కారిడార్ పై ప్రత్యేకంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి సముఖంగా ఉందని అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,పలువురు అధికారులు ఈ ప్రాజెక్టులో సమన్వయం చేసుకోవాలని సూచించారు. భారత్ ఫ్యూచర్ సిటీ – బెంగళూరు కారిడార్ లో మన్ననూర్ సోమశిల ప్రాంతాలను కలుపుతూ కారిడార్ డిజైన్ ను పిపిటి ద్వారా మంత్రికి అధికారులు వివరించారు. ఈ కారిడార్లు రాష్ట్ర ఎకనమిక్ గ్రోత్ కారిడార్లు గా అభివర్ణించిన మంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన కీలక చర్యలపై చర్చిస్తామని తెలిపారు.

**జూన్ 2న టిమ్స్ సనత్ నగర్ ప్రారంభం**

హై స్పీడ్ రైల్వేతో పాటు రాష్ట్రంలో కొనసాగుతున్న రోడ్లు, వంతెనలు, ఆర్‌ఓబిలు, హైకోర్టు భవనం, టిమ్స్ హాస్పిటల్స్ పనుల పురోగతిపై కూడా మంత్రి సమీక్ష నిర్వహించారు. పనులు సమయానికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్‌ను ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించినట్లు మంత్రి వెల్లడించారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేలా టిమ్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు. మెడికల్ & హెల్త్ శాఖతో సమన్వయం చేసుకొని అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి అధికారులను స్పష్టంగా ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పనుల పురోగతిని తెలుసుకుని,రిపోర్ట్ తయారు చేయాలని స్పెషల్ సెక్రెటరీకి మంత్రి సూచించారు. వరంగల్ హాస్పిటల్ పనులపై ఆరా తీసిన మంత్రి పనుల పురోగతిపై అధికారుల బృందం క్షేత్ర స్థాయిలో పర్యటించి వివరాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,స్పెషల్ సెక్రెటరీ ప్రావీణ్య,ఈఎన్సి లు మోహన్ నాయక్,జయ భారతి,సి.ఈ లు శ్రీనివాస్ రెడ్డి,బి.వి రావు,ధర్మారెడ్డి,రాజేందర్ పలువురు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు దూరంగా ఉండండి

మొదటి పేజీ తరువాయి

కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలతో కలసి మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాల, బాలికలు డ్రగ్స్ కు దూరంగా ఉంటూ ఆదర్శంగా నిలవాలని అలాగే బాల బాలికలు మానసిక ధైర్యంతో ముందుకు సాగుతూ మంచి లక్ష్యం తో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రభుత్వం మీకు అన్నివేళలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. బాల బాలికలు స్వతంత్ర జీవన దిశగా అడుగులు వేస్తున్న ఆఫ్టర్ కేర్ పిల్లలకు జనన ధ్రువపత్రాలు, ఆధార్ , ఆదాయ, నివాస , కుల, అనాధ, ఆరోగ్యశ్రీ, బ్యాంకు ఖాతా వంటి అత్యవసరమైన పత్రాలను మంత్రి ఈ సందర్భంగా అందజేశారు. బాల బాలికల విద్యా, ఉపాధి, ప్రభుత్వ సేవలను పొందడంతో ఈ ధ్రువపత్రాలు ఎంతో



సహాయపడతాయని తద్వారా స్వయం ఆధారిత జీవితాన్ని నిర్మించుకునే దిశగా బలమైన అడుగులు వేయగలుగుతారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 2150 ధ్రువ పత్రాలు దరఖాస్తులు అందగా వాటిలో 1050 వివిధ ధ్రువపత్రాలు అందించడం జరిగిందని అలాగే మిగిలిన దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఎస్ సి పి ఆర్ చైర్పర్సన్ సీత దయాకర్ రెడ్డి మాట్లాడుతూ బాల, బాలికలు డ్రగ్స్ కు దూరంగా ఉండి డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలు తోటి వారికి వివరించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఒక మంచి లక్ష్యంతో చదువుకొని ఎదగాలని మానసికంగా బాల బాలికలు ధైర్యంగా ఉండాలని చెడుకు దూరంగా ఉంటూ ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఆమె సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనితా రామచంద్రన్ మాట్లాడుతూ ప్రతిభ మీలో ఉన్నదని, మంచి లక్ష్యంతో ప్రభుత్వం మీకు కల్పిస్తున్న సదుపాయాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అలాగే మహిళా శిశు సంక్షేమ శాఖ, ఈగల్ ఫోర్స్ అలాగే పోలీస్ శాఖ మూడు బృందాల ఆధ్వర్యంలో వారం రోజులపాటు బాలల భద్రత మరియు రక్షణ, మత్తు పదార్థాలకు నో చెప్పండి అని వారోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తుందని ప్రతి ఒక్కరు డ్రగ్స్ పై అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. అన్ని జిల్లాల్లో కూడా స్పోర్ట్స్ కిట్స్ అలాగే పలు రకాల ధ్రువపత్రాలు అందించనున్నట్లు ఆమె వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ దాదాపు 45 పైగా చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ లలో గల పిల్లలకు స్పోర్ట్స్ కిట్స్, బాల బాలికల ఫ్యూచర్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యమైన ధ్రువపత్రాలు అందుకోవటం గొప్ప అదృష్టంగా భావించాలని ఆమె పిల్లలకు ఉద్బోధించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా తేదీ 27 నుండి మే 2 వరకు బాలల భద్రత మరియు రక్షణ మత్తు పదార్థాలకు నో చెప్పండి వారోత్సవాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని అవగాహన పొందాలని తోటి వారికి కూడా వివరించాలని తెలిపారు. అలాగే బాల బాలికలు మానసికంగా ధైర్యంగా ఉండాలని, చదువుపై ఏకాగ్రత పెట్టి ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని, ప్రభుత్వం అన్నివేళలా తమకు అండగా ఉంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. తదుపరి ఈగల్ ఫోర్స్ పోలీస్ అధికారులు, వివిధ కమిటీ సభ్యులు పలు అంశాలపై వివరించారు. కార్యక్రమంలో భాగంగా నవజాత శిశువు సంరక్షణ పోస్టర్, బంధుత్వ దత్తత ప్రక్రియ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి పి సి ఆర్ మెంబర్ బి. అపర్ణ, జి. సరిత, ఎం.చందన అలాగే కే.వందన, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ శైలజ, ఈగల్ ఫోర్స్ అడ్మిన్ పద్మజ, టెక్నికల్ వింగ్ ఎస్పి రఘువీర్, వివిధ విభాగాల అధికారులు, సిడిపివోలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో విలీనానికి రాజ్యసభ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

పార్టీ సభ్యులు అంటూ ఆ పోస్ట్‌లో వివరించారు. ఆప్అనర్హత పిటిషన్ తిరస్కరణ పార్టీ ఫిరాయించిన ఎంపీలపై అనర్హత వేటు వేయాలని ఆప్ కోరిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. పార్టీ ఫిరాయించిన ఏడుగురు ఎంపీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, పార్టీ నాయకుడు సంజయ్ సింగ్ ఏప్రిల్ 26న రాజ్యసభ చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్‌కు లేఖ రాశారు.ఆ లేఖలో, ఈ ఎంపీలు ఆమ్ ఆద్మీ పార్టీ టికెట్‌పైనే రాజ్యసభకు ఎన్నికయ్యారు; అయితే, ఆ తర్వాత వారు పార్టీని వీడి భారతీయ జనతా పార్టీ (బిజెపి)లో చేరాలని నిర్ణయించుకున్నారు, అని పేర్కొన్నారు. అయితే, ఆ అభ్యర్థన ఆమోదించలేదని సచివాలయ ప్రకటన సూచిస్తోంది.

**ఈ చర్యను పార్టీ ఫిరాయింపుగా అభివర్ణించిన ఆప్**

ఈ ఎంపీల నిష్క్రమణను సంజయ్ సింగ్ ఒక పార్టీ ఫిరాయింపు చర్యగా అభివర్ణించారు. ఇది ప్రజల నమ్మకానికి, రాజ్యాంగ సూత్రాలకు చేసిన ద్రోహమని ఆయన పేర్కొన్నారు. అవసరమైతే పార్టీ న్యాయపరమైన చర్యలు తీసుకునే విషయాన్ని పరిశీలిస్తుందని ఆయన తెలిపారు. ఈ తిరుగుబాటు సభ్యులకు గుర్తింపు లభించడంతో, రాజ్యసభలో ఆప్ ప్రాతినిధ్యం ఇప్పుడు కేవలం ముగ్గురు ఎంపీలకు మాత్రమే పరిమితమైంది.

**పార్టీని వీడిన కీలక నాయకులలో రాఘవ్ చద్దా**

రాఘవ్ చద్దా, సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్‌తో సహా పలువురు ప్రముఖ నాయకులు ఏప్రిల్ 24న జరిగిన ఒక విలేకరుల సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. హర్భజన్ సింగ్, స్వాతి మాలివాల్, విక్రమ్ సాహ్నీ, రాజేందర్ గుప్తా మద్దతు కూడా తమకు ఉందని వారు పేర్కొన్నారు. పార్టీని వీడిన ఏడుగురు నాయకులలో, ఆరుగురు పంజాబ్ నుండి రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. భావజాల మార్పును కారణంగా చూపిన రెబెల్స్ అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తన వ్యవస్థాపక సూత్రాలు, నైతిక చట్రం నుంచి పక్కకు తప్పుకుందని పార్టీ నుంచి నిష్క్రమించిన నాయకులు ఆరోపించారు. రాజ్యాంగం ప్రకారం, ఒక పార్టీలోని మొత్తం ఎంపీలలో మూడింట రెండు వంతుల మంది మరో పార్టీలో విలీనం కావచ్చు అని పేర్కొంటూ చద్దాఈ చర్యను సమర్థించుకున్నారు. పార్టీ ఫిరాయించిన ఎంపీలకు లభించిన గుర్తింపు, రాజ్యసభలో బీజేపీ స్థానాన్ని బలోపేతం చేయడంతో పాటు, ఆప్ (జాతీయ ఆశయాలకు ఒక పెద్ద సవాలుగా పరిణమించింది. రాబోయే రోజుల్లో ఈ పరిణామం విస్తృతమైన రాజకీయ, న్యాయపరమైన పర్యవసానాలకు దారితీసే అవకాశం ఉంది.

# అర్హత ఉంటే చాలు ఇల్లు

మొదటి పేజీ తరువాయి

ఇందిరమ్మ ఇండ్లకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా హౌసింగ్ అధికారులతో ప్రతి వారం సమీక్షించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుని, ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా చూడటానికి ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు వెల్లడించారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై సోమవారం నాడు హైదరాబాద్ లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల జిల్లాల ఇన్ ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా హౌసింగ్ , రెవెన్యూ అంశాలపై లోతైన సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు ప్రస్తావించిన అంశాలపై అక్కడికక్కడే స్పందించి తగిన ఆదేశాలు ఇచ్చారు ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణం నిరంతరం ప్రక్రియ. గతంలో ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోని వారు , ఇప్పుడు దరఖాస్తుకున్నా కూడా అర్హత ఉంటే , ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేస్తామని తెలిపారు. సమావేశాలలో పలువురు ప్రజాప్రతినిధులు ఇచ్చిన సూచనలను, సలహాలను కూడా పరిగణనలోనికి తీసుకుంటామని తెలిపారు. ప్రజాప్రతినిధులు కూడా మరింతగా విస్తృతంగా భాగస్వామ్యులు కావాలన్నారు.రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేశామని, ఆయా లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్లను నిర్మించుకునేలా ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. వివిధ కారణాలతో ఇండ్లు నిర్మించుకోలేని వారు, తమకు ఇల్లు అవసరం లేదని తెలియచేస్తే వారి స్థానంలో మరొకరికి కేటాయించాలని మంత్రిగారు సూచించారు. ఇంటి బేస్ మెంట్ నిర్మాణం పూర్తి అయిన తరువాత లక్ష రూపాయలు మంజురు చేశాక, వివిధ సాంకేతిక కారణాలతో బిల్లులు రానివారికి తక్షణమే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. పేదవారి అభివృద్ధి సంక్షేమం విషయంలో అధికారులు మానవతా ధృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. ఆనాటి ప్రభుత్వం అక్కడక్కడా నిర్మించి, అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేయాలని, అలాగే మంచినీరు, కరెంటు, డ్రైనేజి వంటి మౌలిక వసతులను కల్పించాలని ఇండ్లు ఏ స్థాయిలో ఉన్నా తక్షణమే లబ్ధిదారులకు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో స్థలాల కొరతను దృష్టిలో పెట్టుకుని 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా జి ప్లస్ వన్ పద్ధతిలో ఇండ్లను నిర్మించుకునేలా వెసులుబాటు కల్పంచామని చెప్పారు.

**భూ సర్వేతోనే వివాదాలకు శాశ్వత పరిష్కారం**

భూసర్వేతోనే భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని , ఈ దిశగా ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలోని ఐదు మండలాలలో ప్రయోగాత్మకంగా సర్వే మ్యాపుతో రిజిస్ట్రేషన్ చేస్తున్నామని, రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తరువాత సర్వే మ్యాపు నెంబరు, భూదార్ నెంబరు కేటాయిస్తున్నామని తెలిపారు. సాదా బైనామాలకు సంబంధించి వీలైనంత త్వరగా దరఖాస్తులను పరిష్కరిస్తామని వివరించారు. కొనుగోలుదారుడు ఒక్కడే డిక్లరేషన్ ఇస్తే సరిపోతుందని, ఈ దరఖాస్తుల పరిష్కారం మరింత వేగవంతం చేయడానికి వీలుగా ఆర్డీవోలకే అధికారాలను దఖలు పరిచినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా, తహశీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని తొలివిడతలో శిధిలావస్థకు చేరిన చోట నిర్మిస్తామని పేర్కొన్నారు. అలాగే ప్రతిజిల్లా కేంద్రంలో అత్యాధునిక వసతులతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను రూపొందించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. దశాబ్దాల నుంచి రెవెన్యూ, ఫారెస్టు, ఎండోమెంట్, వక్ఫ్ మధ్య సరిహద్దు వివాదాలు ఉన్నాయని ఉమ్మడి సర్వే నిర్వహించి ఇటువంటి సమస్యలు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.ఈ సమావేశాల్లో నిజామాబాద్ ఇంఛార్జి మంత్రి శ్రీమతి దాసరి అనసూయ (సీతక్క), ఆదిలాబాద్ ఇంఛార్జి మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు, మంత్రి శ్రీ జి.వివేక్, ప్రభుత్వ సలహాదారులు శ్రీ పి.సుదర్శన్ రెడ్డి, శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి, శ్రీ మహ్మద్ షబ్బీర్ అలీ, ఆయా జిల్లా ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, రెవెన్యూ కార్యదర్శి శ్రీ డి.ఎస్. లోకేష్ కుమార్, హౌసింగ్ సెక్రటరీ శ్రీ విపి గౌతం తదితరులు పాల్గొన్నారు.

## న్యూజిలాండ్‌తో ఎఫ్‌టిఎ

మొదటి పేజీ తరువాయి

భారతీయ నిపుణుల కోసం ఒక కొత్త తాత్కాలిక ఉపాధి ప్రవేశ వీసా మార్గం అమలులోకి రానుంది. దీని ప్రకారం, ఏ సమయంలోనైనా 5,000 వీసాల కోటాతో, గరిష్టంగా మూడేళ్ల కాలపరిమితితో వీసాలు జారీ చేయవచ్చు. భారతదేశం నుంచి ఎగుమతయ్యే వైన్, స్పిరిట్స్ పై ఎటువంటి దిగుమతి సుంకం విధించరు. అయితే, న్యూజిలాండ్ నుంచి దిగుమతి అయ్యే వైన్‌లు రాయితీ సుంకంతో భారత మార్కెట్లోకి ప్రవేశిస్తాయి. ఈ రాయితీ సుంకాన్ని రాబోయే 10 సంవత్సరాలలో క్రమంగా తగ్గిస్తారు.

**న్యూజిలాండ్‌కు ప్రయోజనాలు**

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలులోకి వచ్చిన మొదటి రోజు నుంచే న్యూజిలాండ్ ఎగుమతుల్లో 54.11 శాతానికి భారత్ సుంకరహిత




ప్రవేశం కల్పిస్తుంది. ఈ వస్తువులలో గొర్రె మాంసం, ఉన్ని, బొగ్గు, ఇంకా అనేక అటవీ కలప ఉత్పత్తులు ఉన్నాయి. న్యూజిలాండ్ నుంచి దిగుమతి చేసుకునే ఆపిల్స్, కివీఫ్రూట్, మనుకా తేనె, అల్బుమిన్‌లపై (మిల్క్ అల్బుమిన్‌తో సహా) పన్ను రాయితీలు ఇస్తారు. అయితే, ఈ పన్ను రాయితీ కోటాలు, కనీస దిగుమతి ధరల (ఎంఐపి)తో పాటు వస్తుంది. భారత్ ఏడేళ్ల కాలంలో మస్సెల్స్, సాల్మన్ వంటి అనేక సముద్రపు ఆహార పదార్థాలపై సుంకాలను తొలగిస్తుంది.





# గ్రేటర్ హైదరాబాద్



## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి ) :** బాచుపల్లి కౌసల్య కాలనీలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ పార్టీ జెండాను ఎగురవేసి బిఅర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఅర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బద్రి, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు చందు, డివిజన్ పార్టీ నాయకులు సురేష్, అన్వేష్, చంద్ర, సీనియర్ సిటిజన్స్ సభ్యులు కాంతారావు, సుబ్బారావు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉండు సారూ బొట్టు పెడతా..

### గృహప్రవేశాలలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేలు





**షాద్ నగర్, ఏప్రిల్ 27 (వుదయం) :** కొందుర్గ్ మండలం కేంద్రంలో బృందావన్ కాలనీలో సుధాకర్ గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు హాజరయ్యారు. సంప్రదాయబద్ధంగా అర్చకుల చేత నుదుటిన బొట్టు పెట్టించుకున్న సందర్భంగా కెమెరాలు క్లిక్ మన్నాయి. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, దామోదర్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, రమేష్ గౌడ్, రామయ్య గౌడ్,యదయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి మోర్చా నూతన కార్యవర్గ సమావేశం



**మేడ్చల్, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) :** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా నూతన కార్యవర్గ సమావేశం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎం రామచంద్రరావు నేతృత్వంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్ అధ్యక్షతన బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్ నూతన పదాధికారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కాంతి కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు సారధ్యంలో మనందరం భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉండాలని, చిత్తశుద్ధి తో పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నాయకులందరూ చట్ట సభల్లోకి వెళ్లే విధంగా వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకుంటూ పార్టీ అభివృద్ధికి దోహద పడాలని తెలిపారు. రాష్ట్రంలో షెడ్యూల్ కులాలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికల్లో చేవెళ్లలో ఇచ్చిన ఎస్సీ డిక్లరేషన్ అమలయ్యే వరకు అవిశ్రాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని 2028 లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌతమరావు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఓ. శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దాసి నాగరాజు, ఒరగంటి చంద్రశేఖర్ ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు శాస్త్రవేత్తలు సూచనలు



**చేవెళ్ల, ఏప్రిల్ 27 (వుదయం):** చేవెళ్ల మండల పరిధిలోని సోమవారం కందవాడ గ్రామంలో ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన "ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం రైతుల్లో విశేషస్పందన వచ్చింది.గ్రామీణ రైతులకు నేరుగా చేరువై వ్యవసాయంలో కొత్తపద్ధతులపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం గా నిలిచింది.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ బద్రు, డాక్టర్ కిరణ్ బాబు పాల్గొని రైతులతో ప్రత్యక్షంగా చర్చించారు.సంయుక్త వ్యవసాయ సంచాలకులు, సురేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్, మున్సిపల్ కౌన్సిలర్ సుచిత్ర బల్వంత్ రెడ్డి, హాజరై రైతులకు పలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా తక్కువ యూరియా వినియోగం ద్వారా ఖర్చులు తగ్గించుకోవడం, నేల సారాన్ని కాపాడే పద్ధతులు, పంట మార్పిడి ప్రాముఖ్యత వంటి అంశాలపై శాస్త్రవేత్తలు వివరించారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తే రైతులు అధిక దిగుబడులు సాధించడంతో పాటు లాభాలను పెంచుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు తమ సమస్యలను నేరుగా నిపుణులతో పంచుకొని సమాధానాలు పొందడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమం రైతులకు ప్రయోజనకరంగా మారిందని స్థానికులు వ్యక్తం చేశారు.

## ప్రతిభ ఉన్నవారికే అవకాశం

### అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్




**హైదరాబాద్, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి ):** మాధాపూర్‌లోని ఈస్టిన్ హోటల్స్ లో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అత్యవసర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికలలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ సెలెక్షన్ కమిటీపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తున్నామని, క్రీడలకు రాజకీయాన్ని అంటగట్టవద్దని, కులమతాలకు అతీతంగా ప్రతిభ ఉన్నవారికే అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, భారత కబడ్డీ జట్టు కోచ్ శ్రీనివాస్ రెడ్డి, జగదీశ్వర్ యాదవ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## కోట్ల గొంతులను ఏకం చేసింది

# గులాబీ జెండా

- తెలంగాణ గడ్డ ఉన్నంతవరకు ఇక్కడి ప్రజలు కేసీఆర్ ను మర్చిపోరు
- స్వరాష్ట్రాన్ని సాధించే వరకు గులాబీ జెండాతో కేసీఆర్ వెనుకడుగు వేయలే
- షాద్ నగర్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**షాద్ నగర్, ఏప్రిల్ 27 (వుదయం):** కోట్లాది గొంతులను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేంతవరకు విశ్రమించకుండా ఉద్యమం చేపట్టిన గొప్ప పార్టీ గులాబీ పార్టీ అని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్రాన్ని సాధించేంతవరకు విశ్రమించలేదని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గులాబీ జెండాను ఎగరవేసిన అనంతరం మాట్లాడారు. నాటి సీమాంధ్ర కుట్రలకు, పాలకుల పనితీరుతో తెలంగాణ ప్రజలు హరిగోసపడుతున్న తీరును చూసి చలించి పోయిన కేసీఆర్ స్వరాష్ట్ర సాధన తోనే తెలంగాణ ప్రజలు బాగుపడతారని భావించి బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. పార్టీ ఏర్పాటు నుంచి నేటి వరకు తెలంగాణ ప్రజల అభివృద్ధి, సంక్షేమం, భద్రత, ఉద్యోగాలు, ఉపాధి, నీళ్లు, నిధులు వంటి అంశాలపై రాజిలేని పోరాటం చేస్తూనే ఉందని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో సకలజనులను ఏకం చేసి ఉద్యమంలో భాగస్వాములను చేసి, అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని చెప్పారు. 14 ఏళ్ల పాటు ఉద్యమాన్ని ఉధృతంగా నడపడంతో పాటు, రాష్ట్ర ఏర్పాటు అనంతరం పదేళ్లపాటు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని అభిప్రాయపడ్డారు. నాటికి నేటికి గులాబీ పార్టీ లక్ష్యం తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలనే భావనతో పని చేస్తుందని చెప్పారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కేసీఆర్ ను మాత్రం ప్రజల గుండెల్లో నుంచి తొలగించలేరని చెప్పారు. రానున్న రోజుల్లో ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రజా సంక్షేమాలు, అభివృద్ధి ఫలాలు మనం దరికి అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గులాబీ పార్టీలో పనిచేస్తున్నందుకు మనమందరం గర్వపడాలని, పార్టీలో ప్రతీ కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు తో పాటు గౌరవం కూడా ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సహకార కార్పోరేషన్ చైర్మన్ రాజవరప్రసాద్, మాజీ ఎస్సీ ఎస్టీ కమీషన్ మెంబర్ రాంబాల్ నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, ఆకుల శ్రీశైలం, చేగూరి వేణుగోపాల్, మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పార్టీ అధ్యక్షులు నటరాజన్, లక్ష్మణ్ నాయక్, మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్ష్మీనరసింహా రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## రామచంద్రాపురంలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్

### చెరువు అభివృద్ధికి జాయింట్ ఇన్స్పెక్షన్ ఆదేశం



**రామచంద్రపురం,ఏప్రిల్ 27 (వుదయం)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అమీన్‌పూర్ సర్కిల్‌లో నిర్వహిస్తున్న స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా సిఎంసి కమిషనర్ శ్రీజన రామచంద్రాపురం పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, కాలనీ వాసులతో కలిసి రాయసముద్రం చెరువును పరిశీలించారు. చెరువు అభివృద్ధి కోసం ఇరిగేషన్ శాఖ, బిహెచ్ఈఎల్ అధికారులతో కలిసి సంయుక్త తనిఖీ నిర్వహించాలని ఆమె ఆదేశించారు.

అనంతరం కాకతీయ నగర్‌లోని థీమ్ పార్క్‌లో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం నిర్వహించి, కాలనీలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. అలాగే సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 76 వార్డుల్లో ప్రతి వారం కాలనీల సమస్యలను తెలుసుకునేందుకు సమావేశాలు ఏర్పాటు చేస్తామని కమిషనర్ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పి. ప్రదీప్ కుమార్, డిఈ వెంకటరమణ, ఏసీపీ పవన్, ఏఈ శివ, సునీల్, కార్యాలయ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ



**శంకర్‌పల్లి, ఏప్రిల్ 27 (వుదయం)** బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శంకర్‌పల్లి పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు నిర్వహించారు. పట్టణంలో పండుగ వాతావరణం నెలకొనగా, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక పాత్రను గుర్తు చేశారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొంటూ, రాష్ట్ర అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ చేసిన సేవలను ప్రజలు మరువరాదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పార్టీ కార్యకర్తలు చేసిన పోరాటాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

అలాగే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త క్షేత్ర స్థాయిలో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు బద్దం శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు మాల చిన్న నరసింహులు, డి. గోవర్ధన్ రెడ్డి, శంకర్‌పల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ ఎన్. మాణిక్ రెడ్డి, మహాలింగాపురం మాజీ ఎంపీటీసీ బి. యాదగిరి, నాయకులు వాసుదేవ్ కన్నా, అడ్వకేట్ ఉపేందర్ రెడ్డి, కౌన్సిలర్లు విజయ్ కుమార్, మహేందర్ రెడ్డి, శేరిగూడ సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ గండేటి శ్రీనాథ్ గౌడ్, బీఆర్ఎస్ యువ నాయకులు నరసింహారెడ్డి, బాబు, శ్రీకాంత్ రెడ్డి, మన్నే లింగం ముదిరాజ్, చారి, మైనారిటీ నాయకులు రషీద్ ఖాన్, మునీర్ ఖురేషి, సలీం పాషాతో పాటు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు



**శంకర్‌పల్లి, ఏప్రిల్ 27 (వుదయం) :** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు (చిన్న శంకర్‌పల్లి) ప్రాంతంలో గత కొన్ని రోజులుగా లో వోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంట్లో ఫ్యాన్లు, లైట్లు సరిగ్గా పనిచేయకపోవడం, ఎలక్ట్రానిక్ పరికరాలు పనిచేయక నిత్యజీవితంలో అంతరాయం కలుగుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ సమస్యపై స్పందించిన ఆరవ వార్డు కౌన్సిలర్ ఉషా విజయకుమార్ శనివారం ట్రాన్స్కో కార్యాలయంలో డీఈఈ, ఏఈ అధికారులను కలిసి సమస్యను వివరించారు. ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను దృష్టిలో ఉంచుకొని త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకొని లో వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తామని ట్రాన్స్కో అధికారులు హామీ ఇచ్చినట్లు కౌన్సిలర్ ఉషా విజయకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు సిహెచ్. భాస్కర్, దుర్గం ఈశ్వర్, విష్ణువర్ధన్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. వార్డు ప్రజలకు త్వరితగతిన సమస్య పరిష్కారం కావాలని నాయకులు అధికారులను కోరారు.

## పెట్రోల్ కొరత లేదని ఎవడన్నాడు?

- పెట్రోల్ బంకుల వద్ద క్యూ! ప్రభుత్వాలు, అధికారులు చెబుతున్నది వేరయా..
- షాద్ నగర్ లో పెట్రోలు డీజిల్ దొరక్క అగచాట్లు
- కొన్ని చోట్లలో పోలీస్ పహారాలో పెట్రోల్ డీజిల్ సరఫరా..



**షాద్ నగర్, ఏప్రిల్ 27 (వుదయం):** ఎవడన్నాడు పెట్రోల్ డీజిల్ కొడత లేదని.. మా షాద్ నగర్ రండి కావలసినంత కొరత ఉంది. ఓ వైపు ప్రభుత్వ అధికారులు, మరోవైపు ప్రజా ప్రతినిధులు పెట్రోల్ డీజిల్ కొరతలేదని చెబుతూ కాలక్షేపం చేస్తుంటే సామాన్యుడు నడిబజారులో వాహనం చేత పట్టుకుని నెట్టుకుంటూ తోసుకెళ్తున్నాడు. మరోవైపు చేతిలో క్యాన్ డబ్బాలు పట్టుకొని పరిగెత్తుతున్నాడు. ఇవన్నీ కనిపిస్తున్న అధికారులు పెట్రోల్ డీజిల్ కొరతలేదని బుకాయిస్తున్నారు. గత రెండు రోజులుగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో తీవ్రమైన పెట్రోల్ డీజిల్ కొరత ఏర్పడింది. ప్రజలు తమ పనులు చేసుకోలేక రాకపోకలు కొనసాగించలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొన్ని వాహనాలు తమ ఇండ్లకే పరిమితమయ్యాయి. అంతేకాదు తెలంగాణలో పలు చోట్ల పెట్రోల్, డీజిల్ కొరత సమస్య వెంటాడుతోందనీ ప్రజలు చెబుతున్నారు. చాలా ప్రాంతాల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయనీ పెట్రోల్ దొరుకదన్న భయంతో వాహనదారులు బంకుల దగ్గర క్యూ కడుతున్నారు. పెట్రోల్, డీజిల్ లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు కొన్ని ప్రాంతాలలో బంకు యజమానులే కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్‌లో విక్రయిస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఇంధన సరఫరాను పునరుద్ధరించాలని కోరుతున్నారు. మరోవైపు పెట్రోల్, డీజిల్ కొరతపై ప్రజల్లో అయోమయం నెలకొంది. అసలే వివాహాల సీజన్ పెట్రోల్ డీజిల్ లభించక కార్యాలన్నీ అనేక కారణాల చేత చెడిపోతున్నాయి. ముఖ్యంగా ఇతర వ్యాపార లావాదేవీలు కూడా ఆగిపోయాయి. ప్రజలు ఇంట్లో నుండి బయటికి కాలు పెట్టలేని పరిస్థితి. పోవైపు మాడుతున్న ఎండలు మరోవైపు పెట్రోల్ డీజిల్ కొరతతో పూర్తిగా సతమతం అవుతున్నారు. షాద్ నగర్లో పెట్రోల్ బంక్ లు మూత , అన్నారం బైపాస్ లో ఒక బంక్ లో బారులు తీరిన వాహనాలు పోలీస్ పహారాలో పెట్రోల్ డీజిల్ సరఫరా.. జరుగుతున్న తీరు చూస్తే పరిస్థితి అర్థమవుతుంది.

## సీఎంసి నిజాంపేట సర్కిల్‌లో బిఆర్ఎస్ వేడుకలు



**మేడ్చల్, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి):** బిఆర్ఎస్ పార్టీ 26వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఎంసి నిజాంపేట సర్కిల్ లో వివిధ కాలనీలలో అమర వీరుల స్తూపం దగ్గర, తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర, ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర, జగన్ స్టూడియో దగ్గర, రాజీవ్ గాంధీ నగరలో బిఅర్ఎస్ జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిజాంపేట సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రవికిరణ్ వాకలపూడి, ఆగం రాజు, సుజాత, సీనియర్ నాయకులు సతీష్, సాంబ శివారెడ్డి, అజయ్ చౌదరి, యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, ఖాదరయ్య, పూజారి, మల్లేష్, మున్నా, మధుసూదన్ మేకల, తాళ్లూరి ప్రదీప్, సలీం చంద్రయ్య, నర్సింహ, భిక్షపతి, ముత్యాలు, నర్మద, స్వర్ణ కుమారి, సుకన్య, లలితారెడ్డి, కృష్ణ మంజరి, పద్మ, కురుమూర్తి, అంజి, అఫ్రోజ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ ప్రతీక గులాబీ జెండా

### బి అర్ ఎస్ నాయకులు




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) :** 60 సంవత్సరాల కల సాకారానికై పుట్టింది మన జండా, పోరాట పటిమతో ఎందరో త్యాగల స్ఫూర్తి తో తెలంగాణ రాష్ట్రం సాధించిన ఈ గులాబీ జండా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ, లహరి గ్రీన్ పార్క్, సింహపురి కాలనీల్లో జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని భౌరంపేట్ బి అర్ ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర చారిత్రాత్మకమైనదని 2001లో టీఆర్ఎస్ పార్టీని స్థాపించి, తెలంగాణ కోసం ఉద్యమాన్ని ప్రారంభించి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ముందుకు తెచ్చి, ప్రాంతీయ అసమానతలు, అన్యాయాలపై గళమెత్తి గల్లి నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని విస్తరించి, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారన్నారు. 2009లో ఆయన చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమానికి కీలక మలుపు తిప్పింది. ఆ దీక్షతో దేశ వ్యాప్తంగా తెలంగాణ అంశం ప్రధాన చర్చగా మారిందని దీర్ఘకాల పోరాటం ఫలితంగా 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఇది కేసీఆర్ నాయకత్వానికి నిదర్శనం అని అన్నారు. రాష్ట్ర సాధనతో ఆగకుండా రాష్ట్ర అభివృద్ధికి ఆయన కృషి అపారమైనదని రైతు సంక్షేమం, పేదల కోసం సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కీలక నిర్ణయాలతో తెలంగాణ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, ధర్మరెడ్డి, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేవెళ్లలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

### చేవెళ్ల నియోజకవర్గంలో, మండల గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు



**చేవెళ్ల,ఏప్రిల్27(వుదయం) :** చేవెళ్ల నియోజకవర్గంలో మున్సిపల్ పరిధితో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.గ్రామాలన్నింటిలో ఉదయం నుంచే పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు గులాబీ జెండాలను ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు. చేవెళ్ల మండల పరిధిలోని న్యాలట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం కేక్ కటింగ్ నిర్వహించడంతో పాటు మిఠాయిలను పంచారు.బీఆర్ఎస్ కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. పలు ప్రాంతాల్లో సామూహిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పార్టీ ఐక్యతను చాటిచెప్పారు.ఈ సందర్భంగా న్యాలట ఉప సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ... రాష్ట్ర సాధన లక్ష్యంతో కేసీఆర్ స్థాపించిన టీఆర్ఎస్ పార్టీ,నేడు బిఆర్ఎస్‌గా 26వ ఆవిర్భావం పూర్తి చేసుకోవడం గర్వకారణమన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో బిఆర్ఎస్ పాత్ర విశిష్టమైందని,భవిష్యత్తులో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మి సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు,టి. మల్లేష్ వైస్ ప్రెసిడెంట్ ఎల్లేష్ యూత్ అధ్యక్షుడు శివ శంకర్ మాజీ ఉపసర్పంచ్ సిహెచ్.శ్రీశైలం, బాల్ రాజు పాల్గొన్నారు.

**IN THE COURT OF HON'BLE VTH JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**
**O.S. NO. 1079 OF 2026**
**Between:**
Mrs. Anumandla Sesirekha, & others
...Plaintiff
AND
MRO & another
...Defendants
To,
All Concerned
Please take notice that the above-said O.S. has been filed by the Plaintiffs praying the Hon'ble Court for declaration of legal heirs of Late Ranga Reddy Anumandla. The Hon'ble Court has posted the above-said matter on 12.05.2026 for your appearance and objection if any. Please appear at 10:30 A.M. before the above-mentioned court on 12.05.2026 with any objections failing which the above said matter will be decided in your absence and on merits.
**(BY ORDER OF THE COURT)**
Sd/-
Ramana Reddy,
Advocate
8-2-293/82/A, Plot No. 89,
Road No. 9, Jubilee Hills,
Hyderabad 500 034
8099211222



" స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో రాష్ట్రంలో 90 లక్షల ఓట్లను తగ్గించినందుకు భారతీయ జనతా పార్టీపై బెంగాల్ ప్రజలు ప్రతీకారం తీర్చుకుంటారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలకు ముందు, రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా అవకతవకలు జరిగాయి. ఈ నియంతృత్వానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ ప్రజలు పోరాడుతున్న తీరుకు నేను వారిని అభినందిస్తున్నాను. గత రెండు రోజులుగా రాష్ట్రంలో నేను చూసిన వాతావరణాన్ని బట్టి, రాష్ట్రంలో 90 లక్షల ఓట్లను తగ్గించినందుకు బెంగాల్ ప్రజలు ప్రతీకారం తీర్చుకుంటారని అనిపిస్తోంది. ఈ ఎన్నికలకు మమతా బెనర్జీకి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. "

* – అర్వింద్ కేజ్రీవాల్, ఆప్ అధినేత

## వేమన పద్యం

అల్పజాతి వాని కధికారమిచ్చిన
దొడ్డవారి నెల్ల దొలగజేయు
జెప్పుదినెడుకుక్క చెరకుతీపెరుగునా?
విశ్వదాభిరామ వినురవేమ.



## సంపాదకీయం

# హోర్ముజ్ ప్రతిష్టంభన తొలగేదెప్పుడు?

ప్రపంచ ప్రజలు అమితంగా ద్వేషిస్తున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పై హత్యాయత్నం ఆశ్చర్యపోవలసినది కాదు. గతంలో 2024 అధ్యక్ష ఎన్నికలకు ముందు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా పెన్సిల్వేనియా లో ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పుడు ట్రంప్ కాల్పుల నుంచి బతికి బయట పడ్డాడు.అయితే కాల్పులు, హత్యా యత్నాలు, హత్యలు ఎవరి విషయంలో జరిగినా క్షమార్హం కాదు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనిని సకుటుంబంగా హతమార్చిన అమెరికా, ఇజ్రాయెల్ కూ ఇది వర్తిస్తుంది. ఇరాన్ తో యుద్ధంలో కీలక దశలో ఉన్నాము. రెండువారాల కాల్పుల విరమణ ముగిసిన తర్వాత కూడా ఒక మాదిరి శాంతి వాతావరణం కొనసాగుతున్నది. అయితే హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకోకుండా నిరవధికంగా మూసివేసి ఉండడం వల్ల చమురు, గ్యాస్ కష్టాలు మళ్ళీ మిన్నంటాయి. పెట్రోల్, డీజెల్ నిల్వలు అడగంటాయన్న భయం పట్టుకుని మన దేశంలో పెట్రోల్ పంపుల వద్ద వాహనాలు దాహంతో బారులు తీరడం మొదలైంది.బహుశా అన్ని దేశాల్లోనూ ఇదే పరి స్థితి నెలకొని ఉంటుంది.పలు మార్గాల్లో గ్యాస్ ను చమురును తీసుకువస్తున్నామని మనకు ఫర్వాలేదని కొరత లేదని భారత ప్రభుత్వం చెబుతున్నది.ప్రపంచంలోని అతి ముఖ్యమైన జలమార్గం హోర్ముజ్ వద్ద ఇప్పుడు దేశ దేశాల చమురు నౌకలు నిలబడిపోయాయి.2000 నుంచి 3000 నౌకలు అక్కడ చిక్కుబడిపోయాయి. కదిలితే ఇరాన్ గార్డులు కాల్చి వేసే ప్రమాదమున్నది. ఈ నౌకల్లో 20000 మంది వరకు సిబ్బంది ఆకలితో నకనక లాడుతున్నారు.నౌకలు కదిలితేనే చమురు, గ్యాస్ సంక్షోభం సద్దుమణుగుతుంది. హోర్ము జ్ మూసివేతవల్ల ఎరువుల లభ్యత అడుగంటిపోయి ప్రపంచ వ్యాప్తంగా ఆహార సంక్షోభం విరుచుకుపడుతుందని, ఆకలి మంటలు చెలరేగుతాయని ఐక్య రాజ్య సమితి ప్రయోజనం లేని ఆందోళన వ్యక్తం చేసింది. పేరు పెద్దే గాని మేలు సున్నా. ఇస్లామాబాద్ లో రెండో విడత చర్చలు ఇంకా మొదలు కాలేదు. గుప్పెట బిగించి మొండి చేయితో పాలొంటున్న అమెరికాతో చర్చల వల్ల ప్రయోజనం లేదని భావించిన ఇరాన్ ఇస్లామాబాద్ వెళ్లడం మానుకుంది. ఇప్పుడిప్పుడే ఇరాన్ కొత్త ప్రతిపాదనలు పంపినట్టు సమాచారం.అమెరికా తనకు అత్యంత ముఖ్యమైన విషయంగా చెబుతున్న ఇరాన్ చేత అణ్వాస్త్ర నిర్మాణ కార్యక్రమాన్ని వదిలించే అంశాన్ని పక్కనబెట్టి హోర్ముజ్ జలసంధి ప్రతిష్టంభన ను తొలగించే అంశంపై మాట్లాడుదామని టెహరాన్ తాజాగా ప్రతిపాదించినట్టు సమాచారం. ట్రంప్ వీటిని తిరస్కరిస్తాడు. కాని స్వదేశంలో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్న ఆయనకు చివరికి ఇరాన్ తో చర్చించి తాత్కాలికంగానైనా యుద్ధాన్ని ముగించక తప్పదనిపిస్తున్నది.


## రచనలు పంపండి



వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020


# ఆశలు-అసంతృప్తి మధ్య తెలంగాణ

తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు ఒక కీలక దశలో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలు పెట్టుకున్న ఆశలు, ఇప్పుడు నెమ్మదిగా ప్రశ్నలుగా మారుతున్నాయి. అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన వాగ్దానాలను అమలు చేస్తుందనే నమ్మకం ఒక వైపు సడలిపోతుంటే, మరోవైపు రాజకీయ అస్థిరత సంకేతాలు కనిపిస్తున్నాయి. జీవన్ రెడ్డి కాంగ్రెస్‌ను విడిచి బీఆర్ఎస్‌లో చేరడం వంటి పరిణామాలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. అంతర్గత అసంతృప్తి ఇంకా ముగియలేదనే సంకేతాలిస్తున్నాయి. అదే సమయంలో కల్వకుంట్ల కవిత ప్రకటించబోయే కొత్త పార్టీ రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ప్రకటించిన 'ఆరు గ్యారంటీలు' ప్రజల్లో భారీ ఆశలు కలిగించాయి. కానీ ఆ హామీల అమలు అనుకున్నంత అద్భుతమేం కాదని తేలిపోయింది. ఏదో కొంతవరకు చర్యలు కనిపిస్తున్నప్పటికీ, స్పష్టత, వేగం లోపించిందనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పేదలు, మధ్యతరగతి వర్గాలు ఈ పథకాలు తమ జీవితాల్లో నిజంగానే మార్పులు తెస్తాయని ఆశ పడ్డారు. రాజకీయాల్లో వాగ్దానాలు చేయడం చాలా సులభం, కానీ వాటిని స్థిరంగా అమలు చేయడం కష్టం. అదే పరీక్ష ఇప్పుడు రేవంత్ సర్కార్ ఎదుర్కొంటోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 'హైడ్రా' (HYDRAA), 'మూసీ ప్రక్షాళన' అంశాలు రాజకీయంగా, సామాజికంగా పెను దుమారం రేపుతున్నాయి. వెలుగుమట్ల వంటి చోట్ల జరిగిన సంఘటనల నుండి మూసీ పరివాహక ప్రాంతాల వరకు పేదల ఇళ్లను కూల్చివేయడం ప్రభుత్వానికి పరిపాలనాపరమైన అవసరంగా అనిపించవచ్చు. చెరువుల పునరుద్ధరణ, నదీ ప్రక్షాళన వంటివి పర్యావరణపరంగా అవసరమే అయినప్పటికీ, దశాబ్దాలుగా అక్కడ నివసిస్తున్న సామాన్య ప్రజల ఆవేదనను విస్మరించడం సమంజసం కాదు. స్పష్టమైన పునరావాస ప్యాకేజీలు, మానవీయ కోణం లేని ఇటువంటి చర్యలు ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచుతున్నాయి. అభివృద్ధి అనేది ప్రజల కన్నీళ్ల మీద కాకుండా, వారి నమ్మకం మీద నిర్మించబడాలి.

లేకపోతే, ఈ కూల్చివేతలు భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద రాజకీయ సవాలుగా మారే ప్రమాదం ఉంది. ఒక్కసారి గనక విశ్వాసం దెబ్బతింటే

*విద్యా రంగంలో ఫీజుల పెరుగుదల మరో కీలక సమస్య. ప్రైవేట్ పాఠశాలలు భారీగా ఫీజులు పెంచుతుండగా, ప్రజల ఆదాయం అంతగా పెరగడం లేదు. ప్రభుత్వం దీనిపై కట్టడి చేయకపోతే, ఇది పెద్ద సామాజిక అసమానతకు దారి తీస్తుంది. విద్యను అందరికీ అందుబాటులో ఉంచడం అత్యంత అవసరం.*
*మరో ముఖ్యమైన విషయం, పరిపాలనలో పారదర్శకత. ప్రజలు ఇప్పుడు కేవలం పథకాలు కాదు, వాటి అమలు ఎలా జరుగుతుందో కూడా చూస్తున్నారు.*

తిరిగి పొందడం చాలాకష్టం.
తెలంగాణ రాజకీయాల్లో మైనారిటీల ఓట్లు, ముఖ్యంగా ముస్లింల ఓటు ఎప్పటికప్పుడు కీలక పాత్ర పోషిస్తూ వచ్చింది. ఇటీవలి ఎన్నికల్లో కూడా ముస్లింలు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌కు మద్దతు పలకడంతో, వారి సమస్యలు, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పడుతుందనే ఆశలు వ్యక్తమయ్యాయి. అయితే కాలక్రమేణా ఆ ఆశలు ఎంతవరకు నెరవేరుతున్నాయన్న ప్రశ్నలు వినిపించడం ప్రారంభమైంది. కొన్ని వర్గాల్లో మైనారిటీల సమస్యలకు ఆశించిన ప్రాధాన్యత లభించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక జీవన్ రెడ్డి పార్టీ మార్పు ఒక వ్యక్తిగత నిర్ణయం మాత్రమే కాదు, ఒక పెద్ద రాజకీయ సంకేతం. ఇది కాంగ్రెస్‌లో ఉన్న అంతర్గత సమస్యలను బయటపెడుతోంది. ఒక సీనియర్ నాయకుడు పార్టీని విడిచి



వెళ్లడం అంటే, ఆ పార్టీలోని నాయకత్వం, విధానాలపై అసంతృప్తి ఉన్నట్లు భావించవచ్చు. జీవన్ రెడ్డి అదేమీ దాచుకోలేదు, బహిరంగంగానే రేవంత్ ను విమర్శించాడు. ఇలాంటి పరిణామాలు ప్రత్యర్థి పార్టీలకు కొత్త ఉత్సాహాన్ని అందిస్తాయి, అధికార పార్టీకి మాత్రం కొత్త సమస్యలు సృష్టిస్తాయి. ఈ నేపథ్యంలో కవిత ఎంచుకున్న రాజకీయ దారి ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఆమె కొత్త పార్టీ ఆత్మగౌరవం, సామాజిక తెలంగాణ ఆలోచనలపై ఆధారపడుతుందని, ముఖ్యంగా ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్తుందని చెబుతున్నారు. యువత, మహిళలు, బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఒక కొత్త సామాజిక సమీకరణను నిర్మించాలనే ప్రయత్నం కనిపిస్తోంది. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ అంశం దేశ వ్యాప్తంగా చర్చకు వస్తున్న సమయంలో, దాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవడం ఒక వ్యూహాత్మక నిర్ణయం. కవిత స్వయంగా ఎన్నికల్లో పోటీ చేసి నాయకత్వాన్ని నిరూపించుకోవాలనే స్థిర నిర్ణయంతో ఉంది. అయితే కొత్త పార్టీ స్థాపనతోనే విజయం సాధ్యం కాదు. తెలంగాణలో గతంలో కూడా కొత్త పార్టీలు వచ్చాయి. జయప్రకాశ్ నారాయణ స్థాపించిన లోక్‌సత్తా పార్టీ, విజయశాంతి తల్లి తెలంగాణ, వైఎస్ షర్మిల నెలకొల్పిన వై ఎస్ ఆర్ టీపీ పార్టీ – ఈ ప్రయత్నాలు మొదట ఆశలు రేపినా, తరువాత నిలబడలేకపోయాయి. కారణం స్పష్టమే, బలమైన సంస్థాగత నిర్మాణం లేకపోవడం, నిరంతర ప్రజా సంబంధాలు లేకపోవడం, నియతృత్వ ధోరణులు ఇలా కొన్ని కారణాలు కనిపిస్తున్నాయి. కవిత పార్టీ కూడా ఇదే పరీక్షను ఎదుర్కొంటుంది. ఇప్పుడు ప్రధానంగా తలెత్తుతున్న ప్రశ్న ఏమిటంటే, తెలంగాణలో కొత్త పార్టీకి స్థలం ఉందా? ఉంది, కానీ అది ఖాళీగా లేదు. ప్రజల్లో అసంతృప్తి ఉన్నప్పటికీ, వారు ఇప్పటికిప్పుడు ఎవరినైనా వెంటనే అంగీకరించే స్థితిలో లేరు. కొత్త పార్టీకి బలమైన సైద్ధాంతిక భూమిక, స్పష్టమైన విధానం, క్రమబద్ధమైన కార్యాచరణ, స్థిరమైన నాయకత్వం అవసరం. భావోద్వేగాలతో మాత్రమే రాజకీయాలు నడవవు; పనితీరు కూడా అవసరం. రాష్ట్రంలో నిరుద్యోగం, ఆర్థిక సమస్యలు ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. యువతకు ఉద్యోగ అవకాశాలు పరిమితంగా ఉండటం అసంతృప్తిని పెంచుతోంది. పెట్టుబడులు, పరిశ్రమలు, స్థానికులకు అవకాశాలు కల్పించడం ప్రభుత్వానికి పెద్ద సవాల్. ఈ సమస్యలను ఎవరు సమర్థంగా పరిష్కరిస్తారో, వారికి ప్రజల మద్దతు లభిస్తుంది. ఇక భారతీయ జనతా పార్టీ తన ఉనికిని నిలబెట్టుకుంటూ బలం పెంచుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అయితే దాని రాజకీయ విధానంపై ప్రజల్లో అనుమానాలు, విమర్శలు ఉన్నాయి. దాని విభజనాత్మక, మత రాజకీయాలపై తీవ్రమైన అభ్యంతరాలున్నాయి. భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న ఈ మత రాజకీయాలు తాత్కాలిక లాభాలు కలిగించవచ్చు, కానీ దీర్ఘకాలంలో సామాజిక సమతుల్యతను దెబ్బతీసే ప్రమాదం ఉంది. అందుకే సమగ్రత, చర్చ, సమన్వయం ఆధారిత రాజకీయాలు అవసరం. ప్రస్తుతం తెలంగాణలో ప్రధాన సమస్య ప్రభుత్వంపై నమ్మకం లోపించడం. ప్రభుత్వ ప్రకటనలు, ఆచరణల మధ్య వ్యత్యాసం కనిపిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. విద్యుత్, విద్య, ఉపాధి వంటి అనేక ప్రాథమిక సమస్యలు ఇంకా సమస్యలుగానే ఉన్నాయి. ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలు కాకపోవడం ఈ అనుమానాలను మరింత పెంచుతోంది.
విద్యా రంగంలో ఫీజుల పెరుగుదల మరో కీలక సమస్య. ప్రైవేట్ పాఠశాలలు భారీగా ఫీజులు పెంచుతుండగా, ప్రజల ఆదాయం అంతగా పెరగడం లేదు. ప్రభుత్వం దీనిపై కట్టడి చేయకపోతే, ఇది పెద్ద సామాజిక అసమానతకు దారి తీస్తుంది. విద్యను అందరికీ అందుబాటులో ఉంచడం అత్యంత అవసరం.
మరో ముఖ్యమైన విషయం, పరిపాలనలో పారదర్శకత. ప్రజలు ఇప్పుడు కేవలం పథకాలు కాదు, వాటి అమలు ఎలా జరుగుతుందో కూడా చూస్తున్నారు. నిర్ణయాలు పారదర్శకంగా లేకపోతే, అవి ప్రజల్లో అనుమానాలను పెంచుతాయి. పాలనలో బాధ్యతాయుత ధోరణి లేకపోతే, ప్రజల విశ్వాసం కోల్పోతుంది. మొత్తం మీద చూస్తే, తెలంగాణ రాజకీయాలు ఒక కొత్త దిశలో ప్రయాణిస్తున్నాయి. ప్రజలు ఇప్పుడు బాగా ఆలోచిస్తున్నారు, ప్రశ్నిస్తున్నారు. ఎవరు నిజంగా పని చేస్తున్నారు? ఎవరు కేవలం రాజకీయాలు చేస్తున్నారు? అనే అవగాహనతో నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇది ఒక ఆరోగ్యకరమైన మార్పు.మొత్తంమీద, తెలంగాణ భవిష్యత్తు ఇప్పుడు మూడు అంశాలపై ఆధారపడి ఉంది, ప్రభుత్వ పనితీరు, ప్రతిపక్ష బాధ్యత, కొత్త రాజకీయ శక్తుల నిజాయితీ. ఈ మూడు తమ తమ పాత్రలను సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తేనే రాష్ట్రం ముందుకు సాగుతుంది. లేకపోతే ఈ రాజకీయ హడావిడి తాత్కాలికంగానే మిగిలిపోతుంది.



– యండి. ఉస్మాన్ ఖాన్

# వయసా, సామర్థ్యమా?

70 దాటిన నాయకులు రాజకీయాలకు అవసరమా? ప్రజాస్వామ్యంలో నాయకత్వానికి అర్హత ఏమిటి? వయస్సా, లేక సామర్థ్యమా? ఈ ప్రశ్న మళ్లీ మళ్లీ ముందుకు వస్తోంది. ముఖ్యంగా 70 ఏళ్లు దాటిన వారు ఎన్నికల్లో పోటీ చేయకూడదనే అభిప్రాయం కొంతమంది వ్యక్తపరుస్తున్నారు. కానీ ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఈ ఆలోచనకు చట్టపరమైన మద్దతు దాదాపు ఎక్కడా లేదు.
ఇండియా నుంచి అమెరికా వరకు, యునైటెడ్ కింగ్ డమ్ నుంచి ఫ్రాన్స్ వరకు ఎక్కడా ఎన్నికల్లో పోటీ చేయడానికి గరిష్ట వయస్సు పరిమితి లేదు. ప్రజాస్వామ్య సూత్రం ప్రకారం, "ఎవరు పోటీ చేయాలి?" అన్నది చట్టం నిర్ణయించదు; ప్రజలే నిర్ణయిస్తారు. కనిష్ట వయస్సు మాత్రం ఉంటుంది, ఎందుకంటే అది బాధ్యతను అర్థం చేసుకునే వయస్సు. కానీ గరిష్ట పరిమితి పెట్టడం, ఒక వర్గాన్ని అవకాశాల నుంచి దూరం చేయడమే అవుతుంది. అయితే వాస్తవం ఏమిటంటే, వృద్ధ నాయకుల సామర్థ్యంపై చర్చకు కారణాలు కూడా ఉన్నాయి. ఒకవైపు, అనుభవం అనే అస్త్రం వారికుంది. ఎన్నో దశాబ్దాల రాజకీయ పరిజ్ఞానం, నిర్ణయాల్లో స్థిరత్వం, సంక్షోభాల్లో సమతుల్యత — ఇవన్నీ వయస్సుతో వస్తాయి. జో బైడెన్ 80 ఏళ్లు దాటినా అమెరికాను నడిపించగలిగాడు. నరేంద్ర మోడీ 70 దాటిన తర్వాత కూడా దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. మలేషియాలో అత్యంత కాలం సేవలందించిన ప్రధాని మహాతిర్ బిన్ మొహమ్మద్. 90 దాటిన వయస్సులో తిరిగి ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం అనేది ప్రపంచానికి ఆశ్చర్యం కలిగించిన సంఘటన. వయస్సు పెరిగినా నాయకత్వ సామర్థ్యం ఉండొచ్చు కానీ అదే సమయంలో ఆరోగ్యం, సమకాలీన ఆలోచ



నలపై అవగాహన కూడా అవసరం అని మహాతిర్ బిన్ మొహమ్మద్ నిరూపించారు. ఇంకోవైపు, వయస్సుతో వచ్చే పరిమితులు కూడా ఉన్నాయి. ఆరోగ్య సమస్యలు, వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంతో అనుసంధానం కష్టతరం కావడం, యువత సమస్యలపై దూరం పెరగడం వంటి అంశాలు పాలనపై ప్రభావం చూపవచ్చు. ఈ నేపథ్యంలో "వయస్సు పరిమితి అవసరమా?" అనే ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. కానీ వయస్సుకు గీతలు వేయడం సరైన పరిష్కారమా? ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమనే వాదన బలంగా ఉంది. ఎందుకంటే, ఓటు హక్కు ఉన్న ప్రజలే తమ నాయకుడిని ఎంచుకోవాలి. ఒకవేళ వృద్ధ నాయకుడు పనికిరాడని ప్రజలు భావిస్తే, ఎన్నికలే అతనికి సమాధానం చెబుతాయి. చట్టం ముందుగానే తలుపులు మూయాల్సిన అవసరం ఏముంది? అందుకే ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టడం మంచిది. ఆరోగ్య స్థితి వెల్లడించడం తప్పనిసరి చేయడం, పార్టీల్లో యువతకు అవకాశాలు పెంచడం, పదవీ కాల పరిమితులు అమలు చేయడం వంటి మార్గాలు ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తాయి. ఇవి వయస్సు ఆధారంగా వివక్షను తగ్గించడమే కాకుండా, సమర్థ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తాయి. మొత్తానికి, "70 దాటిన వారు రాజకీయాలకు అనర్హులు" అనడం ఎంత తప్పో, "వయస్సు అసలు అంశమే కాదు" అనడం కూడా అంతే అసంపూర్ణం. ప్రజాస్వామ్యంలో అసలు ప్రమాణం — వ్యక్తి సామర్థ్యం, దూరదృష్టి, ప్రజల విశ్వాసం. వయస్సు కేవలం ఒక సంఖ్య మాత్రమే. ఆ సంఖ్యను మించి నిలిచేది నాయకుడి పనితీరు. చివరికి, ఒక సరళమైన సత్యం మనకు గుర్తుండాలి: నాయకుడిని నిర్ణయించేది వయస్సు కాదు.. ప్రజల తీర్పే.



శ్యాంమోహన్
9440595858

# తీరని రైతాంగ సమస్యలు

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం ప్రధాన జీవనాధారం అయినప్పటికీ , రైతులు నిరంతరం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కొనుగోలు కేంద్రాల సమస్యలు, నకిలీ విత్తనాలు, ఎరువుల కొరత, నీటి సమస్యలు లాంటి ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. తొలి దశ ఉద్యమంలో 360 మందికి పైగా, మలిదశ ఉద్యమంలో 1200 మంది అమరుల త్యాగఫలం తెలంగాణ. నాలుగు కోట్ల గొంతుకలు 'జై తెలంగాణ' అని ఏకమై నినదించి సాధించుకున్న రాష్ట్రం ఇది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రైతాంగాన్ని పట్టించుకోకపోవడమే రైతు ఆత్మహత్యలకు కారణమైంది. అలా కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు గడుస్తున్నా రైతన్న సమస్యలు తీరలేదు. వ్యవసాయ రంగం ఆశించిన మేర మెరుగుపడలేదు.

**ఐకెపి సెంటర్ల ఏర్పాటులో తీవ్ర జాప్యం**

దేశానికి అన్నం పెట్టే రైతన్న ఈ రాష్ట్రంలో చాలీచాలని తిండి తింటూ, అప్పులు చేసి విత్తనం నాటిన దగ్గర నుండి పంట కోతకు వచ్చే వరకు ఎండనక, వాననక, చలనక ఆరుగాలం శ్రమిస్తున్నాడు. కానీ రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో ధాన్యం సేకరించకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిచిపోయి, కళ్ళముందే శ్రమంతా నీళ్లపాలవుతోంది. ఈ బాధ తట్టుకోలేక రాశి కుప్పల పైనే పురుగుల మందు తాగి ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు చేదు నిజాలు.
ప్రతి గ్రామంలో ఐకెపి సెంటర్లు ఏర్పాటు చేసి జాప్యం లేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం కొంటామని ప్రభుత్వం చెప్పిన మాటలు అమలుకు నోచుకోవడం లేదు. సివిల్ సప్లైస్ శాఖ 8409 ఐకెపి సెంటర్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించినా, ఇప్పటివరకు కేవలం 3310 సెంటర్లు మాత్రమే ఏర్పాటయ్యాయి. చాలా గ్రామాల్లో సెంటర్లు లేక రైతులు ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో అదనపు రవాణా ఖర్చుల భారంతో పాటు, రెండు మూడు రోజులు ట్రాక్టర్లతో క్యూలైన్లలో పడిగాపులు కాయాల్సి వస్తోంది. గత రెండు రోజుల క్రితం కురిసిన అకాల



వర్షానికి తడిసిన ధాన్యాన్ని చూసి రైతన్నలు కన్నీరుమున్నీరయ్యారు.

**తరుగు పేరుతో బహిరంగ దోపిడీ**

కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు ఎర్రటి ఎండలో,వడగండ్ల వానలో బిక్కు బిక్కుమంటూ రైతన్న పడిగాపులు కాస్తుంటే, కొనుగోలు కేంద్రాల్లో మాత్రం బస్తాకు 2 కిలోలు, క్వింటాలుకు 5 కిలోలు 'తరుగు' పేరుతో కోత విధిస్తున్నారు. ఇది రైతన్నను నట్టేట ముంచడమే. పంట అమ్మకానికి వచ్చిన రైతులకు తాగేందుకు కనీసం మంచినీటి వసతి కూడా కొన్ని కేంద్రాల్లో లేకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

**కొనుగోలు పూర్తయినా ఖాతాల్లో జమ కాని సొమ్ము**

అప్పులు చేసి పంట పండించిన రైతు, పంట అమ్మగానే అప్పులు తీర్చుకోవచ్చనే ధైర్యంతో ఉంటాడు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన పంటకు సకాలంలో సొమ్ము చెల్లించకపోవడంతో ఆ ధైర్యం అప్పుల వాళ్ల ముందు భయంగా మారుతోంది. పంట కొన్న రెండు రోజుల్లోనే బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తామని ప్రభుత్వం చెప్పినా, నెలలు గడిచినా సొమ్ము జమ కావడం లేదు.

**నకిలీ విత్తనాల దందా**

రాష్ట్రంలో ఇప్పటికే రాబోయే పంటలకు, ముఖ్యంగా పత్తి విత్తనాల విక్రయం జోరుగా సాగుతోంది. ఈ సమయంలో కొన్ని కంపెనీలు అమాయక రైతులను లక్ష్యంగా చేసుకొని నకిలీ విత్తనాలు అమ్ముతూ మోసం చేస్తున్నాయి. వేల రూపాయలు పెట్టి కొన్న విత్తనాలు మొలకెత్తకపోవడంతో గుండె చెరువై మళ్లీ దుక్కి దున్ని రెండోసారి విత్తనాలు వేసుకోవాల్సి వస్తోంది. దీంతో దుక్కి దున్నిన కూలీ అదనపు భారం అవుతోంది. ఒకవేళ మొలకెత్తినా పంట సరిగా రాక పెట్టుబడి మొత్తం నేలపాలవుతోంది.

**రైతు భరోసా మాటల్లో సంపూర్ణం అమల్లో అరకొర**

విత్తనాలు ఎరువులు పురుగుమందుల కొనుగోలుకు అప్పు చేయకుండా రైతు భరోసా సొమ్ము ఆసరా అవుతుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఎకరానికి ₹7500 ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ₹6000 కే పరిమితం చేసి రైతన్నను మోసం చేసింది. రైతులందరికీ పూర్తిస్థాయిలో అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా, క్షేత్రస్థాయిలో అమలు అరకొరగానే ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది మొదటి విడత మాత్రమే పూర్తిస్థాయిలో అందింది. 2024 వర్షాకాలం సీజన్‌లో రైతు భరోసాను పూర్తిగా ఎగ్గొట్టింది. 2025లో కేవలం మూడు ఎకరాలకే పరిమితం చేసింది. డిసెంబర్‌లో రావాల్సిన సొమ్ము మార్చి-ఏప్రిల్ నెల వచ్చినా విడుదల కాకపోవడం రైతులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోంది. రైతన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి 'ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడినట్టు చరిత్రలో లేదు' అన్న నానుడిని గుర్తుంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి. రాష్ట్రవ్యాప్తంగా వెంటనే అన్ని గ్రామాల్లో ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేయాలి. తరుగు పేరుతో జరుగుతున్న అవినీతిని అరికట్టి, కొనుగోలు కేంద్రాల్లో పర్యవేక్షణ పటిష్టం చేయాలి.కొనుగోలు చేసిన పంటకు 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేయాలి.నకిలీ విత్తనాలకు పూర్తిగా అడ్డుకట్ట వేసి, అక్రమ విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. రైతు భరోసా నిధులను జాప్యం లేకుండా, అర్హులైన రైతులందరికీ విడుదల చేయాలి ప్రజల కడుపు నింపే రైతన్నను ఆదుకోవడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత.



మునుకుంట్ల మనోహర్
9059811878

# గురుకుల విద్యార్థుల బాధ్యత

గురుకుల విద్యార్థుల విద్యాభివృద్ధికి గాను ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తుంది. విద్యార్థులు ఉపయోగించుకోవడం లేదు. హాజరు శాతం అతి తక్కువగా ఉంటుంది. పండగలు. ఫంక్షన్స్. ఇతర కారణాలతో ఇంటికి వెళ్లి నెలలకొద్ది రావడం లేదు. క్రమశిక్షణ వ్యక్తిగత శుభ్రత మర్యాద నైతిక విలువలు ఏమాత్రం తెలియడం లేదు. పేరెంట్స్ కమిటీ మీటింగ్ ప్రతినెల నిర్వహించాలి. హెయిర్ కటింగ్ బాగుండాలి. ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు గురుకులంలో సమయపాలన పాటించాలి. విద్యార్థి విద్యాసంస్థలకు ఇంటికి వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు విద్యార్థి తల్లిదండ్రుల సంతకం. హౌస్ మాస్టర్. విద్యార్థి సంతకం తప్పనిసరిగా ఉండాలి. ప్రతి పాఠంలో ప్రతి నెల మినీ టెస్టులు రాయాలి. గురుకులాలలో కూడా సెమిస్టర్ విధానం అమలు చేయాలి. గురుకులాలలో మౌలిక వసతులు మంచినీరు. మరుగుదొడ్లు. స్నానపు గదులు. డైనింగ్ హాల్. మీటింగ్ హాల్. వంటగది. తరగతి గది. గ్రంథాలయం. సైన్స్ ల్యాబ్. స్టాఫ్ రూమ్. వాహన పార్కింగ్. టీచింగ్ నాన్ టీచింగ్. వాచ్ మెన్. అటెండర్. వంట చేసే సిబ్బంది. తప్పనిసరిగా ఉండాలి. విద్యార్థులు ఫెయిల్ కాకుండా ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభం నుండి చివరి వరకు కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలి. లెక్చరర్స్ మరియు టీచర్స్ పాఠాలు చెప్పించుకోవాలి. విజ్ఞానాన్ని సంపాదించుకోవాలి. విద్యార్థులు ఫెయిల్ అయితే విద్యార్థులదే వారిదే బాధ్యత. కానీ టీచింగ్ సిబ్బందిపై భారం మోపకూడదు. ప్రతిరోజు ప్రతి పీరియడ్ పాఠాలు బోధించే విధంగా విద్యార్థులు టీచింగ్ సిబ్బంది యొక్క విద్య విజ్ఞాన సేవలను వినియోగించుకోవాలి. పరిపాలన సౌలభ్యం కోసం ప్రతి గురుకులంలో వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రిన్సిపాల్. వైస్ ప్రిన్సిపాల్. సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ పోస్టులను తప్పక అధికారికంగా నిర్ణయించాలి. అదనపు విద్యా అర్హత డాక్టరేట్ పట్టా పొందిన లెక్చరర్స్, టీచర్స్ కు ఆయా జిల్లాలలో ఉన్న వివిధ గురుకులాలలో పర్యవేక్షణ అధికారులుగా బాధ్యతలు అప్పగించాలి. వికలాంగులైన లెక్చరర్స్ మరియు టీచర్స్ కు సమయపాలన హాజరు నుండి మినహాయింపు ఇవ్వాలి. నైట్ స్టడీ డ్యూటీలు వికలాంగులు చేయడం ఇబ్బందికరంగా ఉంటుంది వికలాంగులకు ఈ డ్యూటీ నుండి మినహాయింపు ఇవ్వాలి. టీచింగ్ డైరీ రాయడం కూడా సహాయకులు లేనిదే రాయలేరు కనుక వికలాంగులకు మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకుల విద్యాసంస్థలకు విజ్ఞప్తి. ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం 2026 జూన్ 12 నుండి గురుకులాలలో నూతన విద్యాసంస్కరణలో భాగంగా నూతన పరిపాలన సంస్కరణలు ప్రవేశపెట్టాలి.

కదురు. శ్రీనివాస్
వరంగల్



# జాతీయం-అంతర్జాతీయం



## లడఖ్‌లో 5 కొత్త జిల్లాల ఏర్పాటుకు ఆమోదించిన ఎల్జీ



**శ్రీనగర్, ఏప్రిల్ 27 (వుదయం) :** లడఖ్ కేంద్రపాలిత ప్రాంతంలో ఐదు కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఒక కీలక పరిపాలనా నిర్ణయంలో భాగంగా లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా సోమవారం ఆమోదించారు. దీనితో ఈ శీతల ఎడారి ప్రాంతంలో జిల్లాల సంఖ్య ఏడుకు చేరనుంది.

లడఖ్‌లో ఐదు కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను నేను ఆమోదించాను. తద్వారా లడఖ్ ప్రజల ఆకాంక్షలను, వారి చిరకాల డిమాండ్‌ను నెరవేర్చాను, అని సక్సేనా ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా చేసిన ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు.

ఈ ఐదు కొత్త జిల్లాలు నుబ్రా, షామ్, చాంగ్‌థాంగ్, జాన్స్కర్, ద్రాస్. లడఖ్‌లో గతంలో కేవలం రెండు జిల్లాలు మాత్రమే ఉండేవి. బౌద్ధులు ఆధిపత్యం వహించే లేహ్, ముస్లింలు ఆధిపత్యం వహించే కార్గిల్ జిల్లా. చైనా, పాకిస్తాన్‌లతో సరిహద్దును పంచుకునే లడఖ్, 86,904 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని కలిగి ఉంది. అలాగే, 2011 జనాభా లెక్కల ప్రకారం, లడఖ్ జనాభా 2.74 లక్షలు. ఐదు కొత్త జిల్లాల ఏర్పాటుతో, లడఖ్‌లో ఇప్పుడు మొత్తం ఏడు జిల్లాలు ఉంటాయి.

అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన లడఖ్ అన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనికతకు అనుగుణంగా ఈ అభివృద్ధి ఉంది, అని సక్సేనా అన్నారు.

హోం మంత్రి అమిత్ షా నాయకత్వంలో, 2024 ఆగస్టులోనే హోం మంత్రిత్వ శాఖ ఆమోదించిన ఈ పరివర్తనాత్మక నిర్ణయం, క్షేత్రస్థాయి పాలనను బలోపేతం చేస్తుందని, పరిపాలనను వికేంద్రీకరిస్తుందని, లడఖ్ ప్రజలకు, ముఖ్యంగా మారుమూల, సుదూర ప్రాంతాల వారికి ప్రజా సేవలను వేగంగా అందించేలా చూస్తుందని ఆయన అన్నారు.

కొత్త జిల్లాల ఏర్పాటు, పాలనను పౌరులకు మరింత చేరువ చేయడమే కాకుండా, అభివృద్ధి, ఉపాధి, వ్యవస్థాపకతకు కొత్త మార్గాలను సృష్టిస్తుంది, అని సక్సేనా అన్నారు.

మనమంతా కలిసి ఒక ఉజ్వలమైన, బలమైన, సుసంపన్నమైన భవిష్యత్తు వైపు పయనిస్తున్నందున, ఈ చారిత్రాత్మక నిర్ణయం వల్ల లడఖ్‌లోని ప్రతి పౌరుడు ప్రయోజనం పొందేలా చూస్తానని నా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాను, అని ఆయన పేర్కొన్నారు.

ఈ శీతల ఎడారిలోని మారుమూల, సరిహద్దు ప్రాంతాలకు సాధికారత కల్పించేందుకు, మరిన్ని జిల్లాలను ఏర్పాటు చేయాలని లడఖ్ ప్రజలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు.

## 5 హామీలతో ప్రధాని ప్రచారం ముగింపు



**కోల్‌కత, ఏప్రిల్ 27 (వుదయం) :** పశ్చిమ బెంగాల్‌లో రెండో దశ పోలింగ్‌కు ముందు, సోమవారం బారక్‌పూర్‌లో జరిగిన 'విజయ సంకల్ప' ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ, మే 4న భారతీయ జనతా పార్టీ (బిజెపి) విజయం సాధిస్తుందనే ధీమా వ్యక్తం చేశారు.

సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, తన జీవితంలోనూ, తన ఆధ్యాత్మిక ప్రయాణంలోనూ బెంగాల్ ఒక కీలక పాత్ర పోషించిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. బెంగాల్ పట్ల నాకు ఉన్న అనుబంధం, శక్తి స్వరూపిణి పట్ల ఉన్న భక్తితో సమానం. నా వ్యక్తిగత ఆధ్యాత్మిక ప్రయాణానికి ఇది ఒక శక్తి కేంద్రంగా నిలిచింది. బెంగాల్‌కు చెందిన మహనీయులు, అలాగే ప్రజలు, అంటే 'జనతా జనార్దనుల అపారమైన ప్రేమ దీనికి స్ఫూర్తినిచ్చాయి. ఈ బెంగాల్ గడ్డపై నాకు కలిగిన అనుభవాలను, ఒక గొప్ప ఆశీర్వాదంగా నేను భావిస్తాను, అని ప్రధాని మోడీ అన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో బారక్‌పూర్ ర్యాలీనే తన చివరి బహిరంగ సభగా పేర్కొంటూ, ఆయన ఎన్నికల ఫలితాలపై పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో ఇదే నా చివరి ర్యాలీ. పశ్చిమ బెంగాల్‌లో నేను ఎక్కడికి వెళ్ళినా, ప్రజల మనోభావాలను ప్రత్యక్షంగా గమనించాను. మే 4న ఫలితాలు వెలువడిన తర్వాత, బీజేపీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు నేను మళ్ళీ ఇక్కడికి రావాల్సి ఉంటుందనే పూర్తి నమ్మకంతో నేను తిరిగి వెళ్తున్నాను, అని ఆయన అన్నారు.

మే 4 తర్వాత, ఉద్యోగాలు, కంటెంట్ సృష్టి ప్రయోగశాలల కల్పనకు ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. ఆయన ఇచ్చిన ఐదు ప్రధాన హామీలు

1. బెంగాల్‌లో ప్రభుత్వ నియామకాలు షెడ్యూల్ ప్రకారం ప్రకటించడం జరుగుతుంది, నియామకాలు పారదర్శకంగా నిర్వహిస్తాం, ఉద్యోగ మేళాలలో యువతకు నియామక పత్రాలు అందజేయడం జరుగుతుంది.
2. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు త్వరితగతిన భర్తీ చేస్తాం. ప్రభుత్వ ఉద్యోగులు టీఎంసీ భయం నుంచి విముక్తి పొందుతారు. ప్రభుత్వ ఉద్యోగులు 7వ వేతన సంఘం పూర్తి ప్రయోజనాలను పొందుతారు.
3. సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ విస్తరణ. బెంగాల్‌లోని పాఠశాలలు, కళాశాలలలో కంటెంట్ క్రియేటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాం.
4. గ్రామాలలో 125 రోజుల ఉపాధికి హామీ కల్పన. గ్రామాలలో ఉపాధిని కల్పించేందుకు, ఇక్కడ బీజేపీ ప్రభుత్వం వివిజి రామ్ చట్టాన్ని అమలు చేస్తుంది. అదనంగా, పిఎం విశ్వకర్మ పథకం, పిఎం సంపద పథకం ఇక్కడ పూర్తిగా అమలు చేస్తారు.
5. నగరాల్లోని వీధి వ్యాపారులు పిఎం స్వనిధి పథకం పూర్తి ప్రయోజనాలను పొందుతారు. బ్యాంకుల నుండి వారికి సహాయం అందించడం జరుగుతుంది.

**ప్రధాని మోడీ ఏమన్నారు**

ప్రజలతో తనకున్న భావోద్వేగ అనుబంధం గురించి కూడా ప్రధాని మాట్లాడారు. బెంగాల్‌లో జరిగిన ర్యాలీలు, రోడ్‌షోల సందర్భంగా నాకు అందిన హృదయపూర్వక సందేశాలు, చిత్రపటాలను నేను ఎప్పటికీ మర్చిపోలేను. కార్యక్రమాలు ముగిశాక, రాత్రిపూట నేను కొంత సమయం తీసుకుని, చిత్రకారులు వ్యక్తం చేసిన భావోద్వేగాలను గురించి ఆలోచిస్తూ, ప్రతి చిత్రపటాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తాను. నేను మీ సందేశాలు, లేఖలను కూడా చదువుతాను. కొన్నింటిలో మీ బాధ నాకు కనిపిస్తుంది. మరికొన్నింటిలో మీ ఆశీస్సులు నాకు అనిపిస్తాయి. ఆ తర్వాత, నా స్పందనలను ఆలోచనాత్మకంగా నమోదు చేసుకునేలా చూసుకుంటాను, అని ప్రధాని మోడీ అన్నారు.

తన దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని వివరిస్తూ, తాను నిరంతరం సంస్థాగత, ఎన్నికల బాధ్యతలలో నిమగ్నమై ఉన్నానని ఆయన అన్నారు. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా నేను దేశంలోని ప్రతి మూలకూ పర్యటిస్తున్నాను. రాజకీయాల్లోకి ప్రవేశించి బీజేపీలో చేరిన తర్వాత, ఎన్నికల విధులతో సహా పార్టీ నాకు అప్పగించిన బాధ్యతలన్నింటినీ నిర్వర్తిస్తూ ఒక పార్టీ కార్యకర్తగా పనిచేశాను. నేను పగలు, రాత్రి అని చూడను, వాతావరణాన్ని కూడా పట్టించుకోను. నేను ముందుకు సాగుతూనే ఉంటాను. నా ఇంటిని విడిచిపెట్టినప్పటి నుంచి, మీ అందరి మధ్య నాకు సౌకర్యం, శాంతి లభించాయి, మీరే నా కుటుంబం, అని ఆయన అన్నారు.

ఆదివారం, ప్రధాని మోడీ ఉత్తర కోల్‌కతాలో తన రోడ్‌షోను ప్రారంభించే ముందు, 300 ఏళ్లకు పైగా పురాతనమైన చారిత్రాత్మక తంతానియా కాళిబారి ఆలయంలో కాళీమాత ఆశీర్వాదం తీసుకున్నారు. కోల్‌కతాలోని అత్యంత పురాతనమైన, పూజనీయమైన కాళీ దేవాలయాలలో ఒకటైన తంతానియా కాళిబారి, 1703లో స్థాపించారు. దీని 300 ఏళ్ల చరిత్ర, నగరం అధికారికంగా అభివృద్ధి చెందక ముందే ఉంది. అక్కడ కాళీమాతను మా సిద్ధేశ్వరిగా పూజించేవారు. అక్కడి అధిష్ఠాన దేవతను జాగృత్ గా పరిగణించేవారు. రామకృష్ణ పరమహంస తరచుగా ఈ ఆలయాన్ని సందర్శించి, మా సిద్ధేశ్వరిని స్తోత్రాలతో కీర్తించేవారని చెబుతారు.

అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ పోలింగ్ గురువారం నాడు ముగిసింది. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో 91.78 శాతంతో గణనీయంగా అధిక ఓటింగ్ శాతం నమోదైంది. రెండవ దశ పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుండగా, ఓట్ల లెక్కింపు మే 4న నిర్వహిస్తారు.

## అంతర్‌రాష్ట్ర ఎల్ ఇటి ముఠా దర్యాప్తును స్వీకరించిన ఎన్ఐఏ

### జమ్మూలో ఐదుగురు ఉగ్రవాదులు అరెస్టు



**జమ్ము, ఏప్రిల్ 27 (వుదయం) :** అంతర్ రాష్ట్ర లష్కర్‌ఎతయ్యిబా ఉగ్రవాద ముఠాను వెలికితీసిన ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారణ చేపట్టిందని, ఇద్దరు పాకిస్తానీ జాతీయులతో సహా అరెస్టు చేసిన ఐదుగురు ఉగ్రవాదులను సోమవారం విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకుందని అధికారులు తెలిపారు. ఏప్రిల్ 7న జమ్మూ కాశ్మీర్ పోలీసులు తమ ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లలో సాధించిన కీలక పురోగతికి సంబంధించిన కేసు ఇది. ఆ రోజు ఐదుగురు లష్కర్‌ఎతయ్యిబా (ఎల్ఇటి) కార్యకర్తలను అరెస్టు చేశారు.

అరెస్టు అయిన వారిలో 16 ఏళ్లుగా పరారీలో ఉన్న అబ్దుల్లా అలియాస్ అబూ హురైరా కూడా ఉన్నాడని, అతను కేంద్రపాలిత ప్రాంతం వెలుపల స్థావరాలను ఏర్పాటు చేసుకున్నాడని భావిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెట్‌వర్క్‌ను, దాని సంబంధాలను గుర్తించేందుకు తదుపరి విచారణ కొనసాగుతోందని వారు పేర్కొన్నారు.

జమ్మూ కాశ్మీర్ పోలీసులు, కేంద్ర ఏజెన్సీలు పాలుపంచుకున్న ఈ భారీ ఆపరేషన్‌లో అబ్దుల్లాతో పాటు, మరో పాకిస్తానీ ఉగ్రవాది ఉస్మాన్ అలియాస్ ఖుబైబ్, ముగ్గురు శ్రీనగర్ వాసులైన మహమ్మద్ నకీబ్ భట్, ఆదిల్ రషీద్, గులాం మహమ్మద్ మీర్ అలియాస్ మామా కూడా అరెస్టు అయ్యారు.

ఉగ్రవాదులకు రవాణా, ఆర్థిక సహాయాన్ని అందించడంలో ప్రమేయం ఉన్న, లోతుగా పాతుకుపోయిన ఒక ఎల్ ఇటి నెట్‌వర్క్‌ను ఈ దర్యాప్తు వెలికితీసింది. తదుపరి దర్యాప్తు నిమిత్తం ఈ కేసు బాధ్యతలను స్వీకరించిన ఏజెన్సీ, అరెస్టు చేసిన ఉగ్రవాదులను సోమవారం నాడు జమ్మూలోని ప్రత్యేక ఎన్ ఐఏ కోర్టు ఎదుట హాజరుపరిచిందని అధికారులు తెలిపారు. నిందితులైన ఆ ఐదుగురు ఉగ్రవాదులను ఏజెన్సీ కస్టడీకి అప్పగిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసిందని అధికారులు పేర్కొన్నారు. ఇద్దరు పాకిస్థాన్ జాతీయులకు రెండు రోజుల కస్టడీని మంజూరు చేయగా, ముగ్గురు స్థానిక ఉగ్రవాదులను 15 రోజుల కస్టడీకి పంపారు.

## ఎల్ఇటి అధినేత సన్నిహితుడు అఫ్రిది హతం



**వుదయం డెస్క్, ఏప్రిల్ 27 :** పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలో, లష్కర్‌ఎతయ్యిబా అధినేత హాఫీజ్ సయీద్‌కు అత్యంత సన్నిహితుడైన షేక్ యూసుఫ్ అఫ్రిదీని గుర్తుతెలియని గన్‌మెన్ కాల్చి చంపారు. ఇది స్పష్టంగా ఒక లక్ష్యిత హత్యగా కనిపిస్తోంది. నిషేధిత సంస్థ అయిన లష్కర్‌ఎతయ్యిబాకు చెందిన కీలక ఉగ్రవాదులపై ఇటువంటి దాడులు ఈ మధ్యకాలంలో పెరిగాయి.

**అతన్ని ఎలా చంపారు?**

ఎలాంటి హెచ్చరిక లేకుండా అఫ్రిదీని కాల్చి చంపినట్లు నివేదికలు తెలిపాయి. దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. అఫ్రిదీకి తప్పించుకోవడానికి గానీ, ఆశ్రయం కోసం పరుగెత్తడానికి గానీ అవకాశం లభించలేదు. స్థానిక నివాసితులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు, కానీ అప్పటికే దుండగులు అక్కడి నుంచి పారిపోయారు. వారు ఆ కఠినమైన భూభాగంలోకి అదృశ్యమయ్యారు.

**షేక్ యూసుఫ్ అఫ్రిదీ ఎవరు?**

అఫ్రిదీ లష్కర్‌ఎతయ్యిబాకు చెందిన ఒక అగ్రశ్రేణి కమాండర్ అని నివేదికలు చెప్తున్నాయి. పాకిస్తాన్‌ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు ప్రాంతాలలో ఆ ఉగ్రవాద సంస్థకు సంబంధించిన కార్యకలాపాలను, లాజిస్టిక్స్‌ను సమన్వయం చేసే కీలక వ్యక్తి అతనేనని సమాచారం.

అఫ్రిదీ చాలా కాలంగా ఉగ్రవాద కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నాడని, లష్కర్‌ఎతయ్యిబా సంస్థాగత నిర్మాణంలో అతన్ని ఒక కేంద్ర వ్యక్తిగా పరిగణిస్తున్నారని భద్రతా వర్గాలు తెలిపాయి. హాఫీజ్ సయీద్‌తో అతనికి ఉన్న సన్నిహిత సంబంధం కారణంగా, ఇటీవలి నెలల్లో ఒత్తిడిని ఎదుర్కొంటున్న కమాండర్ల బృందంలో అతను కూడా చేరాడు. తన కేడర్ల కదలికలకు, వారికి మద్దతు సమకూర్చడానికి అతడు కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ఆ గ్రూపు కార్యాచరణ ప్రణాళిక వెనుక అతనే ఉన్నాడని నివేదికలు చెబుతున్నాయి. అతని హత్య ఆ ప్రాంతంలో ఆ గ్రూపు కార్యాచరణ లంకెలో అంతరాయాలకు దారితీసే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి.

భారత్‌పై దాడులకు ప్రణాళికలు సిద్ధం చేయడంలో అతను కీలక పాత్ర పోషించాడని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. అతను పాకిస్థాన్‌లోని యువతను జిహాద్ కోసం నియమించి, వారిలో తీవ్రవాద భావజాలాన్ని నింపడమే కాకుండా, వారికి శిక్షణ ఇచ్చి, దాడులు చేయడానికి జమ్మూ కాశ్మీర్‌కు పంపాడు. ఐసిస్ తరపున పోరాడేవారిని నియమించడంలో కూడా అతను చురుకుగా ఉన్నట్లు సమాచారం.

**పెరిగిన లక్ష్యిత దాడులు**

ఇటీవలి కాలంలో, ముఖ్యంగా ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లో, గుర్తుతెలియని దుండగులు పాకిస్తాన్‌కు చెందిన అత్యంత ప్రమాదకరమైన, అగ్రశ్రేణి ఉగ్రవాదులను హతమారుస్తున్నారు. గత సంవత్సర కాలంగా ఈ ప్రాంతంలో హింస పెరిగింది, ఉగ్రవాదులు, భద్రతా సిబ్బందిని, ఇద్దరినీ తరచుగా లక్ష్యంగా చేసుకుంటున్నారు.

అఫ్రిదీ విషయంలో, దాడి జరిగిన తీరు గమనిస్తే, అది పథకం ప్రకారం జరిగిన హత్య అనే అనుమానాలను రేకెత్తించింది. అయితే, ఈ హత్యకు ఏ బృందమూ బాధ్యత వహించలేదు.

అఫ్రిదీ హత్య ఒక సరళిని అనుసరించే జరిగిందని పాకిస్థాన్‌లోని భద్రతా వర్గాలు పేర్కొన్నాయి. 2025 ఫిబ్రవరిలో, లష్కర్‌ఎతయ్యిబా రాజకీయ విభాగానికి అధిపతిగా ఉండి, సయీద్ బావ అయిన మౌలానా కాషిఫ్ అలీ, ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలోని స్వాబిలో ఉన్న తన నివాసంలో గుర్తుతెలియని దుండగుల చేతిలో హత్యకు గురయ్యారు. ఆ దుండగులు పారిపోయారు. ఇప్పటికీ వారి జాడ తెలియరాలేదు.

## బంగ్లాదేశ్‌కు భారత హైకమిషనర్‌గా మాజీ కేంద్రమంత్రి దినేశ్ త్రివేది

**వుదయం డెస్క్, ఏప్రిల్ 27 :**



భాజపా నేత, కేంద్ర మాజీ మంత్రి దినేశ్ త్రివేది బంగ్లాదేశ్‌కు భారత తదుపరి హైకమిషనర్‌గా నియమితులయ్యారు. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. త్వరలోనే ఆయన ఈ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని తెలిపింది. యూరోపియన్ యూనియన్‌కు భారత రాయబారిగా బ్రస్సెల్స్‌కు వెళ్లనున్న ప్రణయ్ వర్మ స్థానంలో త్రివేది నియమితులయ్యారు. ఇటీవల బంగ్లాదేశ్‌తో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించడానికి కృషి చేస్తున్న తరుణంలో ఈ నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది.

త్రివేది 1980-1990 వరకు కాంగ్రెస్‌లో పని చేశారు. ఆ తర్వాత 1990లో జనతా దళ్‌లో చేరి 1998 వరకు ఆ పార్టీలో ఉన్నారు. 1998-2021 వరకు ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్‌లో ఉన్నారు. అనంతరం మార్చి 2021లో భాజపాలో చేరారు. 2009 2011 వరకు యూపీఏ ప్రభుత్వంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రిగా సేవలందించారు. 2009-2019 వరకు లోక్‌సభ సభ్యుడిగా.. పలుమార్లు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. 2011-2012 మధ్య కేంద్ర రైల్వే మంత్రిగా ఉన్నారు.

## యూఏఈకి ఇజ్రాయెల్ ఐరన్‌డోమ్!



**వుదయం డెస్క్, ఏప్రిల్ 27 :** పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు రగులుతున్న వేళ యూఏఈని అనూహ్యంగా ఓ మిత్ర దేశం ఆదుకొంది. అదే ఇజ్రాయెల్. యుద్ధం ప్రారంభమైన తొలినాళ్లలో ఇరాన్ క్షిపణులు, డ్రోన్లను యూఏఈ తన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో అడ్డుకొంది. కానీ, కొన్ని ఇరాన్ ఆయుధాలు కీలక మౌలిక వసతులపై దాడులు చేయడంతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మిత్రదేశాల సాయం కోరింది. దీంతో ఇజ్రాయెల్ ముందుకొచ్చి దానికి సాయం చేసినట్లు అమెరికా పత్రిక సంచలన కథనం ప్రచురించింది. ఇజ్రాయెల్ తన ఐరన్‌డోమ్ వ్యవస్థను యూఏఈకి పంపించడంతోపాటు.. దానిని ఆపరేట్ చేసి రాకెట్లు, డ్రోన్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు తమ దళాలను కూడా అక్కడికి తరలించింది.

నెతన్యాహుకు ఫోన్ చేసిన యూఏఈ అధ్యక్షుడు ఇరాన్ దాడుల తీవ్రత పెరగడంతో యూఏఈ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జయేద్ నుంచి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు ఫోన్‌కాల్ వెళ్లింది. ఆ తర్వాతే ఐరన్ డోమ్ వ్యవస్థను యూఏఈకి తరలించాలని ఇజ్రాయెల్ ప్రధాని నుంచి ఐడీఎఫ్ దళాలకు ఆదేశాలు వెళ్లాయి. దీంతో ఇరాన్ దాడులకు ప్రధాన టార్గెట్‌గా మారిన అబుదాబికి ఊరట లభించింది. దీంతో డజన్ల కొద్దీ ఇరాన్ క్షిపణులను యూఏఈ ఈ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థతో అడ్డుకొంది. ఇరాన్ ఈ యుద్ధ సమయంలో మొత్తం ఆ దేశంపై 550 బాలిస్టిక్ క్షిపణులు, 2,200 డ్రోన్లు ప్రయోగించినట్లు అబుదాబి రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది.

ఈ చర్యతో ఇజ్రాయెల్‌యూఏఈ మిత్రత్వం మరింత పెరిగినట్లు అమెరికా మీడియా సంస్థ వెల్లడించింది. ఇప్పటివరకు ఇజ్రాయెల్ దేశం బయట తన సొంత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను మోహరించింది యూఏఈలోనే. అయితే అమెరికా కూడా తన సొంత ఐరన్ డోమ్‌ను వాడుతోంది.

## పద్మ 2027 నామినేషన్లకు ఆఖరు తేదీ జూలై 31

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (వుదయం) :** 2027 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించబోయే పద్మ పురస్కారాలు 2027 కోసం నామినేషన్లు/సిఫార్సుల ప్రక్రియ 2026 మార్చి 15న ప్రారంభమైంది. పద్మ పురస్కారాలకు నామినేషన్ల కోసం చివరి తేదీ 2026 జూలై 31. పద్మ పురస్కారాల కోసం నామినేషన్లు/సిఫార్సులను రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ (https://awards.gov.in) ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరిస్తారు. పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ పేరిట అందించే పురస్కారాలు దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాల్లో ముఖ్యమైనవి. 1954లో నెలకొల్పిన ఈ పురస్కారాలను ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తారు. విశిష్టమైన కృషిని గుర్తించడం ఈ పురస్కారం లక్ష్యం. కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, విజ్ఞాన శాస్త్రాలు, ఇంజినీరింగ్, ప్రజా వ్యవహారాలు, ప్రజాసేవ, వాణిజ్యం పరిశ్రమల వంటి రంగాల్లో విశిష్టమైన, అసాధారణమైన విజయాలు సాధించిన వారికి ఈ పురస్కారాలను అందిస్తారు. జాతి, వృత్తి, పదవి లేదా లింగ భేదం లేకుండా పౌరులంతా ఈ పురస్కారాలకు అర్హులే. అయితే డాక్టర్లు, శాస్త్రవేత్తలు మినహా.. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వారు, ప్రభుత్వ ఉద్యోగులు పద్మ పురస్కారాలకు అర్హులు కాదు.

పద్మ పురస్కారాలను 'ప్రజాపద్మాలు'గా నిలిపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందువల్ల స్వీయ నామినేషన్లు సహా ప్రజలంతా నామినేషన్లు/సిఫార్సులు చేయాల్సిందిగా ప్రభుత్వం కోరుతోంది. మహిళలు, సమాజంలోని బలహీన వర్గాలు, ఎస్సీ ఎస్టీలు, దివ్యాంగులు, నిస్వార్థ సామాజిక సేవలందిస్తున్న వారిలో.. గుర్తింపునకు అర్హులైన ప్రతిభావంతులను, వారి ఉన్నతినీ విజయాలనూ గుర్తించేందుకు సమష్టి కృషి ఆవశ్యకం. వారి కృషిని వివరించేలా కథన రూప వివరణ (గరిష్టంగా 800 పదాలు)తోపాటు.. పైన పేర్కొన్న పోర్టల్‌లో ఉన్న ఫార్మాట్‌లో నిర్దేశించిన విధంగా సంబంధిత వివరాలన్నీ నామినేషన్లు/సిఫార్సులలో ఉండాలి. సిఫార్సు చేసిన వ్యక్తి తన సంబంధిత రంగం/విభాగంలో సాధించిన విశిష్టమైన, అసాధారణమైన విజయాలు/సేవలను అవి స్పష్టంగా వివరించాలి. ఈ విషయానికి సంబంధించిన వివరాలు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో (https://mha.gov.in) 'పురస్కారాలు, పతకాలు' శీర్షికలో, అలాగే పద్మ పురస్కారాల వెబ్‌సైట్ (https://padmaawards.gov.in)లో కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ పురస్కారాలకు సంబంధించిన శాసనాలు, నియమాలు.. వెబ్‌సైట్‌లోని https://padmaawards.gov.in/AboutAwards.aspx లింక్‌లో అందుబాటులో ఉన్నాయి.



పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ పేరిట అందించే పురస్కారాలు దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాల్లో ముఖ్యమైనవి. 1954లో నెలకొల్పిన ఈ పురస్కారాలను ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తారు. విశిష్టమైన కృషిని గుర్తించడం ఈ పురస్కారం లక్ష్యం. కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, విజ్ఞాన శాస్త్రాలు, ఇంజినీరింగ్, ప్రజా వ్యవహారాలు, ప్రజాసేవ, వాణిజ్యం - పరిశ్రమల వంటి రంగాల్లో విశిష్టమైన, అసాధారణమైన విజయాలు సాధించిన వారికి ఈ పురస్కారాలను అందిస్తారు.

## అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికలు బెంగాల్‌లో రూ.510 కోట్లకు పైగా జప్తు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (వుదయం) :** భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ విధాన సభలకు సాధారణ ఎన్నికలు, ఉప ఎన్నికల షెడ్యూలును 2026 మార్చి నెల 15న ప్రకటించింది. ఆదర్శ ప్రవర్తన నియమావళి (ఎమ్‌సీసీ)ను ఖచ్చితంగా పాటించేటట్లు చూడాల్సిందిగా రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కమిషన్ ఆదేశాలిచ్చింది.

ఎన్నికలు జరిగే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో పాటు వాటి సరిహద్దు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యనిర్వహణ అధికారులు (సీఈఓలు), డీజీపీలు, ఇతర సీనియర్ అధికారులతో, నేర నియంత్రణ సంస్థల ప్రధానాధికారులతో కమిషన్ అనేక సార్లు సమీక్షా సమావేశాలను నిర్వహించింది. ఎన్నికల సందర్భంగా హింస, బెదిరింపులు, ప్రలోభాల వంటివి చోటుచేసుకోకుండా చూడాల్సిందని వారిని ఆదేశించింది.

ఈ దిశగా, మొత్తం 2,728 కన్నా ఎక్కువ ఆకస్మిక తనిఖీ బృందాలను (ఎఫ్ఎస్‌టీస్) రంగంలోకి దించారు. ఫిర్యాదులను 100 నిమిషాల లోపల పరిష్కరించాలన్నదే ఈ చర్య వెనుక ఉన్న ఉద్దేశం. దీనికి అదనంగా, వేర్వేరు స్థానాల్లో ఆకస్మిక నాకాలను ఏర్పాటు చేశారు. 3,142 స్టాటిక్ సర్వేలెన్స్ టీములను (ఎస్ఎస్‌టీస్) కూడా మోహరించారు. దొంగసారా తయారీ, నిల్వ, పంపిణీకి వ్యతిరేకంగా ప్రత్యేక డ్రైవ్‌లను కూడా నిర్వహిస్తున్నారు. ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎస్ఎమ్ఎస్)ను 2026 ఫిబ్రవరి 26 నాటి నుంచి అమల్లోకి తీసుకువచ్చినప్పటి నుంచి 2026 ఏప్రిల్ 27 వరకు సమాచారాన్నివివరించింది. పశ్చిమ బెంగాల్‌లో దొంగచాటు ప్రలోభాల్లో ఉపయోగిస్తున్న వస్తువుల మొత్తం జప్తు రూ.510 కోట్ల కన్న ఎక్కువగా నమోదయ్యాయి. ఇది 2021లోని జీఈఎల్ఏ కాలంలో రాష్ట్రంలో నమోదైన స్వాధీన రాశి రూ.339 కోట్ల కన్న ఎక్కువగా ఉంది.








# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ ఉమ్మడి జిల్లాల వార్తలు

## పరిశుభ్రమైన నగరంగా ఖమ్మం ఆదర్శంగా నిలిచేలా చర్యలు

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**
**విస్తృతమైన రోడ్లు, 24 గంటల విద్యుత్, సరిపడా త్రాగునీరు**
**రోడ్లు, డ్రైనేజీ, కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**
**నగరంలోని 16వ డివిజన్ లో కలెక్టర్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**ఖమ్మం, వుదయం బ్యూరోఏప్రిల్ 27:** సౌకర్యవంతమైన రోడ్లులు, ప్రజలకు మెరుగైన జీవన వసతులతో పరిశుభ్ర మైన నగరంగా ఖమ్మం ఆదర్శంగా నిలిచే విధంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.సోమవారం ఖమ్మం నగర కార్పొరేషన్ 16వ డివిజన్ ధ్వంసలాపురం లో ఒక కోటి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన సిసిరోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని విస్తృత రహదారులు, సరిపడా తాగునీటి సరఫరా, 24 గంటల నిరంతర విద్యుత్ తో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పరిశుభ్రమైన నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని చెప్పారు. రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలు ఖమ్మాన్ని ఆదర్శంగా తీసుకునేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని, పేదలు, మధ్యతరగతి, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ అవసరమైన సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఖమ్మంకు పలు నేషనల్ హైవేలు అదుబాటులోకి వచ్చాయని, రింగ్ రోడ్ ఏర్పాటు కానుందని, నగరానికి ట్రాఫిక్ సమస్యలు త్వరలో పరిష్కార మవుతాయని పేర్కొన్నారు. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు ఉన్నారని, ప్రజల అభ్యర్థన మేరకు అభివృద్ధి పనులు మంజూరు చేస్తున్నారని వారి అమలు అధికారులుగా వేగవంతం చేస్తామని అన్నారు. నగరంలో రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మంత్రులు ఎవరినీ నొప్పించకుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డివిజన్ కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## కల్తీ లేని పెట్రోలు డీజిల్ వాహనదారులకు అందించడమే జైలు శాఖ ముఖ్య ఉద్దేశం

**సత్ ప్రవర్తన కలిగిన ఖైదీలతో పెట్రోల్ పంపుల నిర్వాహన.**
**రైతుల కోసం 24 గంటలపాటు అందుబాటులో పెట్రోల్ డీజిల్.**
**మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ డీజిల్ బంకు ప్రారంభం.**
**తెలంగాణ రాష్ట్ర జైలు శాఖ డీజీ సౌమ్యమిశ్రా.**





**ఖానాపురం, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి):** వాహనదారులకు ఎలాంటి కల్తీ లేకుండా మీటర్ రీడింగ్ లో తేడా లేకుండా వాహనదాలకు నాణ్యమైన పెట్రోల్ డీజిల్ అందించడమే జైలు శాఖ ముఖ్య ఉద్దేశం అని తెలంగాణ రాష్ట్ర డిజి జైలు శాఖ అధికారి సౌమ్య మిశ్రా తెలిపారు. మండల కేంద్రం శివారులోని మూలకుపడ్డ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ డీజిల్ బంకును జైలు శాఖ లీజుకు తీసుకొని ప్రభుత్వ ఆధ్వర్యంలో నాణ్యమైన పెట్రోల్ డీజిల్ ను వాహనదారులకు అందించాలనె లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర డిజి పోలీస్ శాఖ అధికారి సోమవారం అటహాసంగా పోలీస్ శాఖ జైలు శాఖ అధికారులు రైతులు వాహనదారుల సమక్షంలో ఘనంగా పెట్రోల్ డీజిల్ బంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా జైలు శాఖ డీజీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 32 పెట్రోల్ బంకులను జైలు శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించి ప్రజలకు వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్ డీజిల్ ను అందిస్తున్నామని తెలుపుతూ,జైలు శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ డీజిల్ బంకులకు వాహనదారుల నుంచి రైతుల నుంచి అనుయస్పందన వస్తున్నట్లు, జైల్లో సత్ ప్రవర్తన కలిగిన ఖైదీలచే పెట్రోల్ డీజిల్ బంకుల నిర్వహణ చేహిస్తున్నామని జైలు శాఖ డీజీ తెలిపారు. . ఈ కార్యక్రమంలో ఐపీఎస్ అంకిత్, ట్రైనీ ఐపీఎస్ మనీషా నెహార, జైల్లు శాఖ అధికారులు పోలీస్ శాఖ అధికారులు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, డివిజన్ ఆత్మ చైర్మన్ యద్ల బిక్షంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు యద్ల జగన్మోహన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, సర్పంచ్ కూస విమలలింగ మూర్తి, వాహనదారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**పిల్లల భద్రతకు ప్రాధాన్యం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ జిల్లాఏప్రిల్ 27. (వుదయం ప్రతినిధి):** ప్రజా పాలన ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న ఐదవ థీమ్ కార్యక్రమాలు సోమవారం వరంగల్‌లో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఐఎంఏ హాల్‌లో జరిగిన తొలి రోజు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం యువతపై తీవ్రమైన ప్రతికూలప్రభావంచూపుతోందని పేర్కొంటూ, యువత డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. బాలల సంరక్షణ గృహాలలోని పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించగా, వారికి ఆరోగ్యశ్రీ కార్డులు మరియు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని అలాగే ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ బాలల రక్షణకు కట్టుబడి ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డీఆర్ఓవిజయలక్ష్మి,డీడబ్ల్యుఓ రాజమణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డీసీడీఓ పుష్పలత, డీఎంహెచ్ఓ సాంబశివరావు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీవి శవ రాజకీయాలు..!

**– ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**
**ఆర్టీసీ కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**



**హనుమకొండ, ఏప్రిల్ 27 (వుదయంప్రతినిధి):** రాజకీయ ప్రయోజనాల కోసం మృతదేహాలతో రాజకీయం చేయడం బీజేపీ నాయకులకు అలవాటుగా మారిందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. సోమవారం రోజున హనుమకొండలోని డీసీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు. ఆర్టీసీ కార్మికులకు భరోసా, ఇటీవల మరణించిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఆర్టీసీ కార్మికుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పూర్తి చిత్తశుద్ధి ఉందని, సమస్య తలెత్తిన గంటల వ్యవధిలోనే ప్రభుత్వం స్పందించిందని గుర్తు చేశారు.బీజేపీ కేంద్ర మంత్రి హోదాలో ఉండి బండి సంజయ్ వంటి నాయకులు చిల్లర రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. శవ రాజకీయాలు, మత రాజకీయాలు తప్ప బీజేపీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. "రాష్ట్రంలో డబుల్ ఇంజన్ కాదు, ఉన్న ఇంజన్ కూడా పోయే రోజులు దగ్గరపడ్డాయి" ఆయన వ్యాఖ్యానించారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ పై గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, మామునూరు ఎయిర్‌పోర్ట్ అభివృద్ధిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.బీఆర్ఎస్ తీరుపై విమర్శ: గత పాలనలో ఆర్టీసీ ఆస్తులను అమ్ముకున్న బీఆర్ఎస్ నాయకులకు ఆర్టీసీ సమ్మె గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. గత 20 ఏళ్లుగా జిల్లాను వెనక్కి నెట్టిన నాయకులు ఇప్పుడు కపట వేషాలతో ముందుకు వస్తున్నారని హెచ్చరించారు. . ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

### – జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**• 179 వినతుల స్వీకరణ, అదనంగా రెండున్నర గంటల పాటు ప్రజలతో ముఖాముఖి**
**• ఉద్యోగులందరూ 'స్వీయ జనగణన'లో వివరాలు నమోదు చేసుకోవాలి**



**మహబూబాబాద్, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె అధికారులతో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై వచ్చే దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించాలని, తమ పరిధిలో లేని అంశాలను సంబంధిత విభాగాలకు సిఫారసు చేయాలని సూచించారు. ఈ రోజు నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 179 వినతులు వచ్చాయి. ధరణి సమస్యలు, భూ మార్పిడి, కొత్త రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు మరియు మౌలిక సదుపాయాల (రోడ్లు, డ్రైనేజీ) . ప్రజావాణి సమయం ముగిసినా, వేచి ఉన్న ప్రజల కోసం అదనంగా రెండున్నర గంటల పాటు కలెక్టర్ వినతులు స్వీకరించారు. గూగుల్ మీట్ ద్వారా మండల స్థాయి అధికారులతో మాట్లాడి పలు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కార మార్గాలను సూచించారు.
కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డీవో కృష్ణవేణి, జెడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్డీవో మధుసూదన రాజు, పర్యవేక్షకులు మదన్ గోపాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి



**అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**
**భూపాలపల్లి ఏప్రిల్ 27 (వుదయం విలేకరి)**
ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అనంతరం శాఖల వారీగా పెండింగ్ ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వచ్చే సోమవారం నాటికి పరిష్కరించాలని ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చి ప్రజలు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారని, పరిష్కారంలో జాప్యం వహించొద్దని తెలిపారు. ప్రతి అధికారి బాధ్యతగా దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ రోజు జరిగిన ప్రజావాణిలో ప్రజల నుండి 73 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి పిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**ములుగు జిల్లా.**
**– అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.**



**ములుగు , ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) :** ప్రజావాణి లో వచ్చిన పిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.
ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 59 దరఖాస్తు రాగా వాటిలో భూ సమస్యలు 09, ఇందిరమ్మ ఇండ్లు 10, పెన్షన్ 27, ఉపాధి కల్పన 02, ఇతర శాఖలకు సంబంధించినవి 11 ఫిర్యాదులు అందాయి .ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ చంద్రశేఖర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శిశు సంరక్షణ సంస్థల విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్లగొండజిల్లా,ఏప్రిల్27 (వుదయం ప్రతినిధి):** విద్యార్థులు బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు.
ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా "బాలల భద్రత & రక్షణ - మత్తు పదార్థాలకునోచెప్పండి" అనే అంశంపై ఈ నెల 27 నుండి మే 2 వరకు నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌స్లో ఆశ్రయం పొందుతున్న 18 సంవత్సరాల లోపు బాలబాలికలకు జనన ధృవీకరణ పత్రాలు, కుల ధృవీకరణ పత్రాలు, నివాస ధృవీకరణ పత్రాలు, హెల్త్ కార్డులు, ఆధార్ కార్డులు, సేవింగ్ బ్యాంక్ ఖాతా పుస్తకాలను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిశు సంరక్షణ సంస్థల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కె.గణేష్,జిల్లా కోఆర్డినేటర్ బి. మహేశ్, జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి



**హనుమకొండ, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) :**
ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి అందిన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలతో పాటు ట్రైనీ ఐఏఎస్ సాయి శివానీ, జిల్లా అదనపు కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు మున్సిపల్, రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌరసరఫరాలు, ఇతర శాఖలకు సంబంధించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 162 అర్జీలను అందజేశారు.
ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డిఆర్డిఓ మేన శ్రీను, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలిగితే కఠిన చర్యలు

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**– పెంబర్తి కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**
**– వేగవంతంగా ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియ**
**– అధికారులతో సమీక్షా సమావేశం, అలసత్వం వహిస్తే వేటు తప్పదని హెచ్చరిక**



**జనగామ, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) :** జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సహించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను హెచ్చరించారు. సోమవారం ఆయన పెంబర్తిలోని ఐకేపీ, ప్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించడంతో పాటు, మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.క్షేత్రస్థాయి పరిశీలన పెంబర్తి సందర్శన, పెంబర్తి కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వివరాలు, టార్పాలిన్ కవర్లు, గన్నీ బ్యాగుల లభ్యతను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. టోకెన్ పద్ధతి కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేందుకు ప్రవేశపెట్టిన 'మూడు దశల టోకెన్ విధానాన్ని' అధికారులు కచ్చితంగా అమలు చేయాలి. తేమ శాతం సరిగ్గా ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలి **అధికారులకు కఠిన ఆదేశాలు**
అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు,రవాణాలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని స్పష్టం చేశారు.నిరంతర పర్యవేక్షణ ఏఈఓ లు, సివిల్ సప్లై అధికారులు ప్రతి కేంద్రాన్ని నిరంతరం సందర్శిస్తూ కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలి. లారీల కొరత లేకుండా, కొనుగోలు చేసిన ధాన్యం అదే రోజు మిల్లులకు చేరేలా లారీలను సమకూర్చుకోవాలి. రవాణాలో జాప్యం జరగకుండా రవాణా శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలి. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోం, జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, సివిల్ సప్లై డి.ఎం. హతీరామ్, రవాణా అధికారి శ్రీనివాస్ గౌడ్, మార్కెటింగ్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి)**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా వ్యవసాయ రంగ అభివృద్ధికి రూపొందించిన ప్రచార పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయ ఉత్పాదకత పెంపు, సుస్థిర వ్యవసాయ విధానాల ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న "రైతు ముంగిట శాస్త్రవేత్తలు" కార్యక్రమం ఏప్రిల్ 27వ తేదీ నుంచి మే 24వ తేదీ వరకు జిల్లాలోని 23 మండలాల్లో నిర్వహించబడుతుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలు నేరుగా గ్రామాలకు వెళ్లి రైతులకు ఆధునిక మరియు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తారని చెప్పారు .ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు తక్కువ యూరియాను వాడి సాగు ఖర్చులను తగ్గించుకోవడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త భరత్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దివాకర టి.ఎస్.



**ఖమ్మం, వుదయం బ్యూరో ఏప్రిల్ 27:** ఖమ్మం జిల్లా కలెక్టర్ గా దివాకర టి.ఎస్. సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దివాకర టి.ఎస్. ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ పద్మశ్రీ, ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు,
కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**



**యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ 27 (వుదయం జిల్లా ప్రతినిధి):**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 57అర్జీలను స్వీకరించారు.
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 39, జిల్లా పంచాయతీ 5, చేనేత మరియు జౌళి 4, మున్సిపాలిటీ 2, శిశు సంక్షేమ 2, జిల్లా వ్యవసాయ 2, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, హౌసింగ్, సర్వే ల్యాండ్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు అమలుపై అధికారులకు అవగాహన





**సూర్యాపేట, ఏప్రిల్ 27(వుదయం)**
రాష్ట్ర చీఫ్ సమాచార కమిషన్ గౌరవ చంద్రశేఖర్ రెడ్డి సోమవారం సూర్యాపేట జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పి.వి. శ్రీనివాసరావు, మోహ్సినా పర్వీన్, దేశాల భూపాల్‌తో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.
అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని పీఐఓలు, ఏపీఐఓలు, వివిధ శాఖల అధికారులతో సమాచార హక్కు చట్టం అమలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చట్టం సమర్థవంతంగా అమలు చేయాల్సిన విధానాలపై అధికారులు సూచనలు అందించారు.
కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ కే. సీతా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత

**- వారానికి మించి పెండింగ్ ఉంచొద్దు - కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ (వుదయం ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందువల్ల ప్రజావాణి దరఖాస్తులను వారానికి మించి పెండింగ్లో ఉంచొద్దని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు. 226 దరఖాస్తు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇప్పటికీ వారానికి మించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నీ పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తులు ఎక్కువ మొత్తంలో పెండింగ్లో ఉన్న పలు శాఖలను గుర్తించి వెంటనే క్లియర్ చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు సంబంధిత శాఖకు బదిలీ కావడంలో ఆలస్యమైనా ప్రజావాణి ఆన్లైన్లో దరఖాస్తులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తుపై తీసుకున్న చర్య గురించి అర్జీదారునికి తప్పనిసరిగా సమాచారం



ఇవ్వాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## వైభవంగా నృసింహ నవరాత్రో త్సవాలు

**- స్వామివారికి శాస్త్రోక్తంగా చందనోత్సవం - భారీగా తరలి వచ్చిన భక్తులు**

**ధర్మపురి, (వుదయం ప్రతినిధి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో శ్రీ నృసింహ నవరాత్రో త్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం 6వ రోజు స్వామి వారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం వేళ స్వామి వారికి పురుషసూక్త, శ్రీసూక్త, కల్పోక్త, న్యాసపూర్వక షోడశోపచార పూజలను అర్చక బృందం శాస్త్రోక్తంగా నిర్వహించింది. అనంతరం నవగ్రహ హవనం, పంచోపనిషత్తులు,మన్యుసూక్త పారాయణములతో పాటు రుద్రాభి షేకం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు.ఈ వేడుకల్లో భాగంగా స్వామి వారికి నిర్వహించిన చందనోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీ యోగ నరసింహస్వామి,ఉగ్ర నరసింహస్వామి వార్లను చందనంతో అత్యంత సుంద రంగా అలంకరించారు.ఈ దివ్య రూ పాన్నీ దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ వేముల.నాగలక్ష్మి రాజేష్, ప్రముఖ పౌరాణిక ప్రవచకులు బాచంపల్లి సంతోష్ కుమార్ శర్మ,ముఖ్య అర్చకులు నంబి.శ్రీనివాసచార్యులు,ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ళ శ్రీనివాసాచార్యులు,అర్చక బృందం,వేద పండితులు, దేవస్థాన సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**- పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



**జగిత్యాల (వుదయం ప్రతినిధి)** ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అదేశించారు సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను అదనపు కలెక్టర్ లు ఆర్డీఓ లతో కలిసి స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణి కి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా తేదీ 27 4 2026 సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 63 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం జనాభ లెక్కల స్వీయ గణన 2027 పై జిల్లా స్థాయి అధికారులకు డెమో క్లాస్ నిర్వహించారు ఈరోజు సాయంత్రం ప్రతి ఉన్నతాధికారి తమ కింది స్థాయి ఉద్యోగుల వరకు అందరు సెల్ఫ్ ఎన్యూమరేటన్ చేయాలని సూచించారు తదుపరి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ వారం బాలల పరిరక్షణ డ్రగ్స్ రహిత సమాజం కార్యక్రమాలు ఉన్నందున జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పోస్టర్ ఆవిష్కరించారు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ జగిత్యాల కోరుట్ల మెట్ పెల్లి ఆర్డీవో లు మధు సూదన్ జీవాకర్ రెడ్డి నరసింహ రావు వివిధ శాఖల జిల్లా అధికారులు తహసీల్దార్లు సంబంధిత పాల్గొన్నారు

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో..

## విస్తృత స్థాయి అవగాహన

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 27 2026 నుండి మే 02 వరకు 6 రోజుల పాటు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి నితిక పంత్ ఐపీఎస్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో భరోసా కేంద్రం, షీ టీమ్ సిబ్బంది తో నిర్వహించిన సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమాలను జిల్లా పోలీస్ షీ టీమ్, భరోసా కేంద్రం, జిల్లా పోలీసులు సంయుక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పిల్లల, మహిళల రక్షణ & భద్రత, మాదకద్రవ్యాల నివారణ, సైబర్ నేరాల నివారణ, లింగ సమానత్వం, , బాల్య వివాహాల నివారణ, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ అవగాహన, యాంటీ ర్యాగింగ్ వంటి ముఖ్య అంశాలపై యువతకు, బాలికలకు, మహిళలకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే విద్యాశాఖ, కార్మిక శాఖ, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్ పరిసర ప్రాంతాలు మరియు ప్రజలు గుమిగూడే ప్రదేశాలలో ఈ



కార్యక్రమాలు నిర్వహించబడతాయని, అలాగే పని ప్రదేశాల వద్ద మహిళలపై ఆకృత్యాలపై అవగాహన కల్పించునునట్లు తెలిపారు. డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, భరోసా కేంద్రం సబ్ ఇన్స్పెక్టర్ దివ్య, షీ టీమ్ ఎస్సై బిక్కులాల్, షీ టీమ్ సిబ్బంది మరియు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

### మంథని గర్ల్స్ హై స్కూల్లో సమ్మర్ క్యాంప్ ప్రారంభం: జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి(మంథని) ఏప్రిల్27 (వుదయం ప్రతినిధి)** మంథని గర్ల్స్ హై స్కూల్లో సమ్మర్ క్యాంప్ను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమ్మర్ క్యాంప్ను ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ క్యాంప్లో భాగంగా విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అందించబడుతుందని కలెక్టర్ తెలిపారు. మొత్తం 65 మంది విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకుని శిక్షణలో పాల్గొంటున్నట్లు ఆయన వివరించారు. విద్యార్థుల సౌకర్యార్థం రోజుకు రెండు సెషన్లలో తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "Super Summer" పేరుతో కంప్యూటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), రోబోటిక్స్పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని మంథని జడ్పీ హై స్కూల్ (గర్ల్స్)లో ప్రారంభించినట్లు తెలిపారు. భవిష్యత్ నైపుణ్యాలతో విద్యార్థులను సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జడ్పీహెచ్ఎస్ (జి) మంథని ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సుమలత ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్పీ రవీందర్, డి.కుమార్, కె.శ్రీనివాస్, విజయ్, చ.శ్రీనివాస్, సీఆర్పీ రాధిక, టీ ఫైబర్ బృందం (జె.ఎస్. రాహుల్ ఆధ్వర్యంలో) పాల్గొన్నారు. ఈ "Super Summer" క్యాంప్ 5వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది. ఐటీ & ఈసీ శాఖకు చెందిన టీఫైబర్ మరియు సూపర్ టీచర్ సంస్థల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం, డిజిటల్ అంతరాన్ని తగ్గించి విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను సరదాగా అందించడమే లక్ష్యంగా నిర్వహించబడుతోంది. జిల్లాలో



ఒక నెలపాటు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. మంథని, రామగుండం, పెద్దపల్లి, సుల్తానాబాద్ ప్రాంతాల్లో ఒక్కో వారంగా క్యాంప్ నిర్వహించి, మే 26న పెద్దపల్లి కలెక్టరేట్లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**షెడ్యూల్ వివరాలు:**

మంథని : ఏప్రిల్ 25 నుండి మే 2 వరకు రామగుండం : మే 3 నుండి మే 9 వరకు పెద్దపల్లి : మే 10 నుండి మే 16 వరకు సుల్తానాబాద్ : మే 17 నుండి మే 23 వరకు

**జిల్లా స్థాయి పోటీలు : మే 26, పెద్దపల్లి కలెక్టరేట్**

వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇటువంటి శిక్షణలు భవిష్యత్తులో విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు



## ప్రజావాణికి 128 ఫిర్యాదులు

**నిజామాబాద్,వుదయం ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 128 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో పాటు జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్నలకు, డీపీఓ శ్రీనివాస్ రావు, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ



అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దత్తత సహాయ కేంద్రం ప్రారంభం



**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం అదనపు కలెక్టర్ మధు మోహన్ స్థానిక సంస్థలు వారి చేతుల మీదుగా దత్తత సహాయ కేంద్రం ప్రారంభించబడింది. దత్తత ప్రక్రియలు, చట్టపరమైన నిబంధనలు, అవసరమైన పత్రాలు, కౌన్సెలింగ్పై పౌరులకు మార్గదర్శకత్వం అందించడం ఈ సహాయ కేంద్రం ఉద్దేశం అన్నారు. దత్తత కోరుకునే తల్లిదండ్రులు, కుటుంబాలకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి, శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల పాలన కార్యక్రమంలో బాలల సంక్షేమ సేవలను బలోపేతం చేయడానికి, దత్తత సేవల్లో పారదర్శకత తీసుకురావడానికి ఈ కేంద్రం దోహదపడుతుందని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో మరింత పురోగతి సాధించాలి

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**నిజామాబాద్,వుదయం ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో మరింత పురోగతి సాధించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. హైదరాబాద్లోని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ భవనంలో సోమవారం నిజామాబాద్, కామారెడ్డిలతో కూడిన నిజామాబాద్ ఉమ్మడి జిల్లా అధికారులతో మంత్రి పొంగులేటి రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి తదితరులు సమీక్షలో పాలుపంచుకోగా, ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలో




ఇందిరమ్మ ఇండ్లు, 2BHK హౌసింగ్ పథకాల పురోగతి, రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం గురించి మంత్రి పొంగులేటి సమీక్షించి, అధికారులకు సూచనలు చేశారు. ప్రభుత్వ పథకాల అమలును వేగవంతం చేయాలని, అర్హులైన పేదలకు గృహాలు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను పాటించాలని, లబ్ధిదారులు వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా తోడ్పాటును అందిస్తూ క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. సమీక్షా సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో పాటు హౌసింగ్ ఎండీ గౌతమ్ , నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ నితిక పంత్



**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితిక పంత్ ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా విని, చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 16 ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు చేరువగా ఉండి శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

### ప్రతిభ రత్న అవార్డును అందుకున్న బాలు

**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ప్రతిభ రత్న టాలెంట్ అవార్డు 2026 ను హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ చైర్మన్ కొంపల్లి సత్యనారాయణ, నేషనల్ ఇన్ చార్జ్ బీరెల్లి చంద్రశేఖర్ గుప్త లు సంయుక్తంగా అందించారు.



## జిల్లాలో పెట్రోల్ సరఫరా నిల్వలపై సమీక్ష సమావేశం

**జగిత్యాల (వుదయం ప్రతినిధి)** సోమవారం జగిత్యాల జిల్లాలో పెట్రోల్ సరఫరాపై ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న పెట్రోల్ సరఫరా నిల్వలపై జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించడమైనది ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత పెట్రోల్ బంక్ అసోసియేషన్ ప్రతినిధులు బంక్ యాజమాన్యాలు వివిధ చమురు సంస్థల సేల్స్ ఆఫీసర్లు పాల్గొన్నారు సమావేశంలోని ముఖ్య అంశాలు జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకలలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిల్వల (స్టాక్ పొజిషన్) వివరాలను గత కొన్ని రోజులుగా జరుగుతున్న అమ్మకాల గణాంకాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు సరఫరా పునరుద్ధరణ చమురు సంస్థల సేల్స్ ఆఫీసర్లతో మాట్లాడి జిల్లాకు పెట్రోల్ లోడింగ్ పెంచాలని ఎక్కడా అంతరాయం కలగకుండా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు అక్రమ నిల్వలపై హెచ్చరిక కృత్రిమ కొరత సృష్టించినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని యజమానులను హెచ్చరించారు యాజమాన్యము వారు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలి వ్యవసాయ సంబంధిత వాహనాలకు పెట్రోల్ నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలి వ్యాపారస్తులకు అమ్మకాలు జరపకుండా తగు చర్యలు గైకోనాలని అదేశించినారు అలానే నిల్వల దృష్ట్యా ముందస్తుగానే ఆయిల్ కంపినీకి ఇండెంట్ పెట్టి స్టాక్స్ కొరత లేకుండా తెప్పించగలరని ఆదేశించినారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్



(రెవెన్యూ) బిఎస్ లత జిల్లా పౌరసరఫరా అధికారి జితేందర్ రెడ్డి సేల్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పార్టీ జెండా ఆవిష్కరణ బీఆర్ ఎస్ శ్రేణులు



**ధర్మపురి, (వుదయం ప్రతినిధి ):**

భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ధర్మపురి పట్టణంలో సోమవారం నిర్వహిం చారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాను సారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు.ముందుగా నాయ కులు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, జై తెలంగాణ జై బిఆర్ఎస్ నినాదాలతో హోరెత్తించారు.ఈ సంద ర్భంగా పేదలకు, స్థానికులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ, మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్ కుమార్,పట్టణ కన్వీనర్ బండారి రంజిత్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు కార్యకర్తలే పార్టీకి బలమని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్య లపై పోరాటాన్ని ఉధృతం చేస్తా మని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఓడ్నాల మల్లేశం,సంగి శేఖర్,చిలువేరి శ్యాంసుందర్, బండారి అశోక్, చుక్క రవి, బాకీ శేఖర్, గుర్రాల సుధాకర్, అనంతుల లక్ష్మణ్, ఎండీ షమీమా, తరాల కార్తీక్, జెట్టి రాజన్న,ఆనందాసు శ్రీనివాస్, స్తంభంకాడి మహేష్,నక్క రాజేం దర్, మామిడి శ్రీనివాస్, అక్కన పెల్లి సురేందర్,చల్ల రవి, కాశెట్టి విజయ్, వేముల నరేష్, కళ్ళెం రిషిరెడ్డి,ఎండీ రావుఫ్, మొలుగూ రి రాజన్న, చిపిరిశెట్టి రాజన్న, కనకుల స్వామి,మొలగూరి ప్రశాంత్,అంబటి లక్ష్మణ్,మామిడి శివసాయి, మూటపెల్లి రాజేందర్, ఎడ్ల రాజేశం, ఎండీ అలీ, మూట పెల్లి రాహుల్,అప్పాల శివ,దుర్గం రవి, ముత్తునూరి మహేష్,కొండా పురం యశ్వంత్,చల్ల మున్నా, గడిపెల్లి నరేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనపై గ్రామాల్లో విస్తృత అవగాహన

**నాగిరెడ్డిపేట్, వుదయం**



మాదకద్రవ్యాల నిర్మూలనకు చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా మండలంలోని మాసానీపల్లి, జలాల్పూర్ గ్రామాల్లో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి, ఎక్సైజ్ సీఐ మహమ్మద్ జలీల్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం గ్రామస్తులకు చైతన్యం కల్పించింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువత డ్రగ్స్, గుట్కా, పొగాకు వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. "డ్రగ్స్ వద్దు-జీవితం ముద్దు" అనే సందేశంతో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. వ్యసనాలు ఆరోగ్యానికే కాదు కుటుంబాలకూ, సమాజానికీ ప్రమాదమని తెలిపారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా విద్య, క్రీడలు, యోగ, వ్యాయామం వంటి మంచి అలవాట్ల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.అదేవిధంగా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100ను సంప్రదించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.సమాజంలో ఆరోగ్యకర వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, గుట్కా వంటి హానికర అలవాట్లపై అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు పెద్దపట్ల సునంద కిషన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శులు సుభాష్ రెడ్డి, వెంకట్ రాములు, కారోబార్ బైండ్ల నర్సింలు, గ్రామస్తులు వరిగే విట్టల్, బొల్లారం రాజు, జీవరత్నం, నరేందర్ రెడ్డి, లింగారెడ్డి, వెంకట్రాంరెడ్డి, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు బీఆర్ఎస్ వినతి



**జన్నారం, (వుదయం విలేఖరి)** జన్నారం మండలంలో ఇప్పటివరకు ప్రారంభించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని, వెంటనే రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ బక్కయ్యకు వినతి పత్రం అందజేశారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనా ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని నాయకులు పేర్కొన్నారు. వర్షాకాలం సమీపిస్తున్నందున ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉందని, అధికారులు వెంటనే స్పందించి కొనుగోళ్లు ప్రారంభించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్,నాయకులు సిటిమల భరత్ కుమార్, దాసరి శ్రీను, చెట్పల్లి సత్యం,ఒళ్లాల నరస గౌడ్, నాసాని రాజన్న, ఐలవేణి రవి, నరసింహులు, శ్రీధర్,దుమల ఎల్లయ్య(రెడ్డి), రాజన్న భూతం శీను మహేష్, లక్ష్మీనారాయణ, ప్రభుదాస్ ఉన్నారు.

## ఎక్సైజ్ స్టేషన్ లో వాహనాల వేలం

**లక్షెట్టిపేట్, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి):**



పట్టణ పరిధిలోని పరిధిలోని స్థానిక ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ లో వివిధ కేసులలో జప్తు చేయబడిన ద్విచక్ర, త్రీ వీలర్ వాహనములకు ఈ నెల 29 న ఉదయం 10 గంటలకు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి సమక్షంలో బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నామని ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సమ్మయ్య సోమవారం ఒక ప్రకటనలు తెలిపారు.ఆసక్తి గల వారు వేలం పాల్గొనవచ్చునని, పాటలో వాహనాలకు సంబంధించి పూర్తివివరాలకు స్థానిక ఎక్సైజ్ స్టేషన్ లో సంప్రదించాలని తెలిపారు.

## బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి ):**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భగత్ సింగ్ విగ్రహం వద్ద మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి స్వామి భారత రాష్ట్ర సమితి జెండాను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పోలీస్ క్రిష్ణాజీరావు, సీనియర్ నాయకులు నిట్టు లింగారావు, నిట్టు నారాయణ రావు, నీలం రాజలింగం, నీలం దుర్గాప్రసాద్, ఇస్రోజీవాడి బాలకిషన్, మీసాల సత్యనారాయణ, ద్యావరి నరేశ్, కాసర్ల భాను, కాసర్ల నరేష్ , విశాల్, దొడ్లె మల్లయ్య, సుజిత్ కుమార్, రాజలింగం, బి.రాజేందర్, కాసర్ల రాజ్ కుమార్, సాయిలు, మంగలి శ్రీను పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ సంక్షేమ వారోత్సవాలు

**నిజామాబాద్, వుదయం ప్రతినిధి:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళలు, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల భద్రత డ్రగ్స్ రహిత తెలంగాణ సంక్షేమ వారోత్సవాలు ఏప్రిల్ 27 తేదీ నుండి మే రెండవ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు మొదటి రోజున 18 సంవత్సరాలు పైబడిన చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ (సిసిఐ) పిల్లల కోసం ఆఫ్టర్ కేర్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. స్థానిక ఐ డి ఓ సి ప్రాంగణంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ మరియు తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ గౌరవ సభ్యురాలు శ్రీమతి ప్రేమలత అగర్వాల్ గారి చేతుల మీదుగా మానవతా సదన్ లో చదువుకుంటున్న పిల్లలకి కుల ధ్రువీకరణ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలను, ఆర్ఫన్ మరియు బ్యాంక్ అకౌంట్ లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం బాలల భద్రత రక్షణ కొరకు అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడంలో మనందరి సహకారం అవసరమని తెలిపారు. బాలల హక్కుల కాపాడడం మనందరి బాధ్యత అని నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. బాలలకి ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకి అందుకోవాలని ఈ సందర్భంగా పిల్లలకు కోరడం జరిగింది. జిల్లా సంక్షేమ అధికారి పద్మ మాట్లాడుతూ వారం రోజులపాటు బాలల భద్రత రక్షణ కొరకు జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారంగా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బాలకార్మిక నిర్మూలన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సాయన్న డి ఎం హెచ్ ఓ రాజశ్రీ డి సి పి ఓ చైతన్యకుమార్ మానవతా సదన్ ఇంచార్జి రమేష్ శ్రీహరి చైల్డ్ లైన్ కు ఆర్డినేటర్ జోష్ణ పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యకు పూర్తి సహాయం



**నాగిరెడ్డిపేట,వుదయం**

ఉత్తర తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సందీపని డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సన్మాన కార్యక్రమంలో గోపాల్‌పేట తెలంగాణ ఆదర్శ పాఠశాల & జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ టాపర్లను ఘనంగా సన్మానించారు. ఎంపీసీలో కె.హారిక (970), చ.భవాని (896), బైపీసీలో ఎన్.సంగీత (878), జి.దీక్ష (858) ప్రతిభ కనబర్చారు.ఈ సందర్భంగా EAPCET అర్హత సాధించిన టాపర్లకు నాలుగేళ్ల ఇంజనీరింగ్ విద్యకు పూర్తి ఆర్థిక సహాయం అందిస్తామని అసోసియేషన్ ప్రకటించింది. కార్యక్రమంలో జిల్లా న్యాయాధికారి నాగరాణి, ప్రిన్సిపాల్ బాలాజీ, కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు. జిల్లాలోని 90 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారని, ఇలాంటి అవకాశం తమ విద్యార్థులకు గర్వకారణమని ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు.

## జన గణన స్వీయ నమోదు చేసుకున్న జిల్లా అధికారులు



**నిజామాబాద్,వుదయం,ఏప్రిల్ 27:** జన గణన ప్రక్రియలో భాగంగా వివిధ శాఖల జిల్లా అధికారులు స్వీయ గణన ప్రక్రియలో పాల్గొన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు పాల్గొన్న సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ మేరకు అధికారులు తమ స్మార్ట్ ఫోన్లను వినియోగిస్తూ ఆన్ లైన్ వెబ్ సైట్ https://se.census.gov.in ద్వారా తన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, జన గణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. ప్రతి నివాస ప్రాంతంలో స్వీయ గణన గురించి అవగాహన కల్పించాలని, ప్రతి కుటుంబం జన గణనలో స్వీయ నమోదు చేసుకునేలా అధికారులు చొరవ చూపాలని అన్నారు. ఈ నెల 26న ప్రారంభం అయిన స్వీయ గణన ప్రక్రియ మే 10వ తేదీ వరకు కొనసాగుతుందని, గడువు లోపు ప్రజలు స్వీయ నమోదు చేసుకోవాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష సమావేశం

**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి ):**




నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్లు, 2 బి హెచ్ కె హౌసింగ్ పథకాల పురోగతి పై హైదరాబాద్‌లోని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ భవనంలో సోమవారం నిర్వహించిన కీలక సమీక్ష సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. సమావేశంలో పథకాల అమలు వేగవంతం చేయడం, అర్హులైన పేదలకు గృహాలు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం పేదల గృహ స్వప్నాన్ని సాకారం చేయడంలో కట్టుబడి ఉందని, ఇందిరమ్మ ఇండ్లు, 2 బి హెచ్ కె పథకాలు సామాన్య ప్రజల జీవితాల్లో గొప్ప మార్పును తీసుకువస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి , సంబంధిత ఎమ్మెల్యేలు, హౌసింగ్ ఎండీ గౌతమ్ , నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్‌డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపికకు 30న మండల స్థాయి ఇంటర్వ్యూలు



**జన్నారం, ఏప్రిల్ 27(వుదయం విలేఖరి)** ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ 2025 26 కింద అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం మండల స్థాయి ఇంటర్వ్యూలను ఈనెల 30న నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్ సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.30వ తేది గురువారం ఉదయం 11.00 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం, జన్నారంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని,ఈ ఇంటర్వ్యూకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు, మండల స్థాయి కమిటీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

## దేవాలయానికి రూ.65 వేల పిండి గిర్ని విరాళం



**లక్షెట్టిపేట,ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి )**

దండేపల్లి మండలంలోని గూడెంగుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయానికి ఒక దాత రూ.65 వేల విలువచేసే పిండి గిర్నిని విరాళంగా అందజేశారు. గూడెంగుట్టకు వచ్చే భక్తులకు లడ్డూలను విక్రయించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే లడ్డూ తయారీలో వినియోగించే శనగపప్పును గిర్ని పట్టేందుకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న జన్నారం పట్టణానికి చెందిన గోలి శ్రీనివాస్ విజయ దంపతులు ముందుకు వచ్చి పిండి గిర్నిని దేవాలయ అధికారులకు అందజేశారు. దీంతో లడ్డూ తయారీకి వెసులుబాటు కలుగుతుందని ఆలయ సిబ్బంది తెలిపారు. దేవాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి మృతి

**లక్షెట్టిపేట్, ఏప్రిల్ 27 (ఉదయం ప్రతినిధి ):**

మద్యానికి బానిసై ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక కరీంనగర్ చౌరస్తాలో చోటుచేసుకుంది. ఎస్ఐ గోపతి సురేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి పట్టణంలోని కరీంనగర్ చౌరస్తాలో వెల్గటూరు మండలం సిరికొండ గ్రామానికి చెందిన కేతిరెడ్డి చుక్కారెడ్డి (46) అనే వ్యక్తి మృతి చెందాడు. గత ఆరు సంవత్సరాల క్రితం నుంచి మృతుడు మద్యానికి తీవ్రంగా బానిస కావడంతో అతని భార్య శారద అతనితో కాపురం చేయలేక తన కూతురు రమ్యను తీసుకొని పుట్టింటికి వెళ్లి పోయిందన్నారు. మృతునికి తల్లిదండ్రులు, అన్నదమ్ములు ఎవరు లేకపోవడంతో ఎక్కడెక్కడో తిరుగుతూ ఏదో ఒక పని చేస్తూ వచ్చిన డబ్బులతో మద్యం తాగే వాడన్నారు. మృతుని భార్య శారద ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఆసిఫాబాద్( వుదయం ప్రతినిధి):** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆసిఫాబాద్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి తనయుడు, యువ నాయకుడు కోవ సాయినాథ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లోని మండల కేంద్రాల్లో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జెండాలు ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గత రెండున్నర దశాబ్దాల్లో పార్టీ సాధించిన విజయాలు, తెలంగాణ రాష్ట్ర సాధన, రాష్ట్ర అభివృద్ధిలో బిఆర్ఎస్ పాత్రను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండలల అధ్యక్షులు, గుండి సర్పంచ్ జబరి రవీందర్, మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎం.డి. అహ్మద్, నాయకురాలు మర్సకోల సరస్వతి, మాజీ సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, కౌన్సిలర్లు చిలువేరు వెంకన్న, కుర్సెంగ బాలకృష్ణ, సర్పంచ్ బుర్స పోచయ్య, ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి , నాయకులు నిస్సార్, అన్సర్, జీవన్, సాయి శ్రవణ్, పొన్నాల నారాయణ, బలరాం నాయక్, దూడల అశోక్, ప్రేమ్ కుమార్, నారా ఆశన్న, గిరి,రవి తదితరులు హాజరయ్యారు.



## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నాగిరెడ్డిపేట్,వుదయం**

భారత రాష్ట్ర సమితి 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగిరెడ్డిపేట్ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ కీలక పాత్ర పోషించిందని, కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని పేర్కొన్నారు. గత పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేశాయని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల మద్దతుతో తిరిగి అధికారంలోకి తీసుకువస్తామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఐక్యంగా పనిచేస్తూ బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.2001 ఏప్రిల్ 27న పార్టీ స్థాపనతో ప్రారంభమైన ఉద్యమ ప్రస్థానం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ వేడుకలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జన్నారంలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**జన్నారం, (వుదయం విలేఖరి)** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని జన్నారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ముందుగా పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి గులాబీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యకర్తలు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధనలో, రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్ పాత్రను కొనియాడారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్,నాయకులు సిటిమల భరత్ కుమార్, దాసరి శ్రీను, చెట్పల్లి సత్యం,ఒళ్లాల నరస గౌడ్, నాసాని రాజన్న, ఐలవేణి రవి, నరసింహులు, శ్రీధర్,దుమల ఎల్లయ్య(రెడ్డి), రాజన్న భూతం శీను మహేష్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

## స్వర్ణ దేవాలయంలో మంత్రి అడ్లూరి ప్రత్యేక ప్రార్థనలు



**ధర్మపురి, (వుదయం ప్రతినిధి ):**

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూ రి లక్ష్మణ్ కుమార్ సోమవారం పంజాబ్ రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్ర మైన అమృత్‌సర్ గోల్డెన్ టెంపుల్ ను సందర్శించా రు. ఈ సందర్భంగా ఆయ న స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు.దేశ,రాష్ట్ర ప్రజలందరూ ఆ యురారోగ్యాలతో,సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఆదివారం హర్యానాలోని చండీ గఢ్‌లో జరిగిన చింతన్ శివర్ కార్యక్ర మంలో పాల్గొన్న మంత్రి సోమవారం ఉదయం అమృత్‌సర్ చేరుకున్నారు. ముందుగా గురుద్వారాలోని పవిత్ర సరస్సులో స్నానమాచరిం చిన అనంతరం, ప్రాంగ ణంలోకి ప్రవేశించారు.సిక్కుల పవిత్ర గ్రంథమైన గురుగ్రంథ్ సాహిబ్ కు నమస్కరించి, ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. మర్యాదల ప్రకారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఆలయ నిర్వాహ కులు సాదర స్వాగతం పలికారు. విశిష్టతను,అక్కడి చారిత్రక నేపథ్యాన్ని మంత్రికి వివరించారు. అనంతరం,గురుద్వారా సంప్రదాయ మైన లంగర్ సేవలో మంత్రి పాల్గొన్నా రు.సాధారణ భక్తులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేశారు.దర్శనం అనంతరం మంత్రి అడ్లూరి విలేకరు లతో మాట్లాడుతూ దేశ ఐక్యతకు, సాంస్కృతిక విలువల పరిరక్షణకు స్వర్ణ దేవాలయం వంటి ఆధ్యాత్మి క కేంద్రాలు నిదర్శనం.ఇక్కడ ప్రార్థన చేయడం ఎంతో ప్రశాంత తను ఇచ్చిం దని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసమే ఈ పర్యటన చేసినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర నాయకులు పోనుగోటి. శ్రీనివాసరావు ఉన్నారు.

# చక్కని ఆరోగ్యం

## సంతాన భాగ్యం కోసం..!



మాతృత్వం కోసం ఎంతగానో పరితపిస్తుంటారు మహిళలు. కానీ అనారోగ్యకరమైన జీవనశైలి, ప్రత్యుత్పత్తి వ్యవస్థలో సమస్యల కారణంగా కొంతమంది మాతృత్వానికి దూరమవుతున్నారు. ఈ క్రమంలో మనం తీసుకునే ఆహారంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా గర్భం ధరించడంలో కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు. అందుకే పోషకాలతో నిండి ఉన్న పదార్థాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోమని సలహా ఇస్తున్నారు. గర్భం ధరించాలంటే అండం విడుదలవడం ఎంత ముఖ్యమో.. దాని నాణ్యత కూడా అంతే ముఖ్యం. అయితే మన శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్ అండాశయాల్లో ఉత్పత్తయ్యే అండాల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపు తాయి. మరి, ఆ సమస్యను తగ్గించుకోవాలంటే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోమని సలహా ఇస్తున్నారు నిపుణులు. ఈ క్రమంలో 'సి', 'ఇ' విటమిన్లు, ఫోలేట్, బీటా కెరోటిన్, ల్యూటిన్.. వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లు, కాయగూరలు, నట్స్, ధాన్యాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. పురుషుల్లో వీర్యకణాల నాణ్యత పెంచుకోవాలన్నా ఇదే సూత్రం వర్తిస్తుంది. ఇలా అండం, వీర్యకణాల నాణ్యత పెరిగితే గర్భం ధరించే అవకాశాలు చాలావరకు మెరుగుపరచుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. చెడు కొవ్వులు (ట్రాన్స్ ఫ్యాట్స్) రక్తంలో ఇన్సులిన్ స్థాయుల్ని పెంచి అండోత్పత్తి, గర్భధారణపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. కాబట్టి ఇవి ఎక్కువగా ఉండే బేకరీ ఐటమ్స్, ఫ్రైడ్ ఫుడ్, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు.. వంటి వాటికి దూరంగా ఉండాలి. ఇక 'ఎ', 'డి', 'ఇ', 'కె', 'కె2'.. వంటి విటమిన్లు అధికంగా లభించే పాలు, పాల పదార్థాలు తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇందులో ఉండే మంచి కొవ్వులు సంతాన సమస్యల్ని క్రమంగా దూరం చేసి గర్భధారణను ఫలవంతం చేస్తాయట! పీసీఓఎస్ ఉన్న వారిలో అధిక బరువు, ఇర్రెగ్యులర్ పిరియడ్స్.. వంటివి సంతానలేమికి కారణమవుతాయి. అయితే ఈ సమస్యల్ని తగ్గించుకొని పీసీఓఎస్‌ను అదుపు చేసుకోవాలంటే తీసుకునే ఆహారంలో తక్కువ కార్బోహైడ్రేట్లు ఉండేలా జాగ్రత్తపడాలంటున్నారు నిపుణులు. తద్వారా శరీరంలో ఇన్సులిన్ స్థాయులు అదుపులో ఉంటాయి.. నెలసరి కూడా క్రమంగా వస్తుంది.. పీసీఓఎస్ కంట్రోల్ అవుతుందంటున్నారు నిపుణులు.

## వేసవిలోనూ ఆరోగ్యంగా..!

పిల్లలు త్వరగా రోగాల బారిన పడుతుంటారు. దుమ్మూ ధూళిలో ఆడటమే ఇందుకు కారణం అనుకుంటాం. కానీ, కొందరు పిల్లలు అసలు బయటకే వెళ్లి ఆడరు. ఇండోర్ గేమ్స్‌తోనే గడిపేస్తారు. వాళ్లు కూడా ఈ వేసవిలో జబ్బు పడే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు నిపుణులు. దీనికి కారణం వేసవిలో చెమట పడుతుంది. ఇది మనకు తెలియకుండానే శరీరంలో నీటిని తగ్గిస్తోంది. దాంతో ఇమ్యూనిటీ సిస్టమ్ దెబ్బతినే అవకాశాలున్నాయి. వీటితోపాటు ఆహారపు అలవాట్లు... వేసవిలో వద్దన్నా ఐస్‌క్రీమ్స్, కూల్‌డ్రింక్స్ తింటూనే ఉంటారు. ఇవి శరీరానికి పోషకాలు అందించకపోగా హాని చేస్తాయి. దాంతో పిల్లల శరీరంలో బ్యాక్టీరియా త్వరగా వృద్ధి చెందుతుంది. అంతేకాదు, వేడి గాలుల వల్ల చిన్నారులకు వడదెబ్బ తగిలే అవకాశం ఉంది. దాంతో త్వరగా అలసిపోతారు. దీనికితోడు నిద్ర తక్కువైతే రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. అందుకే వాళ్లలో ఇమ్యూనిటీ పెరగాలంటే... రోజువారీ ఆహారంలో తగినన్ని పోషకాలు అందేలా చూసుకోవాలి. ముఖ్యంగా ఆహారంలో విటమిన్ ఎ, సి, డి, ఇ ఉండేలా చూడాలి. ఇవి పిల్లల్లో రక్తహీనతను తగ్గించి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. జింక్, ఐరన్, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉండే పండ్లు, కూరగాయలు, పప్పులు, గింజలు, పాలు, పెరుగు... వంటివి తినిపించాలి. ఇవి రోగనిరోధకశక్తిని పెంచి ఆరోగ్యంగా ఉంచుతాయి.



## చెమట పడితే మంచిదేనట!

వేసవిలో వేడికి తట్టుకోలేక శరీరం చెమటలు పట్టడం సహజమే! అయితే ఇలా చెమటలు రావడం వల్ల చిరాగ్గా, అసౌకర్యంగా అనిపిస్తుంటుంది. దీంతో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లను ఆశ్రయిస్తుంటాం. నిజానికి శరీరం నుంచి చెమట బయటికి రాకుండా ఎప్పుడూ ఇలా చల్లటి వాతావరణంలో గడపడం కంటే.. కాస్త చెమట పట్టనివ్వడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి.. ఎండాకాలంలో కాసేపు బయట గడిపినా, అధిక ఉష్ణోగ్రతల ప్రభావం వల్ల వడదెబ్బ తగులుతుంటుంది. అయితే చెమటలు పట్టడం వల్ల వడదెబ్బ నుంచి కొంతవరకు రక్షణ పొందచ్చంటున్నారు నిపుణులు. అదెలాగంటే.. చెమట మన శరీరానికి సహజసిద్ధమైన కూలింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. ఎండ వేడి శరీరంలోకి వెళ్లకుండా చెమట అడ్డుపడుతుంది. తద్వారా శరీరంలో ఉష్ణోగ్రతలు పెరగకుండా జాగ్రత్తపడచ్చు. ఇక ఈ కాలంలో వడదెబ్బ నుంచి రక్షణ పొందాలంటే.. ద్రవాహారం ఎక్కువగా తీసుకోవడం, శరీరానికి చలువ చేసే పదార్థాల్ని తీసుకోవడమూ ముఖ్యమే అంటున్నారు నిపుణులు. స్వేద గ్రంథులు విడుదల చేసే చెమట రోగనిరోధక శక్తినీ పెంచుతుందని ఓ అధ్యయనంలో తేలింది. ఇందుకు స్వేద గ్రంథుల్లో ఉండే యాంటీ మైక్రోబియల్ పెప్టైడ్లే కారణమట! ఇవి వ్యాధులకు కారణమయ్యే క్రిము లతో పోరాడి.. సహజ రక్షణ కల్పిస్తాయి అంటున్నారు నిపుణులు. వ్యాయామం చేసే క్రమంలో చెమట పడుతుంది. తద్వారా శరీరం చల్లబడడంతో పాటు ఎండార్ఫిన్లూ విడుదలవుతాయి. ఫలితంగా శారీరక నొప్పులు, ఒత్తిళ్లు తగ్గి ప్రశాంతంగా ఉండచ్చు అంటున్నారు నిపుణులు. శరీరం చెమట పట్టినప్పుడు చర్మ గ్రంథులు తెరుచుకుంటాయి. తద్వారా చర్మ రంధ్రాల్లో గాలి బాగా ఆడుతుంది. అలాగే శరీరంలోని మలినాలూ చెమట రూపంలో బయటికి వచ్చేస్తాయి. వీటివల్ల చర్మం ఎప్పటికప్పుడు శుభ్రపడుతుందట.



## బాగా పని చేయాలంటే..!

ఇంట్లో కుటుంబ సభ్యులతో అనుబంధాన్ని పెంచుకున్నప్పుడే హ్యాపీగా, అరమరికల్లేకుండా వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదించచ్చు. ఈ సూత్రం ఆఫీస్‌కీ వర్తిస్తుందంటున్నారు నిపుణులు. ఎందుకంటే రోజులో మనం ఇంట్లో ఎంత సమయం గడుపుతామో.. ఆఫీస్‌లోనూ దాదాపు అంతే సమయం వెచ్చిస్తుంటాం. కార్యాలయంలో మనం గడిపే సమయంలో సహోద్యోగులు, మన బృంద సభ్యులతో ఎంత స్నేహంగా ఉంటే.. అంత ఉత్సాహంగా పనులు పూర్తిచేసుకోవచ్చని, పైగా ఆఫీసుకు వెళ్లాలన్న ఉత్సాహం కూడా పెరుగుతుందంటున్నారు.



ఇది చక్కటి ఉత్పాదకత రూపంలో అటు సంస్థకూ మేలు చేస్తుంది.. ఇటు కెరీర్ పరంగా అభివృద్ధికీ దోహదం చేస్తుంది. మరి, కొలీగ్స్‌తో అనుబంధం పెంచుకోవడం వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు చేకూరుతాయో తెలుసుకుందాం రండి.. మన మనసు ఎంత ప్రశాంతంగా ఉంటే అంత చురుగ్గా పనిచేస్తుంది. ఇలాంటప్పుడే కొత్త కొత్త ఆలోచనలొస్తుంటాయి. ఇలాంటి క్రియేటివిటీ మనం చేసే పనికి అవసరం! కాబట్టి మన మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలంటే బృంద సభ్యులతో స్నేహంగా మెలగాలి. వాళ్లతో కలిసిపోవడం, కలుపుగోలుగా మాట్లాడడం వల్ల.. వాళ్ల మనసులో ఉన్న ఆలోచనలు కూడా అంతే ఫ్రీగా పంచుకోగలుగుతారు. దీనివల్ల మన మనసులో మరిన్ని కొత్త ఆలోచనలు పుట్టుకు రావచ్చు. వీటిని ఆచరణలో పెడితే మనలోని నైపుణ్యాలు, ప్రత్యేకతలతో.. ఉత్పాదకతను మరింత పెంచుకోగలుగుతాం. ఇది అంతిమంగా మన కెరీర్ అభ్యున్నతికి దోహదం చేస్తుంది. కొలీగ్స్‌తో స్నేహంగా ఉంటూనే వారి కంటే మరింత మెరుగ్గా పని చేయాలన్న పోటీతత్వాన్ని పని ప్రదేశంలో పెంచుకుంటే చక్కటి అవుట్‌పుట్‌ను సంస్థకు అందించచ్చు. అయితే 'నా కంటే వాళ్లు బాగా చేస్తున్నార'న్న అసూయ, ద్వేషాలకు తావు లేకుండా.. అవతలి వారిని ప్రశంసిస్తూ, మీ బెస్ట్ మీరు నిరూపించుకోవడం వల్ల పని ప్రదేశంలో ఆరోగ్యకరమైన పోటీతత్వం నెలకొంటుంది. ఇది ఇటు మీకు, అటు మీ బృందానికి – సంస్థకు మేలు చేస్తుంది. ఉద్యోగం ఏదైనా.. ఆయా పనులు పూర్తిచేయడం అంత సులభం కాదు.. ఎందులో ఉండే ఒత్తిళ్లు అందులో ఉంటాయి. దీన్ని అధిగమించినప్పుడే పని ప్రదేశంలో ఎంత కష్టమైన పనైనా సులభంగా పూర్తి చేయగలుగుతాం. మరి, ఇది సాధ్యం కావాలంటే.. బృంద సభ్యులతో స్నేహం పెంచుకోవడం, పని ప్రదేశంలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పాటుచేసుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీ కొలీగ్స్ పనిలో పొరపాటు చేసినప్పుడు అందులోని లోపాల్ని ఎత్తి చూపడం, బాగా చేస్తే ప్రశంసించడం.. వంటివి ఎలాగైతే చేస్తారో; అదే విధంగా అవతలి వారు మిమ్మల్ని ప్రశంసించినా, మీ పనిలో లోపాల్ని సరిచేసుకోమని చెప్పినా.. పాజిటివ్‌గా వాటిని స్వీకరించాలి. అప్పుడే ఎలాంటి ఒత్తిడి లేకుండా పని పూర్తిచేయగలుగుతాం.. సంస్థకు చక్కటి ఉత్పాదకతనూ అందించగలుగుతాం. ఇదేవిధంగా ఉద్యోగుల మధ్య సత్సంబంధాలు నెలకొనాలంటే సంస్థలూ తమ వంతుగా కృషి చేయాలంటున్నారు నిపుణులు.

## ఇలా నడిస్తే మంచిదట!



బరువు తగ్గాలి.. గుండె ఆరోగ్యం మెరుగుపడాలి.. చక్కటి శరీరాకృతిని సొంతం చేసుకోవాలి.. ఇవన్నీ సాధ్యం కావాలంటే జిమ్‌లో చెమటోడ్చాల్సిందే అనుకుంటారు చాలామంది. కఠినమైన వ్యాయామాలు సాధన చేయడం తప్పనిసరని మరికొందరు భావిస్తారు. అయితే క్రమం తప్పని నడకతోనూ ఇవి సాధ్యమే అంటున్నారు నిపుణులు. ఇందులోనూ 'జపనీస్ వాకింగ్' స్టైల్‌ని పాటిస్తే మెరుగైన ప్రయోజనాలుంటాయని చెబుతున్నారు. దీన్నెలా సాధన చేయాలి? ఎలాంటి ప్రయోజనాలు చేకూరతాయి? తెలుసుకుందాం రండి.. ఫిట్‌నెస్ రొటీన్‌లో భాగంగా చాలామంది నడకను ఎంచుకోవడం తెలిసిందే! అయితే ఇందులోనూ బ్రిస్క్ వాకింగ్, పవర్ వాకింగ్, ఆక్వా వాకింగ్.. ఇలా ఎన్నో రకాలున్నాయి. జపనీస్ వాకింగ్ కూడా ఇలాంటిదే. 'ఇంటర్వెల్ వాకింగ్ ట్రైనింగ్'గానూ దీన్ని పిలుస్తారు. ఇందులో భాగంగా మొదటి మూడు నిమిషాలు బ్రిస్క్ వాకింగ్ చేస్తూ అంటే కాస్త వేగంగా నడుస్తూ.. దీనికి కొనసాగింపుగా మరో మూడు నిమిషాల పాటు నెమ్మదిగా వాకింగ్ చేయాలి. ఇలా మూడు నిమిషాలకోసారి వేగాన్ని మార్చుతూ అరగంట పాటు ఈ వ్యాయామాన్ని సాధన చేయాలంటున్నారు నిపుణులు. మూడు నిమిషాలకోసారి వేగాన్ని మార్చుతూ చేసే జపనీస్ వాకింగ్ వల్ల అటు ఆరోగ్యపరంగా, ఇటు ఫిట్‌నెస్ పరంగా పలు ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు నిపుణులు. ఈ వ్యాయామం వల్ల గుండెకు రక్తప్రసరణ మెరుగవుతుంది. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీవక్రియల్ని వేగవంతం చేసి శరీరంలో చేరిన అదనపు కొవ్వును కరిగించడంలోనూ జపనీస్ వాకింగ్ దోహదం చేస్తుందంటున్నారు నిపుణులు. తద్వారా బరువు అదుపులోకి వస్తుంది. అలాగే భవిష్యత్తులో గుండె సంబంధిత సమస్యలు రాకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు. మధుమేహులు రోజూ ఇలా నడవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు అదుపులోకి వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఇలా నడవడం వల్ల కాళ్లు, ఉదర, వీపు భాగంలోని కండరాలు దృఢమవుతాయి. ఫలితంగా చక్కటి శరీరాకృతిని సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇలా నడిచే క్రమంలో.. చేతుల్ని సుమారు 90 డిగ్రీల కోణంలో ముందుకి-వెనక్కి కదపడం వల్ల భుజాలకు చక్కటి వ్యాయామం అంది అక్కడి ఎముకలు, కండరాలు దృఢమవుతాయట. పచ్చటి మొక్కల మధ్య రోజూ ఇలా నడిస్తే ఒత్తిడి తగ్గి ప్రశాంతత చేకూరుతుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగే ఇది మెదడు ఆరోగ్యం మెరుగుపడేందుకూ దోహదం చేస్తుందంటున్నారు నిపుణులు. రోజూ వెయ్యి అడుగులు వేసిన దాని కంటే అరగంట జపనీస్ వాకింగ్ చేయడం వల్ల మరిన్ని మెరుగైన ప్రయోజనాల్ని సొంతం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. అయితే ఇది సాధారణ నడక పద్ధతే అయినా సాధన చేసే క్రమంలో కొన్ని చిన్న చిన్న చిట్కాలు పాటించడం వల్ల మెరు గైన ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు నిపుణులు.

## మొక్కల సంరక్షణకు ఆముదం నూనె..!

గార్డెనింగ్ మనసుకు ఎంత ఆహ్లాదాన్ని పంచుతుందో.. అంత కష్టమైన పని కూడా! ఎందుకంటే మనం పెంచే మొక్కల్ని చీడపీడల నుంచి కాపాడుకోవడం సవాలనే చెప్పాలి. అయితే ఇందుకోసం బయట దొరికే రసాయనిక ఎరువులే కాదు.. ఇంట్లో లభించే కొన్ని సహజసిద్ధమైన పదార్థాలు కూడా ఉపయోగపడతాయంటున్నారు నిపుణులు. వాటిలో ఆముదం ఒకటని చెబుతున్నారు. మరి, ఆయా క్రిమి కీటకాల నుంచి మొక్కల్ని కాపాడుకోవాలంటే దీన్నెలా వాడాలో తెలుసుకుందాం రండి.. సౌందర్య పోషణ, ఆరోగ్య పరిరక్షణలో మేలు చేసే ఆముదం నూనె మొక్కల పెంపకంలోనూ ఉపయోగపడుతుందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా మొక్కలకు సోకే తెగుళ్లు, చీడపీడలు, క్రిమికీటకాల్ని దూరం చేయడంలో ఇది సమర్థంగా పనిచేస్తుందని చెబుతున్నారు. ఒక వంతు డిష్ సోప్‌కి, రెండు వంతుల ఆముదం నూనె జత చేసి బాగా కలుపుకోవాలి. నాలుగు టేబుల్ స్పూన్ల ఈ మిశ్రమాన్ని మూడున్నర లీటర్ల నీటిలో వేసి మిక్స్ చేసుకోవాలి. ఈ ద్రావణాన్ని స్ప్రే బాటిల్‌లో నింపి చీడపీడలున్న మొక్కల మొదళ్లలో మట్టిపై స్ప్రే చేయాలి. ఈ నూనె గాఢమైన వాసనకు అవి పారిపోతాయి. తేమ ఉన్న మట్టిలో పెరిగే చిన్న చిన్న నల్లటి ఈగ లార్వాలు మొక్కల వేళ్లను తిని వాటికి నష్టం కలిగిస్తాయి. ఇలాంటి వాటికీ ఆముదం నూనెతో చెక్ పెట్టచ్చంటున్నారు నిపుణులు. ఇందుకోసం ఇంతకుముందు తయారుచేసిన నూనె మిశ్రమాన్ని మట్టిపై స్ప్రే చేయాలి. దాంతో ఆ ఈగలు దూరంగా పారిపోతాయి. వాటి లార్వాలూ నశిస్తాయి. చీమలూ కొన్ని రకాల మొక్కల్ని నాశనం చేస్తాయి. ఈ క్రమంలో మొక్కల కుండీల చుట్టూ ఆముదం నూనెను మందపాటి లేయర్‌గా పూస్తే ఫలితం ఉంటుంది అంటున్నారు నిపుణులు. ఈ జిగటదనానికి, వాసనకు చీమలు ఆ దరిదాపులకు కూడా రావట! మట్టి ద్వారా వ్యాపించే తెగుళ్లు సైతం మొక్కల్ని నాశనం చేస్తాయి. వీటి బారి నుంచి మొక్కల్ని కాపాడుకోవాలంటే కొన్ని నీళ్లలో డిష్ సోప్, ఆముదం నూనెను కలిపి మట్టిపై స్ప్రే చేయాలి అని చెబుతున్నారు నిపుణులు. తోటలో అక్కడక్కడా ఎలుకలు బొరియలు చేయడం చూస్తుంటాం. ఆయా ప్రదేశాల్లో ఆముదం నూనె మిశ్రమాన్ని చల్లడం వల్ల కూడా ఈ సమస్య నుంచి విముక్తి పొందచ్చంటున్నారు నిపుణులు. మొక్కల్ని చీడపీడల నుంచి రక్షించడానికి ఆముదం నూనెను ఉపయోగించినప్పటికీ.. దీన్ని వాడే క్రమంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. ఆముదం నూనె కొన్ని మొక్కల ఆకులకు పడదట! కాబట్టి వాటి కోసం ఉపయోగించే ముందు శాంపిల్ టెస్ట్ చేయడం మంచిదంటున్నారు నిపుణులు. ఇందుకోసం ఒక ఆకుపై కొద్దిగా దీన్ని స్ప్రే చేస్తే అది వాడిపోతుందా? లేదంటే అలాగే తాజాగా ఉందా? అనే విషయం తెలిసిపోతుంది. స్వచ్ఛమైన, గానుగ నుంచి తీసిన ఆముదం నూనెనే మొక్కల సంరక్షణ కోసం ఉపయోగించమంటున్నారు నిపుణులు. బాగా ఎండ ఉన్న సమయంలో ఈ నూనెను మొక్కలపై, మొక్కల మొదళ్లపై స్ప్రే చేయకూడదట! దీనివల్ల ఎండ వేడికి మొక్కలు వాడిపోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు నిపుణులు. కాబట్టి వాతావరణం చల్లగా ఉన్న సమయాల్లో అంటే ఉదయం, సాయంత్రం.. ఈ నూనెను ఉపయోగించచ్చంటున్నారు. ఎలాగూ ఈ నూనె తెగుళ్ల నివారణకు ఫలితాన్నిస్తుంది కదా అని ఎక్కువ మొత్తంలో వాడడం కూడా సరికాదంటున్నారు నిపుణులు.



## జ్ఞాపకశక్తిని పెంచే మూర్ధాసనం

శిరస్సును మూర్ధ అని అంటారు. తలని నేలపై ఆనించి చేయడంతో ఈ ఆసనానికి ఆ పేరు. చేసే విధానం: ముందుగా యోగా మ్యాట్ పైన ప్రశాంతంగా నిల్చోండి. ఆపై నెమ్మదిగా కాళ్ల మధ్య రెండున్నర, మూడు అడుగుల వెడల్పు ఉండేలా చాచండి. ఇప్పుడు శరీరాన్ని సాగదీస్తూ రెండు చేతులను ముందుకు చాపుతూ కిందకు వంగండి. చేతులతో నేలపైన ఊతం తీసుకొని మొదటగా తలను సున్నితంగా నేలపైన ఆన్చండి. తర్వాత రెండు చేతులతో రెండు కాలి మడమలను పట్టుకొని శరీరాన్ని మరింత సాగదీయాలి. మోకాళ్లు వంచకుండా సాధారణ శ్వాసలు తీసుకుంటూ 10-15 సెకన్లు ఆసనంలో ఉండే ప్రయత్నం చేయండి. ఆపై చేతులను నేలపైన అదిమిపెట్టి తలను పైకెత్తి నెమ్మదిగా పైకి లేస్తూ, రెండు కాళ్లను దగ్గరగా తెచ్చుకొని నిదానంగా విశ్రాంతి తీసుకోవాలి.



## నోరూరించే పుచ్చకాయ పానీయం

ఎండాకాలం వచ్చేసింది. తేనీరు కంటే చల్లటి పానీయాలు తాగాలనిపిస్తుంది. మార్కెట్లో దొరికే కూల్‌డ్రింక్స్ కొనే బదులు మనమే కాన్సన్ట్రేట్ చేసుకోవచ్చు. మీ కోసం పుచ్చకాయలతో పానీయం.. ఈ పానీయం కోసం.. చెక్కు, గింజలు తీసిన పుచ్చకాయ ముక్కలు – నాలుగు కప్పులు, నీళ్లు – కప్పు, పంచదార – రెండు కప్పులు, ఉప్పు – చిటికెడు, నిమ్మరసం – నాలుగు టేబుల్ స్పూన్లు, యాలకుల పొడి – అర స్పూన్ తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. పుచ్చకాయ ముక్కలను గ్రైండ్ చేయాలి. అడుగుభాగం మందంగా ఉన్న పాత్రలో పంచదార, కప్పు నీళ్లు పోసి వేడిచేయాలి. పంచదార కరిగిన తర్వాత పుచ్చకాయ రసం, యాలకుల పొడి జతచేసి ఉడికించాలి. అడుగంటకుండా మధ్యమధ్యలో కలియబెడుతుండాలి. చివర్లో నిమ్మరసం, ఉప్పు కూడా వేసి.. కొన్ని క్షణాలుంచి దించేయాలి. మరీ ఎక్కువసేపు ఉంచితే రంగు మారుతుందని గుర్తుంచుకోవాలి. చల్లారిన తర్వాత తడి లేని సీసాలోకి తీసి భద్రం చేసుకోవాలి. తాగదలచినప్పుడు గ్లాసు నీళ్లలో రెండు స్పూన్ల కాన్సన్ట్రేట్ కలిపితే సరిపోతుంది. రిఫ్రిజిరేటర్‌లో ఉంచితే.. నెల రోజులు నిలవుంటుంది. మరి కొంత కాలం నిల్వ ఉండాలంటే ఇంకో స్పూన్ నిమ్మరసం అదనంగా జోడించాల్సి ఉంటుంది.



## సన్‌ఫార్మా చేతికి అమెరికా సంస్థ 'ఆర్గానన్'

అమెరికాకు చెందిన హెల్త్‌కేర్ సంస్థ 'ఆర్గానన్ అండ్ కో'ను కొనుగోలు చేయనున్నట్లు సన్‌ఫార్మా ప్రకటించింది. ఈ కొనుగోలు ఒప్పందం విలువ 11.75 బిలియన్ డాలర్లు (రూ.లక్ష కోట్లు) అని అంచనా. ఒక్కో షేరుకు 14 డాలర్ల చొప్పున పూర్తిగా నగదు రూపంలో కొనుగోలు చేయనున్నట్లు సన్‌ఫార్మా తెలిపింది. ఈ కొనుగోలు అనంతరం ప్రపంచంలోని టాప్ 25 ఫార్మా కంపెనీల్లో ఒకటిగా సన్‌ఫార్మా నిలవనుంది.







# లాభాల్లో ముగిసిన సూచీలు.. 24 వేల ఎగువకు నిఫ్టీ

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అమెరికా–ఇరాన్ మలి విడత చర్చలపై మళ్లీ ఆశలు చిగురించడంతో మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ వేస్తూ సూచీలు నేడు పరుగులు తీశాయి. హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు అమెరికా ముందు ఇరాన్ కొన్ని ప్రతిపాదనలు ఉంచిందన్న వార్తలతో సెంటిమెంట్ బలపడింది. ముఖ్యంగా ఫార్మా, రియల్టీ, ఐటీ స్టాక్స్ రాణించడం కలిసొచ్చింది. దీంతో నిఫ్టీ మళ్లీ 24 వేల ఎగువన ముగిసింది.



సెన్సెక్స్ ఉదయం 76,856.05 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,664.21) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 77,420.04 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 639.42 పాయింట్ల లాభంతో 77,303.63 వద్ద ముగిసింది. నిఫ్టీ 194.75 పాయింట్ల లాభంతో 24,092.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 94.18గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, రిలయన్స్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా స్టాక్స్ లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, బీఈఎల్, ట్రెంట్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎటర్నల్ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం 4702 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# కార్యకలాపాల సామర్థ్యం, ఆదాయాలను పెంచుకునేందుకు ఏఐపై దృష్టి




దిల్లీ: కృత్రిమ మేధ ద్వారా కార్యకలాపాల సామర్థ్యం, వినియోగదారు సేవలను మెరుగుపర్చేందుకు, ఆదాయాలు పెంచుకునేందుకు, వ్యయాలను తగ్గించుకునేందుకు ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడంపై ఎయిరిండియా దృష్టి సారించింది. 2022 జనవరిలో ప్రభుత్వం నుంచి ఎయిరిండియాను కొనుగోలు చేసిన తర్వాత.. ఆ సంస్థను నవీకరించే ప్రణాళికను టాటా గ్రూపు చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈ ప్రణాళికలో సాంకేతికతే ప్రధానంగా ఉంది. పలు విభాగాల్లో వ్యయాలను తగ్గించుకునేందుకు ఏఐ సహాయపడిందని పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎయిరిండియా చీఫ్ డిజిటల్ అండ్ టెక్నాలజీ అధికారి సత్య రామస్వామి తెలిపారు. జెనరేటివ్ ఏఐ ఆధారిత వర్చువల్ ఏజెంట్ ఏఐ.జీ. ని ఇందుకు ఉదాహరణగా చెప్పారు. 'వినియోగదారు ఎంపిక ఆధారంగా 50 శాతం వరకు సంప్రదింపుల సేవలను ఇదే నిర్వహిస్తుంది. సంప్రదింపుల సేవా కేంద్రం వ్యయాలను కూడా గణనీయంగా ఆదా చేసింది. ఉద్యోగుల సహకారం, ఇంజినీరింగ్, కార్యకలాపాలు, ఇతరత్రా విభాగాల్లోనూ ఏఐ వినియోగంపై ఇదే తరహా ఉదాహరణలు ఉన్నాయ'ని ఆయన వివరించారు. ఏఐ కార్యక్రమాలపై మా సీఎక్స్‌ఓలతో విస్తృతంగా పనిచేశామని.. ఇందులో చాలా వరకు ప్రతి ఒక్క విభాగంలో వ్యయాలను తగ్గించడానికి సంబంధించినవే అని ఆయన తెలిపారు. పైలట్ల కోసం సవరించిన ఫ్లైట్ డ్యూటీ టైం లిమిటేషన్ (ఎఫ్‌డీటీఎల్) నిబంధనలను సులభంగా అమలు చేసే విషయంలోనూ జెనరేటివ్ ఏఐ తమకు తోడ్పడిందని ఎయిరిండియా పేర్కొన్నారు. ప్రస్తుతం ఎయిరిండియా వద్ద మూడు రకాల (ప్రెడెక్టివ్, జెనరేటివ్, ఏజెంటిక్) ఏఐ సాంకేతికతలు ఉన్నాయి.

## చమురు షాక్ తప్పదు: గోల్డ్‌మన్ శాక్స్



ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మన్ శాక్స్ కూడా చమురు ధరలు నాలుగో త్రైమాసికానికి పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. బ్రెంట్ 90 డాలర్ల వద్ద, డబ్ల్యూటీఐ 83 డాలర్ల వద్ద ఉండొచ్చని పేర్కొంది. పశ్చిమాసియాలో చమురు ఉత్పత్తి తగ్గొచ్చని తెలిపింది. దీనికితోడు శు[ద్ధి] చేసిన చమురు ఉత్పత్తుల ధరలు భారీగా ఉండటం కూడా అధిక ధర[ల]కు ఓ కారణమని పేర్కొంది. పశ్చిమాసియా సంక్షోభానికి షాకులు తోడవుతాయని వెల్లడించింది.

పెరిగిన ధరలు: ముడి చమురు ధర[లు] మళ్లీ పెరిగాయి. నేడు బ్రెంట్ క్రూడ్ ధర 2 శాతం ఎగబాకి 107.49 డాలర్లకు చేరింది. ఏప్రిల్ తర్వాత ఇ[ది] అత్యధిక ధర. ఇక అమెరికాకు చెందిన వెస్ట్ టెక్సస్ ఇంటర్మీడియట్ కూడా 1.77 డాలర్లు ధర పెరిగి 96.17 డాలర్ల వద్దకు చేరింది.

లాభాల్లో దేశీయ మార్కెట్ సూచీలు

దేశీయ మార్కెట్ సూచీలు ఈ వారం లాభాల్లో ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఉదయం 9.19 గంటల సమయంలో సెన్సెక్స్ 392 పాయింట్లు పెరిగి 77,056 వద్ద, నిఫ్టీ 126 పాయింట్లు పెరిగి 24,024 వద్ద ట్రేడవుతున్నాయి. ఇక డాలర్‌తో రూపాయి మారకం విలువ 11 పైసలు పడిపోయి రూ. 94.27 వద్ద ట్రేడవుతోంది.

## పతనమై కోలుకున్న పేటీఎం షేర్లు!




పేటీఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ షేర్లు నేడు భారీగా పతనమయ్యాయి. పేటీఎం పేమెంట్స్ బ్యాంకింగ్ లైసెన్సును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రద్దు చేసిన నేపథ్యంలో ఆ ప్రభావం సంస్థ షేర్లపై కనిపించింది. సోమవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో కంపెనీ స్టాక్ ఓ దశలో 8 శాతానికి పైగా పతనమై తర్వాత కోలుకుంది. మార్కెట్ ప్రారంభమైన కాసేపటికే పేటీఎం షేరు విలువ ఎన్ఎస్ఈ సూచీలో దాదాపు 8.38 శాతానికి పైగా పడిపోయి రూ.1,051.10కి చేరింది. సెన్సెక్స్‌లో సైతం 8.37 శాతం మేర క్షీణించి రూ.1,051 కు చేరుకొని ఆపై కోలుకుంది. మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ఒక శాతం నష్టంతో రూ.1,127.85 వద్ద కదలాడుతోంది. అయితే, ఆర్‌బీఐ పేమెంట్స్ బ్యాంకింగ్ లైసెన్స్ రద్దు చేసినప్పటికీ ఆర్థికంగా తమ కంపెనీపై అది ఎలాంటి ప్రభావం చూపబోదని వన్97 కమ్యూనికేషన్స్ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చింది.

# రష్యా చమురు దిగుమతులు.. ఆ డేటా వెల్లడించలేం: పీపీఏసీ

రష్యా నుంచి భారత్‌కు చమురు దిగుమతులకు సంబంధించిన సమగ్ర వివరాలను ఆర్టీఐ కింద అందజేయడం కుదరదని పెట్రోలియం శాఖ ఆధ్వర్యంలోని 'పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్' (PPAC) తెలిపింది. ఇది వాణిజ్యపరమైన, గోప్యమైన అంశం కావడంతో సమాచార హక్కు చట్టం కింద మినహాయింపు ఉందని పేర్కొంది. దేశ వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలను ఉటంకిస్తూ.. కేంద్ర సమాచార కమిషన్ (CIC) కూడా దీనిని సమర్థించింది. 2022 జూన్ నుంచి 2025 జూన్ మధ్యకాలంలో రష్యా నుంచి భారత్ దిగుమతి చేసుకున్న ముడి చమురు వివరాలను అందజేయాలని 'పీపీఏసీ'లో ఓ ఆర్టీఐ పిటిషన్ దాఖలైంది. ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్, ఓఎన్‌జీసీ విదేశ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా ఎనర్జీ వంటి సంస్థల వారీగా కూడా డేటా కావాలని దరఖాస్తుదారు కోరారు. అయితే, ఈ సమాచారాన్ని ఇచ్చేందుకు 'సెంట్రల్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్' (సీపీఐఓ) నిరాకరించారు. ''దేశాలు, కంపెనీల వారీగా ముడి చమురు దిగుమతులకు సంబంధించిన సమాచారం వాణిజ్యపరమైనది, గోప్యమైనది.




ఆర్టీఐ చట్టం కింద ఈ డేటాను వెల్లడించడాన్ని మినహాయించారు. అయితే, ముడి చమురు మొత్తం దిగుమతి పరిమాణం, విలువను పీపీఏసీ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు'' అని సీపీఐఓ తెలిపారు. ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ సైతం ఈ సమాధానాన్ని సమర్థించింది. దీంతో దరఖాస్తుదారు.. సీఐసీని ఆశ్రయించారు. ఇంధన రంగంలో దేశం ఎలా పనిచేస్తుందో తాను తెలుసుకోవాలనుకుంటున్నట్లు చెప్పారు. అయితే.. ఈ సమాచారాన్ని వెల్లడించడం దేశ వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తుందని సీఐసీ పేర్కొంది. ఇతర దేశాలతో సంబంధాలను కూడా ప్రభావితం చేస్తుందని తెలిపింది. ఈ సమాచారం భౌగోళిక రాజకీయ సంబంధాలతో ముడిపడి ఉందని చెప్పింది. ఆర్టీఐ చట్టం కింద మినహాయింపు చెల్లుబాటు అవుతుందని స్పష్టం చేసింది.




### సెల్ఫీకి రూ.100 ఇవ్వాలి సరేనా..: చిన్నారులతో వైభవ్ సూర్యవంశీ 'ప్రాంక్'



ఐపీఎల్‌లో అద్భుతమైన ఆటతీరుతో హైలైట్‌గా నిలుస్తోన్న కుర్రాడు వైభవ్ సూర్యవంశీ. కేవలం 15 ఏళ్ల వయసులోనే టాప్ బౌలర్లపైనా ప్రతాపం చూపిస్తున్నాడు. మైదానంలో అదరగొట్టేస్తోన్న అతడికి ఫ్యాన్ ఫాలోయింగ్ తక్కువేం కాదు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా వైభవ్‌ను అభిమానిస్తున్నారు. ఈ క్రమంలో వైభవ్ కూడా చాలా సరదాగా ఉంటాడు. తాజాగా చిన్నారులను ఆటపట్టించిన వీడియోను రాజస్థాన్ రాయల్స్ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. మంగళవారం పంజాబ్ కింగ్స్‌తో రాజస్థాన్ రాయల్స్ తలపడనుంది. అందుకోసం ఛత్తీస్‌గఢ్‌కు ఆర్ఆర్ టీమ్ వెళ్లింది. ఈ క్రమంలో ఎయిర్‌పోర్ట్‌లో వైభవ్ సూర్యవంశీని చూసేందుకు చిన్నారులు వచ్చారు. ''బ్రదర్.. నేను ఫొటో ఇవ్వాలంటే డబ్బులు ఇవ్వాలి. అవును సీరియస్‌గానే చెబుతున్నా'' అని వైభవ్ అన్నాడు. దీంతో ఆ చిన్నారులు ఇద్దరూ కాసేపు ఒకరి ముఖాన్ని మరొకరు చూసుకున్నారు. అక్కడ్నుంచి వెళ్లబోతుండగా.. వారిని ఆపిన వైభవ్ 'నేను ఒక్కోదానికి రూ.100 తీసుకుంటా. మీ దగ్గర ఎంత ఉందో చెప్పండి' అంటూ అడిగాడు. అందులో ఓ పిల్లాడు 'నా దగ్గర రూ. 200 ఉంది' అని ఆఫర్ చేశాడు. ఆ వెంటనే నవ్వేసిన వైభవ్.. ఇదంతా ప్రాంక్ అంటూ వారితో ఫొటోలు దిగి పంపాడు.

# దిల్లీ vs ఆర్సీబీ మ్యాచ్.. ఈ రికార్డులు నమోదవుతాయా?




ఐపీఎల్ 2026లో దిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (DC vs RCB) మరోసారి తలపడనున్నాయి. ఈ సీజన్‌లో ఇప్పటికే బెంగళూరులో జరిగిన మ్యాచ్‌లో దిల్లీ గెలిచింది. ఆ ఓటమికి ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవాలని ఆర్సీబీ పట్టుదలతో ఉంది. ఇదిలా ఉండగా.. ఇవాళ్టి మ్యాచ్‌లో పలువురు బ్యాటర్లు, బౌలర్లు తమ కెరీర్‌లో కొత్త మైలురాళ్లను అందుకునే అవకాశాలున్నాయి. తన సొంతగడ్డపై జరుగుతున్న మ్యాచ్‌లో ఆర్సీబీ బ్యాటర్ విరాట్ కోహ్లి పలు రికార్డులను నెలకొల్పే అవకాశముంది. విరాట్ మరో 111 పరుగులు చేస్తే ఐపీఎల్‌లో 9 వేల రన్స్ పూర్తి చేసుకున్న తొలి ప్లేయర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. 'కింగ్' మరో 68 పరుగులు చేస్తే భారత గడ్డపై 10 వేల టీ20 రన్స్ చేసిన ప్లేయర్‌గా అవతరిస్తాడు. దిల్లీతో మ్యాచ్‌లో కోహ్లి 6 సిక్స్‌లు బాదితే టీ20 క్రికెట్‌లో 450 సిక్స్‌లు పూర్తి చేసుకుంటాడు. టీ20ల్లో 350 వికెట్ల క్లబ్‌లో చేరడానికి ఆర్సీబీ పేసర్ భువనేశ్వర్ కుమార్ మరో నాలుగు వికెట్ల దూరంలో ఉన్నాడు. జోష్ హేజిల్‌వుడ్ మరో వికెట్ తీస్తే ఆర్సీబీ తరఫున 50 వికెట్లు పూర్తిచేసుకుంటాడు. దిల్లీ బ్యాటర్ కేఎల్ రాహుల్ మరో 18 రన్స్ చేస్తే టీ20 క్రికెట్‌లో 8,500 పరుగుల మైలురాయి అందుకుంటాడు. దిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ మరో 6 సిక్సర్లు బాదితే ఐపీఎల్ 100 సిక్స్‌ల మార్క్ చేరుకుంటాడు. మరో నాలుగు బౌండరీలు కొడితే టీ20ల్లో 250 ఫోర్లు పూర్తి చేసుకుంటాడు. ఆర్సీబీకి ఐపీఎల్ టైటిల్ కలను నెరవేర్చిన కెప్టెన్ రజత్ పటిదార్‌కు బెంగళూరు తరఫున ఇది 50వ మ్యాచ్. దిల్లీ ఆటగాడు డేవిడ్ మిల్లర్ మరో 11 పరుగులు చేస్తే టీ20 క్రికెట్‌లో 12 వేల రన్స్ చేసిన బ్యాటర్ల జాబితాలో చేరతాడు. ఆర్సీబీ వికెట్‌కీపర్ జితేశ్ శర్మ ఐపీఎల్‌లో 50 క్యాచ్‌లు పూర్తి చేసుకోవడానికి కేవలం ఒక క్యాచ్ దూరంలో ఉన్నాడు.

# ఐపీఎల్‌లో మార్పులు అవసరం: సునీల్ గావస్కర్

ఐపీఎల్‌లో దాదాపు ప్రతి మ్యాచూ ఆలస్యంగానే ముగుస్తోంది. వాంఖడేలో జరిగిన ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ దాదాపు 4 గంటల 22 నిమిషాలపాటు సాగింది. దీనిపై బీసీసీఐ కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్లో ఓవర్ రేట్లకు జరిమానాలు, కెప్టెన్లపై నిషేధం విధించడం సమస్యకు పరిష్కారం కాదన్నారు. జట్లలోని సహాయక సిబ్బంది, ఇతర రిజర్వ్ ప్లేయర్లు అనవసరంగా మైదానంలోకి వెళ్లడం వల్లే సమయం వృథా అవుతోందని గావస్కర్ వెల్లడించారు. అందుకే, ఐపీఎల్‌లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ''తరచూ రిజర్వ్ ప్లేయర్లు నీళ్ల సీసాలతో బౌండరీ లైన్ వద్ద ఫీల్డర్ల వద్దకు వెళ్లడం చూస్తున్నాం. ఇలాంటి వాటికి అస్సలు అనుమతి ఇవ్వకూడదు. అక్కడ 11 మంది కంటే ఎక్కువే ఆడుతున్నట్లు అనిపిస్తుంటుంది. బంతి వేసే వ్యవధిలో అయినా సరే పర్మిషన్ ఇవ్వొద్దు. స్ట్రాటజిక్ టైమౌట్ సమయంలోనూ ఇదే తంతు. మైదానంలో ఇద్దరు బ్యాటర్ల కోసం అరడజను మంది లోపలికి వెళ్లిపోతున్నారు. ఇలాంటి స్వేచ్ఛ మరీ ఎక్కువైంది. అందుకే, డ్రింక్స్‌ను తీసుకొని వెళ్లేందుకు ఇద్దరు రిజర్వ్ ఆటగాళ్లు, ఇద్దరు సహాయక సిబ్బందిని మినహా.. మరెవరినీ అనుమతించకూడదు'' అని వెల్లడించారు. ''నా బ్రాడ్‌కాస్టింగ్ కెరీర్ ప్రారంభ సమయంలో ప్రముఖ కామెంటేటర్ రిచీ బెనాడ్ ఓ మాట చెప్పారు.. మైదానం అంటే పవిత్రస్థలం. అక్కడికి ఆటగాళ్లతోపాటు కేవలం అధికారికంగా అనుమతి ఇచ్చిన వారికే



ఎంట్రీ ఉండాలి. మరెవరూ వెళ్లకూడదు. అందుకే, ఒకవేళ నేను పిచ్ రిపోర్ట్ లేదా టీవీ షో చేయలేదనుకోండి.. అక్కడికి అస్సలు వెళ్లను. ఈ విషయంలో బీసీసీఐ కఠిన చర్యలు తీసుకోవాలి. ఆల్ యాక్సెస్ అక్రిడిటేషన్ ఉన్న కమిటీ సభ్యులైనా సరే పరిధిని దాటరని ఆశిస్తున్నా'' అని గావస్కర్ వ్యాఖ్యానించారు. వికెట్ పడగానే కొత్త బ్యాటర్ వచ్చేందుకు కొంత సమయం ఉంటుంది. అయితే, ఇప్పుడు దానిని కాస్త తగ్గించుకొనేందుకు వీలుందని గావస్కర్ సూచించారు. ''ఇప్పుడు బ్యాటర్లందరూ డ్రెస్సింగ్ రూమ్‌లో ఉండటం లేదు. డగౌట్‌లో సిద్ధమై ఉంటున్నారు. ఇప్పుడున్న రెండు నిమిషాల సమయాన్ని నిమిషానికి తగ్గిస్తే బెటర్. అప్పటికీ బ్యాటర్ సిద్ధం కాకపోతే.. హెచ్చరికలు జారీ చేయండి. ఆ తర్వాత జరిమానా విధించండి'' అని గావస్కర్ సూచనలు చేశారు.

## హెల్మెట్-బ్యాట్ విసిరికొట్టిన రఘువంశీ.. భారీ జరిమానా

కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్ అంగ్‌క్రిష్ రఘువంశీకి మ్యాచ్ రిఫరీ భారీ జరిమానా విధించారు. తన ఔట్‌పై ఇచ్చిన నిర్ణయంతో అసహన వ్యక్తంచేసిన అతడు మైదానం వీడే క్రమంలో హెల్మెట్, బ్యాట్‌ను విసిరికొట్టాడు. దీంతో అతడికి మ్యాచ్ ఫీజులో 20 శాతం జరిమానా పడింది. మ్యాచ్ రిఫరీ నిర్ణయం మేరకు జరిమానా విధించినట్లు ఐపీఎల్ కమిటీ ఓ ప్రకటనలో తెలియజేసింది. ''లఖ్‌నవూతో మ్యాచ్ సమయంలో.. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లెవల్ 1ను ఉల్లంఘించిన కేకేఆర్ బ్యాటర్ రఘువంశీకి మ్యాచ్ ఫీజులో 20 శాతం జరిమానా విధించారు. ఆర్టికల్ 2.2 ప్రకారం క్రీడా వస్తువులు, జెర్సీలు, గ్రౌండ్ పరికరాలను అగౌరవపరిచినట్లు తేలింది. దీంతో మ్యాచ్ రిఫరీ నిర్ణయం తీసుకున్నారు'' అని ఐపీఎల్ గవర్నింగ్ కమిటీ వెల్లడించింది. ఔటైన తర్వాత తీవ్ర నిరుత్సాహంతో బౌండరీ లైన్ కుషన్‌ను బ్యాట్‌తో కొట్టాడు. అనంతరం హెల్మెట్‌ను విసిరి కొట్టాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో తొలిసారి 'అబ్‌స్ట్రక్టింగ్ ద ఫీల్డ్' ఔట్‌గా రఘువంశీ నిలిచాడు. కేకేఆర్ ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌ను ప్రిన్స్ యాదవ్ వేశాడు. బంతిని ఎదుర్కొన్న రఘువంశీ సింగిల్ కోసం ప్రయత్నించాడు. నాన్‌స్ట్రైకర్‌లోని




గ్రీన్ ఆసక్తి చూపించకపోవడంతో రఘువంశీ వెనక్కి వెళ్లాడు. అయితే, పరుగు మొదలుపెట్టినపుడు కుడివైపు ఉన్నవాడు.. పిచ్ మధ్య నుంచి దారి మార్చుకొని ఎడమవైపు నుంచి పరుగు తీశాడు. రఘువంశీ క్రీజుకు సమీపిస్తుండగా ఫీల్డర్ త్రో అతడి కాళ్లకు తగిలింది. షమి, ఎల్ఎస్‌జీ కెప్టెన్ పంత్ అప్పీలు చేశారు. సమీక్షించిన థర్డ్ అంపైర్ చివరికి రఘువంశీని ఔట్‌గా ప్రకటించడం వివాదానికి దారి తీసింది. కేకేఆర్ బ్యాటర్ కాసేపు ఫీల్డ్ అంపైర్లతో చర్చించినా ఫలితం లేకుండా పోయింది.

## ఆ పేరు చాన్నాళ్లు గుర్తుంటుంది: దినేశ్ కార్తీక్

క్రికెట్‌లో స్పిన్నర్లూ బౌన్సర్లు వేయొచ్చని కృనాల్ పాండ్య నిరూపించాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో బౌన్సర్లు వేస్తూ 'క్విక్ స్పిన్' సంధిస్తోన్న ఒకే ఒక్క బౌలర్ అతడే మరి. క్రీజ్‌లోకి వచ్చిన బ్యాటర్లు ఎలాంటి షాట్ కొట్టాలో ఆలోచించే లోపే తన వేగంతో ముప్పుతిప్పలు పెడుతున్నాడు. ఈ ఎడిషన్‌లో అతడి బౌలింగ్‌పై నెట్టింట విపరీతంగా మీమ్స్ వచ్చాయి. స్పిన్నర్ కమ్ పేసర్ అంటూ కామెంట్లతో క్రికెట్ అభిమానులు హల్‌చల్ చేస్తున్నారు. ఆర్సీబీ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తోన్న కృనాల్ పాండ్యపై ఆ జట్టు మెంటార్ దినేశ్ కార్తిక్ ప్రశంసల వర్షం కురిపించాడు. తన ఫింగర్ స్పిన్‌తో బౌలింగ్ సరిహద్దులను చెరిపివేశాడంటూ అభినందించాడు. దిల్లీ క్యాపిటల్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనున్న నేపథ్యంలో డీకే ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. ''కృనాల్ పాండ్య సుదీర్ఘకాలంగా గుర్తుండే ప్లేయర్. ఈ సీజన్‌లో అతడి ఆటతీరు ఆ స్థాయిలో ఉంది. ఇంతకుముందు ఎప్పుడూ ఇలాంటి బౌలింగ్‌ను ప్రదర్శించలేదు. ఫింగర్ స్పిన్నర్ అంటే ఏంటనేది సరిహద్దు పరిధిని విస్తరించాడు. చాలా మంది అతడు ఎందుకు ఇలా వేస్తున్నాడనే ఆలోచించడం మొదలుపెట్టారు. ఇదేదో షో కోసం కాదు. చాలా తెలివిగా ఇలాంటి బంతులను సంధిస్తున్నాడు. పరిస్థితికి తగ్గట్టుగా బౌన్సర్లు వేశాడు. ఏమాత్రం కంగారు లేకుండా ప్రశాంతంగా తన పనిని చేసుకుంటూ పోవడం



కృనాల్ స్పెషల్. తర్వాత ఎలాంటి బంతి వేస్తాడనే అనుమానం ప్రత్యర్థి బ్యాటర్లలో కలిగించడం చాలా ముఖ్యం. ఆ విషయంలో కృనాల్ సక్సెస్. అందుకే, ఈ బౌలర్ మరింత కాలం గుర్తుండిపోతాడని చెబుతున్నా. అతడొక ట్రెండ్‌సెట్టర్'' అని దినేశ్ కార్తిక్ తెలిపాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో కృనాల్ పాండ్య ఇప్పటి వరకు 150 బంతులు విసిరాడు. అందులో 10 బౌన్సర్లు వేయడం గమనార్హం. 9.20 ఎకానమీతో ఏడు మ్యాచుల్లో 8 వికెట్లు తీశాడు. లోయర్ ఆర్డర్ బ్యాటింగ్‌కు వచ్చిన కృనాల్ ఇప్పటి వరకు 28 బంతులు మాత్రమే ఎదుర్కొని 36 పరుగులు రాబట్టాడు.

## ఒలింపియన్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు.. శాయ్ కఠిన చర్యలు

మహిళా రోయింగ్ కోచ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (SAI) ఓ ఒలింపియన్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. కేరళ అలప్పుళలోని నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో హై పెర్ఫార్మెన్స్ డైరెక్టర్‌గా పని చేసిన ఒలింపియన్, ఆసియా గేమ్స్ పతక విజేత రోయర్ పీటీ పాలోస్ కొంత కాలంగా లైంగికంగా వేధిస్తున్నట్లు ఈ ఏడాది జనవరిలో మహిళా అసిస్టెంట్ రోయింగ్ కోచ్ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై విచారణ జరిపిన అనంతరం శాయ్ పీటీ పాలోస్‌ను సస్పెండ్ చేసింది. 2025 ప్రారంభం నుంచి పీటీపాలోస్ తనకు అనుచితమైన సందేశాలు పంపేవాడని.. ఒంటరిగా ఉన్న సమయంలో అసభ్యంగా ప్రవర్తించేవాడని మహిళా కోచ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణలో తేలిన అంశాల ఆధారంగా కఠినచర్యలు తీసుకున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి.




పాలోస్ 2004 ఒలింపిక్ క్రీడల్లో పాల్గొన్న మొట్టమొదటి భారతీయ రోవర్‌గా నిలిచారు. 2002 బుసాన్ ఆసియా క్రీడల్లో జెనిల్ కృష్ణన్, ఇందర్‌పాల్ సింగ్ రోషన్ లాల్‌లతో కలిసి కాక్స్‌లెస్ ఫోర్ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. అనంతరం ఆయనను రోయింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా భారత జట్టు[కు] హై–పెర్ఫార్మెన్స్ డైరెక్టర్‌గా నియమించింది.

# వుదయం సినిమా

MOVIE TIME!

## మే 8న ఏ ఫిల్మ్ బై గిరి విడుదల



**వుదయం సినిమా :** స్టార్ వుడ్ ఎంటర్టైన్మెంట్, రిసిప్ శెట్టి ఫిలిమ్స్, బ్యానర్ లో ఎమ్ అచ్చిబాబు సమర్పణ లో 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి హీరోగా రచన ఇందిర్ హీరోయిన్ గా నటించిన సినిమా 'ఏ ఫిల్మ్ బై గిరి ' అన్నీ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా మే 8న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కామెడీ ఎంటర్టైనర్ గా తెరకేక్కిన ఈ సినిమా ద్వారా కరణ్ అనంత్ మరియు అనిరుద్ మహేష్ దర్శకులుగా పరిచయం అవుతున్నారు, ఎన్ సందేశ్ ఈ సినిమాను నిర్మించారు. మే 8న ఏ ఫిల్మ్ బై గిరి చిత్రాన్ని భారీగా రెండు తెలుగు రాష్ట్రాల్లో థియేటర్స్ ఎంజి మూవీస్ ద్వారా ఎం అచ్చిబాబు రిలీజ్ చేస్తున్నారు. ఎన్.పి తాపెశ్వరి, హోన్నవలి కృష్ణ, ప్రమోద్ శెట్టి ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో నటించారు.



## కర అద్భుతాలు సృష్టిస్తుంది

### ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్

**వుదయం సినిమా :** ధనుష్, మమితా బైజు జంటగా కుష్మిత గణేష్ సమర్పణలో డా. ఐషరి కె. గణేష్ నిర్మించిన చిత్రం 'కర'. ఈ మూవీకి విఘ్నేష్ రాజా దర్శకత్వం వహించారు. ఈ సినిమాని ఏప్రిల్ 30న విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్, బుచ్చిబాబు సానా, వెంకీ అట్లూరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ .. సతీష్, రాజేష్ గారికి ఈ మూవీతో లాభాలు రావాలి. ఏప్రిల్ 30న 'కర' రాబోతోంది. తెలుగు ప్రేక్షకులందరూ వీక్షించి పెద్ద హిట్ చేయండి' అని అన్నారు.

## ది బ్లాక్ గోల్డ్ పోస్టర్ రిలీజ్



**వుదయం సినిమా :** వెర్సటైల్ హీరోయిన్ సంయుక్త ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన హైవోల్టేజ్ ప్రాజెక్ట్ , హీరోయిన్‌సెంట్రిక్ పాన్‌ఇండియన్ యాక్షన్ డ్రామా 'ది బ్లాక్ గోల్డ్' తో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. యోగేష్ కెయంసి దర్శకత్వంలో, మాగంటి పిక్చర్స్ సహకారంతో హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని బొగ్గు గనుల నేపథ్యంలో సాగే ఈ కథ, చేతిలో గన్ ఉన్నప్పటికీ చట్టాన్ని ముఖ్యంగా భావించే ఒక పోలీస్ ఆఫీసర్ చుట్టూ తిరుగుతుంది. దేశాన్ని కుదిపేసిన కోల్ సిండికేట్ ల నేపథ్యంలో, నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో ఈ కథ మరింత గ్రిప్పింగ్‌గా తీర్చిదిద్దారు.



## ఒకే ఫ్రేమ్‌లో క్రికెట్ సినీ స్టార్లు

### పృథ్వీ షాతో రామ్ చరణ్, వెంకటేష్, వైరల్ అవుతున్న ఫోటోలు



**వుదయం సినిమా :** భారతదేశంలో ప్రస్తుతం ఐపీఎల్ 2026 క్రికెట్ జోరు ఊపందుకుంది. ప్రతి సాయంత్రం మ్యాచ్‌లు మొదలయ్యే సమయానికి అభిమానులు టీవీలకు అతుక్కుపోతూ తమ అభిమాన జట్లు, ఆటగాళ్లను ఉత్సాహంగా ప్రోత్సహిస్తున్నారు. ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న యువ ఆటగాడు పృథ్వీ షా తాజాగా వార్తల్లో నిలిచాడు. అతను వార్తలలో నిలవడానికి కారణం అతని ఆట కాదు, అతను దిగిన కొన్ని ప్రత్యేక ఫోటోలు. టాలీవుడ్‌కు చెందిన ప్రముఖ హీరోలు రామ్ చరణ్, వెంకటేష్‌తో కలిసి పృథ్వీ షా ఒక ఈవెంట్‌లో కనిపించాడు. ఈ ముగ్గురు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఇలాంటి సమయంలో సినీ రంగానికి చెందిన ప్రముఖుల నుంచి లభించిన ప్రోత్సాహం అతనికి మరింత ఉత్సాహాన్ని కలిగించే అంశంగా మారింది. ఒకవైపు క్రికెట్ అభిమానులు, మరోవైపు సినిమా అభిమానులు - ఇరువర్గాల వారినీ ఈ అరుదైన కలయిక ఆకట్టుకుంటోంది. పృథ్వీ షా - రామ్ చరణ్ - వెంకటేష్‌ల ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండగా, ఈ కలయిక ఐపీఎల్ సీజన్‌కు మరింత గ్లామర్‌ను తీసుకు వచ్చిందని చెప్పాలి.



## వదలా టీజర్ లాంచ్



**వుదయం సినిమా :** వెర్సటైల్, కమాండింగ్ స్క్రీన్ ప్రజెన్స్ తో అదరగొట్టే జగపతి బాబు సస్పెన్స్ థ్రిల్లర్ 'వదలా'తో రాబోతున్నారు. ఈ చిత్రంలో ఆయనతో పాటు లయ, హృతికా శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అకెళ్ల వి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని చరిత చిత్ర ప్రొడక్షన్ బ్యానర్ పై కిషోర్ నాయుడు చిరుమమిల్ల, తమ్మారెడ్డి భరద్వాజ్ నిర్మించారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌తో ఆసక్తిని రేకెత్తించిన టీం, ఇప్పుడు థ్రిల్లింగ్ టీజర్ ని లాంచ్ చేశారు. యోగి తన భార్యను అమితంగా ప్రేమించే భర్త. ఆమెనే తన ప్రపంచంగా భావిస్తాడు. ఆమె కూడా అతనిపై అపారమైన ప్రేమతో, వారి బంధాన్ని ఎవరూ చెడగొట్టకూడదని కోరుకుంటుంది. అయితే, కుటుంబానికి దగ్గరగా ఉండే ఒక యువతి రాకతో వారి ప్రపంచం తలక్రిందులు అవుతుంది. యోగిపై ఆమెకు ఏర్పడే భావోద్వేగం క్రమంగా వ్యామోహం మారి, అతని ప్రేమను పొందడానికి ఆమె ఎలాంటి హద్దులనైనా దాటడానికి సిద్ధంగా ఉంటుంది.

## ది ఇండియా స్టోరి జూలై 24న రిలీజ్



**వుదయం సినిమా :** కాజల్ అగర్వాల్, శ్రేయస్ తల్పడే నటించిన గ్రిప్పింగ్ సోషియోనేషనల్ డ్రామా 'ది ఇండియా స్టోరి' జూలై 24న థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది. చేత్తన్ డీకే దర్శకత్వంలో, సాగర్ బి షిండే నిర్మించి రచించిన ఈ చిత్రం దేశవ్యాప్తంగా ప్రభావం చూపే సమకాలీన అంశాలతో రూపొందించారు. 'ది ఇండియా స్టోరి' ( 'ది ఇండియా స్టోరీ: స్లో పాయిజన్ ఇన్ ప్రోగ్రెస్) ప్రధానంగా రసాయనాల దుర్వినియోగం, పురుగుమందుల సాగు, సంబంధిత కుంభకోణాల నేపథ్యంలోని కథ. ఒక కుటుంబం ఎదుర్కొనే కష్టాలకే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా ప్రజల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే పెద్ద సంక్షోభాన్ని ఈ కథ చూపించబోతోంది. సిస్టమ్‌లోని లోపాలు, కఠినమైన నియంత్రణల అవసరం వంటి అంశాలను కూడా ఈ చిత్రంలో ఇంపాక్ట్ ఫుల్ గా వుంటాయి.

## గాయపడ్డ సింహం ఆడియన్స్ కు ఖచ్చితంగా నచ్చుతుంది

### హీరోయిన్ ఫరియా అబ్దుల్లా

**వుదయం సినిమా :** డిఫరెంట్ ఎంటర్టైనర్స్ చేస్తున్న తరుణ్ భాస్కర్, రైటర్ డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి 'గాయపడ్డ సింహం' తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో హీరో శ్రీవిష్ణు స్పెషల్ రోల్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని పవన్ సాదినేని సమర్పణలో, కళ్యాణ చక్రవర్తి మంథిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సల్ సప్తస్వ మీడియా వర్క్స్, పిఓవి స్టోరీస్, జీ స్టూడియోస్ బ్యానర్ల పై నిర్మించారు. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి కథానాయికలుగా నటించారు. జేడి చక్రవర్తి కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేసింది. గాయపడ్డ సింహం మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ ఫరియా అబ్దుల్లా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

## గోదారి గట్టుపైన ట్రైలర్ లాంచ్ ఈవెంట్



**వుదయం సినిమా :** యంగ్ హీరో సుమంత్ ప్రభాస్, రొమాన్స్, కామెడీ, కుటుంబ భావోద్వేగాలతో కూడిన ఆహ్లాదకరమైన రూరల్ డ్రామా 'గోదారి గట్టుపైన'తో ఆకట్టుకోవడానికి సిద్ధమవుతున్నాడు. నూతన దర్శకుడు సుభాష్ చంద్ర దర్శకత్వంలో, రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రంలో నిధి ప్రదీప్ కథానాయికగా నటించగా, జగపతి బాబు కథకు బలాన్ని చేకూర్చే కీలక పాత్రలో కనిపించారు. టీజర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. చిత్ర బృందం ఇప్పుడు ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ కథ రాజు అనే సాధారణ ఆటో డ్రైవర్, అతని ఆటోలో ప్రతిరోజూ ప్రయాణించే కాలేజ్ అమ్మాయి మాయ మధ్య సాగే మధురమైన ప్రేమకథ. మొదట నిశ్శబ్దమైన అభిమానం తర్వాత ప్రేమగా మారుతుంది. మాయ కూడా అతని ప్రేమను అంగీకరిస్తుంది. కానీ వారి ప్రయాణం అంత సులభం కాదు. మాయ తండ్రి అనుమతి పొందడం రాజుకు పెద్ద సవాలుగా మారుతుంది. దీంతో వారి ప్రేమ ఒక ఎమోషనల్ ఫైట్ గా మారుతుంది. సుమంత్ ప్రభాస్ గ్రామీణ యువకుడి పాత్రలో సహజంగా ఒదిగిపోయి, గోదావరి యాసతో ఆకట్టుకున్నారు. మాయగా నిధి ప్రదీప్ ఫ్రెష్‌గా కనిపిస్తూ, ప్రేమ, తండ్రి మధ్య డైలమాలో ఉన్న భావోద్వేగాన్ని చక్కగా చూపించారు. జగపతి బాబు టఫ్, అదే సమయంలో ప్రేమగల తండ్రిగా ఆకట్టుకునే పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. లైలా ఆయన భార్యగా భావోద్వేగానికి బలం చేకూర్చారు. సుదర్శన్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ మంచి కామెడీ జోడించారు.



## చిరుబాబీ2 ప్రాజెక్టుపై టీమ్ క్లారిటీ.. ఆ వార్తలన్ని ఫేక్ అంటూ ట్వీట్



**వుదయం సినిమా :** మెగాస్టార్ చిరంజీవి, డైరెక్టర్ బాబీ కాంబినేషన్‌లో మూవీ ప్రకటించినప్పటి నుంచి ప్రేక్షుల్లో ఎక్స్‌పెక్టేషన్స్ పీక్స్‌లో నెలకొన్నాయి. ఈ సినిమాకు సంబంధించిన ఏదో ఒక న్యూస్ నెట్టింట వైరల్ అవుతూనే ఉంది. ఈ క్రమంలోనే ఇప్పటికే షూటింగ్ స్టార్ట్ అయినట్లు, నటీనటుల విషయంలో ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నాయి. అలాగే ఈ చిత్రాన్ని నిర్మించబోయే కెవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మాతగా తప్పుకుందని పలు వార్తలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా.. నెట్టింట ప్రచారం అవుతున్న వార్తలపై తాజాగా క్లారిటీ ఇచ్చారు చిత్ర బృందం. 'మెగా 158, చిరుబాబీ2 చిత్రాలకు సంబంధించి వస్తున్న వదంతులు పూర్తిగా నిరాధారమైనవి, అవాస్తవమైనవి. దయచేసి అటువంటి తప్పుడు సమాచారాన్ని నమ్మడం గానీ, వ్యాప్తి చేయడం గానీ చేయవద్దు. కెవిఎన్ ప్రొడక్షన్స్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు పూర్తిగా కట్టుబడి ఉంది. అలాగే దానిని ప్రారంభించడానికి ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ముహూర్తం, రెగ్యులర్ షూట్‌కు సంబంధించిన అధికారిక వివరాలు అతి త్వరలో ప్రకటించబడతాయి. వేచి ఉండండి' అంటూ ప్రకటించారు.

## ఇదే చివరి అవకాశం

**వుదయం సినిమా :** టాలీవుడ్‌లో స్టార్ హీరోలతో వరస సినిమాలు చేసి హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న కాజల్ అగర్వాల్.. ఇప్పుడు పూర్తిగా వెనకబడిపోయింది. అప్పుడెప్పుడో 2017లో వచ్చిన 'నేనే రాజు నేనే మంత్రి'లో అద్భుతమైన యాక్టింగ్ చేసి హిట్ కొట్టింది. తర్వాత చేసిన వాటిలో మూడేళ్ల క్రితం 'భగవంత్ కేసరి' మాత్రమే సక్సెస్ అందుకుంది. ఇందులో ఈమెది పెద్దగా గుర్తింపు లేని పాత్ర కావడం వల్ల హిట్ క్రెడిట్ రాలేదు. గతేడాది రిలీజైన 'కన్నప్ప'లో పార్వతి దేవిగా కనిపించింది గానీ వర్కౌట్ కాలేదు. ఓ రకంగా చెప్పాలంటే కాజల్ కెరీర్ చివరి దశలో ఉంది. ఇలాంటి టైంలో ఈమె లాయర్‌గా లీడ్ రోల్ చేసిన 'ద ఇండియన్ స్టోరీ' సినిమా విడుదలకు సిద్ధమైంది. లెక్క ప్రకారం గతేడాది ఆగస్టులోనే రిలీజ్ చేస్తామని ప్రకటించారు కానీ షూటింగ్ ఆలస్యం కావడంతో వాయిదా వేసుకున్నారు. గతేడాది అక్టోబరులోనే షూటింగ్ పూర్తవగా ఇన్నాళ్లకు రిలీజ్ డేట్ ప్రకటించారు. ఇండస్ట్రీలో ఉండాలి, ఇంకా మూవీస్ చేయాలనుకుంటే మాత్రం ఇది హిట్ కావడం కాజల్‌కి చాలా కీలకం. ఒకవేళ ఇది సక్సెస్ అయితే ఇంకొన్ని ఆఫర్స్ వస్తాయి. లేదంటే మాత్రం మెల్లగా ఈమెని పట్టించుకోవడం దర్శకులు తగ్గించేస్తారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?



## 15M టైటిల్ పోస్టర్ రిలీజ్

**వుదయం సినిమా :** మేం వయసుకు వచ్చాం, సినిమా చూపిస్త మావ, హుషారు వంటి పలు విజయవంతమైన చిత్రాలని అందించిన నిర్మాత బెక్కం వేణు గోపాల్ లక్కీ మీడియా, కేడీ &co బ్యానర్ పై దీవెల శ్రీనివాస రావు కలసి నిర్మిస్తున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ ప్రాజెక్ట్ 15M. ఈ చిత్రంతో సాయితేజని దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. బెక్కం వేణు గోపాల్ పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా పోస్టర్ ని విడుదల చేశారు. సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ ఇంట్రెస్టింగ్ గా ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ ఆసక్తిని పెంచింది.

Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-3-95,Padmashali Street, Karimnagar-505001 Telangana. Editor : Sirikonda Maria, RNI No. TELTEL/2013/65079, E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.